సమావేశము – VIII
వాల్యూం – V
నెం. 3

వెల : రూ. 24–00
31 అక్టోబర్ , 2017
మంగళవారం,
(శక సం. 1939,
కార్తీకం – 9)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

# అధికార నివేదిక

విషయ సూచిక

| | | | పేజీ. నెం. |
|---|---|---|---|
| 1. | సభా కార్యక్రమము | ... | 01 |
| 2. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు | ... | 05 |
| 3. | నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధం–1) | ... | 16 |
| 4. | సభా కార్యక్రమము : వాయిదా తీర్మానాల అనుమతి గురించి | ... | 18 |
| 5. | జీరో అవర్ | ... | 18 |
| 6. | లఘు చర్చ : రాష్ట్రంలో గుడంబా నిర్మూలన మరియు పునరావాస చర్యల గురించి. | ... | 23 |

* * *

# తెలంగాణ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూదనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి ఎం. పద్మా దేవేందర్ రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బాజిరెడ్డి గోవర్ధన్<br>శ్రీ పి. బాబు మోహన్<br>శ్రీమతి కొండ సురేఖ<br>డా. (శ్రీమతి) జె. గీత |
| కార్యదర్శి | : | డా. వి. నరసింహా చార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి<br>శ్రీ బి. కమలాకర్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

# అధికార నివేదిక

## (ఎనిమిదవ సమావేశము - మూడవ రోజు)

## మంగళవారం, అక్టోబర్ 31, 2017

(సభ ఉదయం గం. 10.00 లకు సమావేశమైంది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

### సభా కార్యక్రమము

**శ్రీ కె. జానారెడ్డి (నాగార్జున సాగర్)**:- అధ్యక్షా, అడ్జర్న్‌మెంట్ మోషన్స్.....

**మిస్టర్ స్పీకర్** :- సార్, ఇది క్వశ్చన్ అవర్. క్వశ్చన్ అవర్ తరువాత అడ్జర్న్‌మెంట్ మోషన్స్ తీసుకుందాము.

**శ్రీ కె. జానారెడ్డి** :- అదే విషయం క్లారిఫై చెయ్యమని చెబుతున్నాము.

**మిస్టర్ స్పీకర్** :- క్లారిటీ ఉంది కదా.

**శ్రీ కె. జానారెడ్డి**:- అధ్యక్షా, మనం, అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌ని క్వశ్చన్ అవర్ తరువాత తీసుకోవాలని మొదటి సమావేశంలో అప్పుడు అంగీకరించాము. అది కొనసాగుతోంది. ఆ తరువాత నిన్నటి సమావేశంలో .

**మిస్టర్ స్పీకర్**:- నేను మిమ్మల్ని రిక్వస్ట్ చేస్తున్నాను. బీఏసిలో మనం చాలా స్పష్టమైన నిర్ణయం తీసుకోవడం జరిగింది. క్వశ్చన్ అవర్ తరువాత అడ్జర్న్‌మెంట్ మోషన్స్ తీసుకోవాలనుకున్నాము. అవి అలవ్ చెయ్యాలా డిస్ అలవ్ చెయ్యాలా అనేది ఛైర్‌కి సంబంధించిన అంశం.

(అంతరాయం)

ఇది క్వశ్చన్ అవర్.

**శ్రీ టి. హరీష్‌రావు (శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి)**:- అధ్యక్షా, నిన్ననే మనం చాలా స్పష్టంగా మాట్లాడుకున్నాము.

(అంతరాయం)

**మిస్టర్ స్పీకర్** :- ప్లీజ్ మెయింటెయిన్ డీసెన్సీ.

**శ్రీ కె. జానారెడ్డి** :- అధ్యక్షా, మీరు వాయిదా తీర్మానాలను ఆమోదించినా, తిరస్కరించినా ఫరవా లేదు. మేము ప్రజల దృష్టికి తీసుకెళ్లాలి. మేము చెప్పేది నిబంధనలకు విరుద్ధంగా ఉంటే, అనుమతించకండి. కనీసం మేము చెప్పేది కూడా మీరు వినడానికి సిద్ధంగా లేకపోతే ఎట్లా? ఇది డెమోక్రసీయేనా?

**మిస్టర్ స్పీకర్** :- అడ్జర్న్‌మెంట్ మోషన్స్ క్వశ్చన్ అవర్ తరువాత తీసుకుందాము.

**శ్రీ కె. జానారెడ్డి** :- మేము చెప్పేది నిబంధనలకు విరుద్ధమని చెప్పండి, అయిపోతుంది. నిజంగా నిబంధనలు తెలియకపోతే మీరు క్లారిఫై చెయ్యండి, మేము కూడా చదువుకుంటాము. వాటిని అనుసరిస్తాము. మొన్న బీఏసి మీటింగ్‌లో మీరు లేరు. సెక్రటరీ గారిని రికార్డ్ తియ్యమనండి. అంతకు ముందు విషయాలు వేరు. అడ్జర్న్‌మెంట్ మోషన్స్ అత్యవసరమైతే తీసుకోవాలని మేము చెప్పము. దానిని ప్రభుత్వం అంగీకరించలేదు. ఇది వాస్తవం. దానికి ఎంఐఎం పార్టీ కూడా అంగీకరించింది. మాకు అభ్యంతరం లేదు. ఇప్పటి నుండీ అడ్జర్న్‌మెంట్ మోషన్స్ అవసరమైతే తీసుకోవలసిందే. మీరు అంగీకరించకపోతే తిరస్కరించండి. మా పార్టీ తరపున మేము చెప్పాము. ఆ విధంగా అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చాము. అడ్జర్న్‌మెంట్ మోషన్స్ యొక్క ఉద్దేశ్యం ఏమిటో మాకు క్లారిఫై చెయ్యండి. సభను వాయిదా వేయండి. అడ్జర్న్‌మెంట్ మోషన్స్ తీసుకోండి, మీరు అలవ్ చేస్తే అలవ్ చెయ్యండి లేదంటే తిరస్కరించండి. మీ నిర్ణయంపై మేము అంగీకరిస్తే అంగీకరిస్తాము లేదంటే ప్రొటెస్ట్ చెబుతాము. మిమ్మల్ని అర్థిస్తున్నాను. మేము ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌ను మీరు అంగీకరించలేదు కాబట్టి నా ప్రొటెస్ట్ తెలియజేస్తూ వాకౌట్ చేస్తున్నాను.

**శ్రీ టి. హరీష్ రావు** :- అధ్యక్షా, పెద్దలు జానారెడ్డి గారు చాలా సీనియర్ నాయకులు, వారికి ఇది తగదని చెప్పదలచుకున్నాను. కాంగ్రెస్ పార్టీ తరపున, మేము, మా అంశాన్ని లేవనెత్తాము, మేము లేవనెత్తిన అంశం గురించి ప్రజలకు తెలియాలి కదా అంటున్నారు. సీనియర్ సభ్యులు ఈ విధంగా మాట్లాడితే ఎట్లా? మనం బీఏసి లో ఏ విధమైన నిర్ణయం తీసుకున్నాము?

టీ బ్రేక్ కంటే ముందు, క్వశ్చన్ అవర్ తరువాత అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌పై సభాపతి గారు నిర్ణయం తీసుకుంటారు, వాటిని అలవ్ చెయ్యాలా లేక డిస్‌అలవ్ చెయ్యాలా అనేది వారు నిర్ణయిస్తారు అని అనుకున్నాము. ఆ నిర్ణయం తీసుకున్న క్రమంలో ఫలానా కాంగ్రెస్ పార్టీ తరపున ఈ అంశం గురించి సభలో అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వడం జరిగింది అని స్పీకర్ గారు చదువుతారు. తద్వారా మీ పార్టీ ఈ అంశాన్ని లేవనెత్తిన విషయం ప్రజలకు తెలుస్తుంది. స్పీకర్ గారు అలవ్ చేస్తే చర్చ జరుగుతుంది. డిస్‌అలవ్ చేస్తే, మీరు ప్రొటెస్ట్ చేయవచ్చు, ఆ హక్కు మీకుంది. స్పీకర్ గారు అలవ్ చేస్తారో, డిస్ అలవ్ చేస్తారో, నిర్ణయం తీసుకోక ముందే మీరు ప్రొటెస్ట్ చేసి వాకౌట్ చేస్తామంటే ఇది సాంప్రదాయమా? ఇది మీకు తగునా? ప్రభుత్వం అడ్జర్న్‌మెంట్ మోషన్స్ తీసుకోవద్దని చెబుతుందని మీరు అంటున్నారు. I want to set the records straight. అది స్పీకర్ గారి డిస్క్రీషన్. క్వశ్చన్ అవర్ అనేది సభ్యుల హక్కు. అడ్జర్న్‌మెంట్ మోషన్స్ మొదలు టేకప్ చేస్తే క్వశ్చన్స్ రాకుండా పోతాయి. ఇది 120 మంది శాసనసభ్యులకు సంబంధించినది. క్వశ్చన్ అవర్ తరువాత స్పీకర్ గారు నిర్ణయం తీసుకుంటారు. దానికి వారు కట్టుబడి ఉంటారు. ఏ పార్టీ దేని పైన అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చారని వారు చదువుతారు. సభాసాంప్రదాయాలు తెలిసిన మీరు ఈ రకంగా మాట్లాడడం భావ్యం కాదు. ఈ విషయాన్ని ఎల్‌ఓపి గారు అర్థం చేసుకుంటారని నేను భావిస్తున్నాను.

10.10 ఉ. **మిస్టర్ స్పీకర్:–** జానారెడ్డి గారూ వాయిదా ప్రతిపాదనలకు సంబంధించి స్పెసిఫిక్‌గా క్వశ్చన్ అవర్ తరువాత టేకప్ చేయాలని బిఏసిలో నిర్ణయించడం జరిగింది. మంత్రిగారు రిప్లై చెప్పండి.

(సభ్యులు శ్రీ కె. జానారెడ్డి గారి నుంచి అంతరాయం)

ఇప్పుడు వాయిదా ప్రతిపాదనలకు సంబంధించిన చర్చ కాదండీ! బిఏసిలో నిర్ణయించిన ప్రకారం క్వశ్చన్ అవర్ పూర్తయిన తరువాత వాయిదా ప్రతిపాదనలను టేకప్ చేస్తాము. క్వశ్చన్ అవర్‌కి సంబంధించిన బిజినెస్ విషయంలో మీ క్వశ్చన్ ఉన్నది కాబట్టి మాట్లాడండి.

**శ్రీ కె. జానారెడ్డి:–** అధ్యక్షా, మేం వాకౌట్ చేస్తున్నామని చెప్పినప్పటికీ ప్రభుత్వం తరపు నుంచి శాసనసభా వ్యవహారాల శాఖా మంత్రిగారు కొన్ని క్లారిఫై చేసి నిబంధనల ప్రకారం మేం ప్రభుత్వానికి సహకరించాలని చెప్పారు. అందుచేత ప్రభుత్వం మళ్లీ మమ్మల్ని అనుమతిస్తున్నట్లుగా భావించి సదరు విషయాన్ని క్లారిఫై చేయమని అడగడానికే నేను ఉన్నాను తప్ప ఇంకొకటి కాదు. మేం ఎప్పుడూ ధర్మమే పాటిస్తాము. సభలో ప్రజల యొక్క సమస్యలను లేవనెత్తడం ప్రతిపక్ష పార్టీగా మా ధర్మం. ఇది నిబంధనలకు విరుద్ధంగా ఉన్నా, ప్రభుత్వానికి అవసరం లేకున్నా సభాపతిగా సదరు అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను తిరస్కరించడం వారి విచక్షణ. దానికి మేం ప్రొటెస్ట్ చేయడం అన్నది ప్రజాస్వామ్యం యొక్క పద్ధతి. ఆ పద్ధతిలోనే వాయిదా ప్రతిపాదనలు అంటేనే సభను వాయిదా వేసి సదరు అంశాన్ని ప్రశ్నోత్తరాల సమయాన్ని వాయిదావేసి చర్చించాల్సిన అవసరమున్నది. క్వశ్చన్ అవర్‌కంటే ముందుగానే వాయిదా తీర్మానాన్ని టేకప్‌చేసేందుకు తిరస్కరిస్తే మేం వాకౌట్ చేస్తాము, అలవ్ చేస్తే మేము సభలో కూర్చుంటాము. ఈ విషయాన్ని ఇతర పార్టీల యొక్క లీడర్లను కూడా అడిగి క్లారిఫై చేయడానికి ఉన్న నిబంధనను చెప్పండి. అందుకు వారు వారి అభిప్రాయాలు చెప్పేంతవరకు నా ప్రొటెస్ట్‌ను ఆపుచేసుకొని కూర్చుంటాను.

**శ్రీ టి. హరీష్ రావు:–** అధ్యక్షా, బిఏసి సమావేశంలో గౌరవనీయులు జానారెడ్డి గారు, అక్బరుద్దీన్ ఓవైసీ గారు కిషన్‌రెడ్డి గారు మరియు ఇతర సభ్యులు కూడా ఉన్నారు. బిఏసిలో తీసుకున్న నిర్ణయం ప్రకారం వాయిదా తీర్మాన ప్రతిపాదనలపై క్వశ్చన్ అవర్ తరువాతే సభాపతి గారు వారి నిర్ణయాన్ని వెల్లడిస్తారని బిఏసిలో చాలా స్పష్టంగా నిర్ణయం తీసుకున్నాం. ఆ నిర్ణయానికి విరుద్ధంగా జానారెడ్డి గారు సభలో ఈ రకంగా మాట్లాడటం ఏ రకంగా సబబు అవుతుందండీ? బిఏసి నిర్ణయానికి కట్టుబడి ఉండాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీకి ఉన్నది. But, you are talking against the BAC decisions.

**శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట):–** అధ్యక్షా, దేశంలోని అన్ని శాసనసభలలో కూడా వాయిదా తీర్మానాలను సభ్యులు ప్రశ్నోత్తరాల సమయం కంటే ముందు ఇచ్చే సాంప్రదాయం ఉన్నది. ఈ శాసనసభలో కూడా టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రశ్నోత్తరాల సమయంకంటే ముందే వాయిదా ప్రతిపాదనలను ఇచ్చే అవకాశం, హక్కు శాసనసభ్యులకు ఉండేది. బిఏసిలో ప్రభుత్వం ఏకపక్షంగా ప్రశ్నోత్తరాల తరువాతనే అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌ని టేకప్ చేస్తామని చెప్పారేతప్ప, మెజారిటీ పార్టీలు కచ్చితంగా ప్రతిపక్షాలకు గానీ ప్రజలకు ఉన్నటువంటి ప్రాథమికంగా ముఖ్యమైన ఇష్యూలు వచ్చినప్పుడు వాయిదా తీర్మానాలు పెట్టాలి. వాయిదా తీర్మానం అంటే అర్థం అదే. సభా కార్యక్రమాలను వాయిదావేసి ప్రాధాన్యతాంశం మీద చర్చించాలనే సాంప్రదాయం ఉండేది. అడ్జర్న్‌మెంట్ మోషన్స్ అలవ్ చేయాలా వద్దా అనేది ఛైర్ ఇష్టం. ఏదైనా వాయిదా ప్రతిపాదన ఇచ్చినప్పుడు డిమాండ్ చేసే హక్కు, అధికారం ప్రతిపక్ష సభ్యులుగా మాకుంటుంది. అలవ్ చేయాలా లేదా అనేది సభాపతి గారి ఇష్టం. కాబట్టి ఈ హక్కు కింద కచ్చితంగా శాసనసభ్యులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తారు. దానిని అందరూ గౌరవించాల్సిన అవసరమున్నది.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta):- Mr. Speaker Sir, first I would like to say that I am not disagreeing with the Hon'ble Leader of the Opposition, I am not disagreeing

with what my colleague Sri G. Kishan Reddy Saab, Leader of BJP. Sir, I have been first elected in the year 1999 for this august House and at that time, Sri K. Jana Reddy Saab was senior to me. At that time also there was an Adjournment Motion provision. In the year 1999 I got elected to this august House and in the rarest of the rare cases an Adjournment Motion used to be given. Later on what happened is after the live telecast came into picture only for the sake of getting publicity of the issues many dramas are enacted. At that time, the TDP Government was there. Later Congress Party had come into the power and all the Chief Ministers in the BAC used to request only one thing saying that let us have an Adjournment Motion and let it be after the Question Hour only. When this practice came from the Congress Government at that time Sri K. Jana Reddy Saab was the then Hon'ble Minister for Home and he also participated in the BAC meeting. Now, what happened is each and every day an Adjournment Motion is coming-up and every political party feels that their issue is very important in the interest of public and the House should be adjourned and their issues should be taken-up for discussion. So, what is the fate of the Question Hour? What is the fate of other things, which are Tabled in the House? That is the reason why, it was decided that the Adjournment Motion should be taken-up only after the Question Hour. When Sri N.Kiran Kumar Reddy was the then Hon'ble Chief Minister of erstwhile Andhra Pradesh, it was decided that the Adjournment Motion would be taken-up first and at that point of time, the MIM party was opposed for the said decision. Later, they requested us and we have also given it up and it was continued. Sir, at that time the TRS party was vigorously agitating for a separate State and they also used to give the Adjournment Motions and the Congress Government had not accepted to that decision.

Now, coming to this Adjournment Motion, when we had first Session of Telangana State, at that time all the political parties were present in the BAC meeting and once again a request had been made by the Leader of the House and also the Minister for Legislative Affairs, requesting all the political parties to take-up the Adjournment Motions immediately after completion of the Question Hour. All the political parties accepted and agreed for that decision. At that time, we have a long debate on that topic and few parties opposed for that decision. Ultimately, the final decision was that the Adjournment Motions would be taken-up after completion of the Question Hour only. If I am wrong, the minutes of the BAC can also be seen and it was decided in the BAC meeting. Few months back we had a Budget Session and after the Budget Session, the Opposition party never agitated and never raised the question and for three-and-half years they kept quiet on the decission, which was made in the BAC meeting. Now, they are saying that they wanted to change their stand. Sir, I have a lot of regard and respect towards Sri K. Jana Reddy, Leader of the Opposition and he is a gentleman. Moreover, he is a very sensible person and he is a very experienced person. But, the only sad thing is that few people are misleading the Hon'ble Leader of the Opposition. Just, they are making him to do whatever they wanted without realizing. One thing which I would like to bring to your kind notice is that yesterday itself the Leader of the Opposition said that he was walking-out and he walked- out. But, his Party Members were sitting in their respective seats and the Question Hour continued and his Members were present in the House. Here, the problem is that the Hon'ble Leader of the Opposition is guiding us and telling us how to co-operate to run the House. But, it is

unfortunate that he is falling in troubles from his own party Members. Sir, this is the saddest part.

Now, I want to come on record that the Adjournment Motion is a very important thing and whether it should be taken-up first or immediately after the completion of Question Hour has to be seen. So, after the completion of Session you can call for a BAC meeting and in the BAC you can once again talk about the Adjournment Motions. But, I would say that the matter has, already, been discussed at length and decided. Still, if there is any discrepancy in it, it can be discussed in the BAC without working time of the House. Once again, I don't know as to why the valuable time of the House is being worked. Mr.Speaker Sir, through you, I request the Minister for Legislative Affairs to call for a BAC meeting. Since we have already completed four days and till today we have not yet decided as to how many days you are going to have this Session. What are the issues we have to discuss in the House? In the BAC meeting itself we can discuss about taking-up of Adjournment Motions. Sir, I request that during the Tea-Break or else tomorrow or day-after-tomorrow, whenever you want, we can have a discussion on the Adjournment Motions and the final decision will be yours. Whatever the Chair decides, as per the rules the decision of the Hon'ble Speaker will be final. It can't be questioned. You are the final authority, you can take a decision in the matter. I request Sri K. Jana Reddy Saab, the Hon'ble Leader of the Opposition being senior Member please, let this Question Hour go on. Since the Question Hour is the most important item, You can have a BAC meeting and in that, you can discuss at length about taking-up of the Adjournment Motions.

**10.20 ఉ.** (బిఎసి మీటింగ్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని శ్రీ కె. జానారెడ్డి గారు సభాపతిని కోరడం జరిగింది)

**మిస్టర్ స్పీకర్:-** హరీష్ రావు గారు ఇప్పటికే 20 నిమిషాల సమయం అయింది. మీరు కంటిన్యూ చేయండి. మొన్న బిఎసిలో జరిగిన నిర్ణయానికే కట్టుబడి ఉందాము. క్వశ్చన్ అవర్ తరువాత అడ్జర్న్‌మెంట్ మోషన్ విషయం గురించి మాట్లాడుదాము.

(అంతరాయం)

**శ్రీ టి. హరీష్‌రావు:-** అధ్యక్షా, మొదటి సారి 26.10.2017న జరిగిన బిఎసి మీటింగ్ మినిట్స్.....

(అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:-** బిఎసి నిర్ణయం గౌరవ సభ్యులందరికి తెలుసు.

**శ్రీ టి. హరీష్ రావు:-** అధ్యక్షా, ఒక్క నిమిషం. ఆరోజు పెద్దలు జానారెడ్డి గారు, చిన్నారెడ్డి గారు, భట్టివిక్రమార్క గారు ముగ్గురు బిఎసికి హాజరు అయ్యారు. 26.10.2017 న జరిగిన బిఎసి మీటింగ్ మినిట్స్‌ని చదువుతాను. The Question Hour shall be from 10-00 a.m to 11-30 a.m. The Adjournment Motions shall be taken-up after the Question Hour. The subjects to be taken-up for discussion shall be decided in consultation with the Floor Leaders of the Legislature Parties. These are the clear decisions taken-up in the BAC meeting, which was held on 26th October, 2017. బిఎసిలో కాంగ్రెస్ పార్టీ అవును అనవచ్చు లేదా కాదనవచ్చు, Ultimately, the majority opinion will prevail.

( కొంత మంది కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి)

(అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:-** క్వశ్చన్ అవర్‌ని కొనసాగిద్దాము.

**శ్రీ టి. హరీష్‌రావు:-** అధ్యక్షా, బిఎసి మినిట్స్ సభ్యులందరికి అందించడం జరిగింది.

جانا ریڈی صاحب ! بی اے سی میٹنگ کے منٹس کا یہ پیپر اسی دن آپ کے ٹیبل پر رکھ دیا گیا تھا۔

**శ్రీ కె. జానారెడ్డి(మైక్ లేకుండా):-** మీ ఇష్టం వచ్చినట్లుగా మీరు రాసుకున్నారు, మేము దానిని అంగీకరించం.

**శ్రీ టి. హరీష్ రావు:-** అధ్యక్షా, ఈ విషయమై ఈ రోజు ఏ విధంగా అడుగుతారు.

(అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:-** క్వశ్చన్ అవర్ తరువాత అడ్జర్న్‌మెంట్ మోషన్స్ తీసుకోవాలనే నిర్ణయం జరిగింది. మంత్రి గారూ, దయచేసి మీ సమాధానాన్ని కొనసాగించండి.

SRI AKBARUDDIN OWAISI:- In the previous BAC meeting he had demanded to take-up the Adjournment Motions first.

MR.SPEAKER:- Ultimately, the decision is different.

( కొంత మంది కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

**శ్రీ టి. హరీష్ రావు:-** అధ్యక్షా, ప్రశ్న వేసిన కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన సభ్యులు ట్రాఫిక్ జామ్‌లో నిలిచిపోయారని కాంగ్రెస్ పార్టీ చేసిన విజ్ఞప్తి మేరకు మొదటి ప్రశ్నను వాయిదా వేయడం జరిగింది. రెండవ ప్రశ్నకు సమాధానం చెబుతున్నాను.

( కాంగ్రెస్ పార్టీ సభ్యులందరూ సభనుండి బయటకు వెళ్లడం జరిగింది)

# నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## గోదావరి నది పునర్జీవనం

*ప్రశ్న నెం. 22(2757)

**సర్వ శ్రీ పుట్టా మధుకర్ (మంథని), సోమారపు సత్యనారాయణ (రామగుండం), దివాకర్ రావు నడిపల్లి (మంచిర్యాల):–** గౌరవ నీయులైన సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) గోదావరి నదిపై బ్యారేజీల నిర్మాణం ద్వారా నది పునర్జీవనం చెందే విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) గోదావరి నది పునర్జీవనంతో మెరుగుపడే రాష్ట్ర సామాజిక – ఆర్థిక పరిస్థితుల వివరాలేమిటి ?

సాగు నీటి శాఖ మంత్రి ( శ్రీ టి. హరీష్ రావు) :- అ) అవునండీ. మేడిగడ్డ నుండి ఎల్లంపల్లి వరకు బ్యారేజీల నిర్మాణం పూర్తి అయిన తర్వాత సంవత్సరంలో చాలా కాలం నీరు నిలిచి ఉండటం వల్ల గోదావరి నది పునర్జీవనమౌతుంది.

ఆ) శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు 180 టిఎంసిల నీటిని ఎత్తిపోయడానికి గోదావరి నదిపై కమాన్‌పూర్ మండలం సుందిళ్ల వద్ద, మహదేవపూర్ మండలం అన్నారం వద్ద, మహదేవపూర్ మండలం మేడిగడ్డ వద్ద ఎత్తిపోతల వ్యవస్థతో "కాళేశ్వరం ప్రాజెక్టు" ను రీ–ఇంజనీరింగ్ చేసిన తరువాత వరుస బ్యారేజీలను కలిగి వుంటుంది. దీని వల్ల గోదావరి నది మేడిగడ్డ, ఎల్లంపల్లిల మధ్య పునర్జీవనమవుతుంది. పనులు పురోగతిలో వున్నాయి. కార్యక్రమం ప్రకారం పనులు పూర్తిఅవుతా యని ఆశించడమయింది.

ఇ) ఈ క్రింది విషయాల కారణంగా గోదావరి నది పునర్జీవనంతో రాష్ట్రంలోని సామాజిక–ఆర్థిక పరిస్థితులలో సర్వోతోముఖాభివృద్ధి ఉంటుంది.

i) కాళేశ్వరం ప్రాజెక్టు క్రింద హైదరాబాద్, సికింద్రాబాద్‌లకు త్రాగునీరు, పారిశ్రామిక అవసరాలతోబాటుగా ఇదివరకటి జిల్లాలైన ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్, వరంగల్, రంగారెడ్డి, నల్గొండలలో 18.25 లక్షల ఎకరాల స్థిరీకరణ జరుగుతుంది.

ii) మత్స్య పరిశ్రమ, పర్యాటకం, జల క్రీడా కార్యకలాపాలు అభివృద్ధి చెందుతాయి

iii) అంతర్గత జల రవాణా వ్యవస్థ ఏర్పాటు సాధ్యమవుతుంది.

iv) గోదావరి నదిపై ప్రతిపాదిత రెండు వరుసల వంతెనల వల్ల భూపాలపల్లి ( తెలంగాణ) – గడ్చిరోలి (మహారాష్ట్ర), భూపాలపల్లి–మంచిర్యాల, మంచిర్యాల–పెద్దపల్లి జిల్లాలకు మెరుగైన కమ్యూనికేషన్ అనుసంధానతలు ఏర్పడుతాయి.

v) మొత్తం పారుదల ప్రాంతంలో పెరిగిన భూగర్భ నీటి స్థాయిల వల్ల పారుదల ప్రాంతానికంతటికీ భారీ ప్రయోజనాలు చేకూరుతాయి.

**శ్రీ పుట్ట మధుకర్:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ గారికి ధన్యవాదములు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి గ్రామాల్లో మరియు అసెంబ్లీలో అదే విధంగా ఉంది. వాళ్లు ఏమీ మాట్లాడుతున్నారో వారికే అర్థం కావడం లేదు.

**మిస్టర్ స్పీకర్:–** సూటిగా విషయం గురించి మాట్లాడండి.

**శ్రీ పుట్ట మధుకర్:–** అధ్యక్షా, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల మూడు బ్యారేజీలు, కన్నేపల్లి, సుందిళ్ల రెండు పంపు హౌజ్‌లు నా నియోజకవర్గంలో రావడం నాకు చాలా సంతోషంగా ఉంది. లక్షలాది ఎకరాలకు మంథని నుంచే నీళ్లు ఇవ్వడం మరియు నా తల్లి గారు జన్మించిన ప్రాంతం మేడిగడ్డ లో బ్యారేజీ కట్టడాన్ని నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. మేడిగడ్డ నుంచి అన్నారం సుందిళ్ల బ్యారేజీ వరకు ఎన్ని కిలోమీటర్ల పొడవున నీళ్లు ఆగుతున్నాయి? ఆ నీళ్ల స్టోరేజీ ఎంతో సవివరంగా తెలియజేయాలని మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను. నీటి స్టోరేజీ వల్ల చాలా ఇబ్బందికరమైన వాతావరణం ఉంటుందని, క్రిములు వస్తాయని, పర్యావరణం దెబ్బతింటుంది అని పబ్లిక్ హియరింగ్‌లో వాదించే ప్రయత్నం చేసినందున నీటి స్టోరేజీ వల్ల కలిగే లాభాలు కూడా సభ ద్వారా ప్రజలకు తెలియజేస్తే బాగుంటుందని మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. బ్రిడ్జిలను నిర్మిస్తామని చెప్పినందుకు మంత్రి గారికి ధన్యవాదములు. కరీంనగర్ పూర్తి జిల్లాకి మరియు నా మంథని నియోజకవర్గంలోని టేలెండ్ ప్రాంతాలకు, ఎస్ఆర్ఎస్‌పి నుంచి నీళ్లు రాకుండా ఇబ్బంది పడుతున్నాము. కనుక నా నియోజకవర్గంలో ఇంచుభూమి లేకుండా నీళ్లు ఏవిధంగా ఇస్తారనే విషయాలను తెలియజేయాలని కోరుతున్నాను. బ్యారేజీల వల్ల కలిగే లాభాలను చెప్పాలని కోరుతున్నాను. కోరుట్ల ప్రాంతంలో నీటి కొరత ఉన్నందున ఈ ప్రాజెక్టుల ద్వారా అక్కడి ప్రజలకు కూడా ఏవిధంగా లాభం జరుగుతుందో తెలియజేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

**శ్రీ సోమారపు సత్యనారాయణః–** అధ్యక్షా, నా చిన్న తనంలో నేను గోదావరి నది ఒడ్డున గల మంథనిలో ఉన్నాను. గోదావరి నుంచి వేలాలకు పోవాలంటే ఎండకాలంలో కూడా గోదావరి నదిని దాటలేక పోయేవాళ్లము. కానీ, రాను రాను మహారాష్ట్ర మరియు కర్ణాటకలో చాలా బ్యారేజీలు కట్టడం వల్ల నీటి లభ్యత తగ్గి ఎస్ఆర్ఎస్‌పి నిండటమే ప్రశ్నార్థకంగా ఉంది. ఆ తరువాత నేను రామగుండంలో స్థిరపడి మునిసిపల్ ఛైర్మన్‌గా పని చేశాను. ప్రస్తుతం ఎమ్మెల్యేగా పని చేస్తున్నాను. నవంబర్, డిసెంబర్ నెలలు వచ్చేవరకే గోదావరి నది ఎండిపోయేది. నీటి లభ్యత లేకపోతే గోదావరినదిలో వర్టికల్‌గా 5హెచ్‌పి సామర్థ్యం గల 20–30 బోర్లు వేసి నీళ్లను తీసుకునేవాళ్లము. వారానికి ఒకరోజు గోదావరి ఖనికి నీళ్లు ఇచ్చేవాళ్లు..

10.30 ఉ. ఆ నీటి మట్టం తగ్గి తగ్గీ చివరికి నాలుగైదు ఫీట్లు మాత్రమే ఉండేది. ఈ నాలుగైదు ఫీట్ల నీరు కూడా తగ్గిపోతే ఏ విధంగా ప్రజలకు నీరందించాలనే భయం నాకు కలిగేది. పెద్దలు కే.సి.ఆర్. గారి దయ వల్ల ఆ పరిస్థితి మారిపోయింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వద్ద బ్యారేజీలు కట్టి 50 సంవత్సరాల్లో అతి తక్కువ నీటి లభ్యత అంటే 4టి.ఎమ్.సి.ల నీరు ఉందనీ, 3 టి.ఎమ్.సి.ల నీరు రివర్స్ పంపింగ్ చేసే నిర్ణయం పెద్దలు కే.సీ.ఆర్.గారు తీసుకున్నారంటే, అది చరిత్రాత్మకమైన నిర్ణయం. ఇద్దరు ఇంజనీర్లు కూర్చుని ప్రాణహిత, చేవెళ్ల విషయం మాట్లాడుతున్నప్పుడు వేర్వేరు ఆలోచనలు వచ్చేవి. కానీ, ఈ ప్రాజెక్టు చేసిన తరువాత, ఎవరైనా రిటైర్డ్ సీనియర్ కొలీగ్స్‌ను కలిసినప్పుడు, ప్రతి వాళ్లు ఈ ప్రాజెక్టును చాలా గొప్పగా ప్రశంసిస్తున్నారు. కే.సీ.ఆర్. గారు మినిమమ్ డ్రాయల్ లెవెల్ అని నిర్ణయించి గోదావరి ప్రాంతంలో ఉన్న ఏ ప్రాంతానికీ ఎన్నటికీ మంచినీటికి ఇబ్బంది రాకుండా ఈ కార్యక్రమం జరిగింది. లక్షల ఎకరాలకు నీరు పారుతుందని మంత్రి గారు చెప్పారు. 284 టి.ఎమ్.సి.ల హైడ్రాలిక్ క్లియరెన్స్ కూడా వచ్చిందనే ఒక మంచి కబురు నిన్న మనం విన్నాము. 150 వేల టి.ఎమ్.సి.లు పంప్ చేసినా, 2 టి.ఎమ్.సి.లు పంప్ చేసినా 300 టి.ఎమ్.సి.ల నీళ్లు మనకు వస్తే, 30 లక్షల ఎకరాలకు నీరు అందుతుంది. మూడు టి.ఎమ్.సి.ల నీటిని రివర్స్ పంపింగ్ చేశామని మంత్రి గారు అన్నారు. అది మూడు టి.ఎమ్.సిలు చేస్తున్నారా లేక రెండు టి.ఎమ్.సి.లకు పరిమితం చేస్తున్నారా అని మంత్రి గారిని అడుగుతున్నాను. అదే విధంగా ధర్మపురి, కాళేశ్వరం రెండు పుణ్య క్షేత్రాలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం రాబోయే రోజుల్లో సముద్రం నుండి నావిగేషన్ తీసుకువచ్చే అవకాశం ఏమైనా ఉందా అని చూస్తే దాదాపు 274 కిలో మీటర్ల కనెక్టివిటీ ఉంది. మధ్య మధ్యలో చిన్న గ్యాప్‌లు ఉన్నాయి. ధర్మపురి నుండి కాళేశ్వరం వరకు ఒక నావిగేషన్ ఏర్పాటు చేయడం వలన, తక్కువ దూరం అవడం వలన చాలా మంది ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుంది. దానికి తగినట్టుగా ప్రస్తుతం కట్టే బ్యారేజెస్‌కి లాగ్ గ్రిడ్స్ కట్టే ప్రొవిజన్ ఏమైనా ఉందా అని అడుగుతున్నాను. ఇంతకు ముందు ప్రాణహితలో మాత్రమే నీళ్లు ఉండేవి. ప్రాణహితకు మహారాష్ట్ర వైపు ప్రతి 4, 5 కిలో మీటర్లకు ఒక పంప్ హౌస్ కనిపిస్తుంది. గోదావరిలో 200 కిలో మీటర్లకు పైగా నీరు ఒడ్డును తట్టుకుని ఉంటుందని వింటున్నాం. ప్యాచెస్‌గా మిగిలిపోయిన 5వేలు, 10వేల ఎకరాలను లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అభివృద్ధి చేసే అవకాశాలు ఏమైనా ఉన్నాయా అని అడుగుతున్నాను. ఇంతకు ముందు గోదావరి అంటే తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి అని అక్కడే సినిమా షూటింగ్‌లు జరిగేవి. కానీ, ఇక్కడ అంతకంటే గొప్పగా నీటి లభ్యత గాని, ఒడ్డును తట్టుకుని 365రోజులు నీళ్లు ఉండే అవకాశం ఉంది. కనుక, ఇక్కడ మత్స్య పరిశ్రమ గురించి గాని, ఇతర వాటర్ సోర్స్ గురించి గాని ఆలోచిస్తే బాగుంటుంది. అక్కడ ఉండే మత్స్యకారులకు సముద్రంలో వెళ్లి చేపలు పట్టేంత అలవాటు లేదు. కాబట్టి, చేపలు పట్టే విషయంలో వారికి ఏమైనా ట్రైనింగ్ ఇస్తే బాగుంటుందని మంత్రి గారిని అడుగుతున్నాను.

**శ్రీ ఎన్. దివాకర్ రావుః–** అధ్యక్షా, మంచిర్యాల ప్రాంతం గోదావరి నదీ తీర ప్రాంతాన ఉంది. నేను అక్కడే పుట్టి పెరిగాను. 2006 సంవత్సరంలో వేసవిలో కూడా ఓడ మీద గోదావరి నదిని దాటి అంతర్గావ్ పోయేవాళ్లం. 2006 సంవత్సరం తరువాత గోదావరి నది పూర్తిగా ఎండిపోయిన పరిస్థితికి వచ్చింది. ఈ సందర్భం ఎందుకు చెప్తున్నానంటే, 1995వ సంవత్సరంలో సింగరేణి కాలరీస్ సంస్థ వారు డ్రింకింగ్ వాటర్ స్కీమ్ తీసుకున్నారు. గోదావరి ఎండిపోవడం వలన మంచి నీళ్లు లేక ఆ సంవత్సరమంతా సింగరేణి సంస్థ చాలా ఇబ్బంది పడి బోర్లు వేసుకున్న సందర్భాలు ఉన్నాయి. ఇంత గోదావరి ఎండిపోతుంటే భవిష్యత్తు ఎలా అనే విషయమై రెండు మూడు ప్రశ్నలు వేస్తున్నాను. దానికి మంత్రి గారు సమాధానం చెప్పాలి. అడుగిడుతున్న నదులు, అడవుల పునర్జీవనానికి రూపకల్పన చేసేది ఎవరో అని మంత్రి గారిని అడుగుతున్నాను. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 70 సంవత్సరాల్లో ఎందరో పాలకులు ఈ రాష్ట్రాన్ని పాలించారు. ఈ ఆలోచన వారికి ఎందుకు రాలేదు, దానికి కారకులెవరని మంత్రి గారిని అడుగుతున్నాను. అదే విధంగా ఈ ప్రాజెక్టు ఎప్పటి లోపు పూర్తి అవుతుంది, ఎన్ని టి.ఎమ్.సి.ల నీళ్లు నింపుతారు, ఈ నీళ్లు ఏ ప్రాంతానికి చెందుతాయని మంత్రి గారిని అడుగుతున్నాను. శ్రీపాద ఎల్లంపల్లి వరకు ఈ నీళ్లు ఆగుతాయి. దానికన్నా ముందు గౌరవ ఈశ్వర్ గారి నియోజక వర్గానికి, మా నియోజక వర్గానికి మధ్యలో ఒక బ్యారేజి కావాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని చాలా సందర్భాల్లో రిక్వెస్ట్ చేశాము. ఆ ప్రతిపాదన ఉందా, ఒకవేళ ఉంటే ఎప్పటిలోపు పూర్తి అవుతుందని అడుగుతున్నాను. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు మా నియోజక వర్గంలో దాదాపు 8వేల ఎకరాలు అంటే 9 ముంపు గ్రామాలు ఉంటాయి. అక్కడ మిగిలిపోయిన భూములకు లిఫ్ట్‌లు

కావాలని మంత్రి గారిని అడుగుతున్నాను. పుష్కరాల సందర్భంలో గౌరవ మంత్రి ఈటల రాజేందర్ గారు మా నియోజక వర్గానికి వచ్చినప్పుడు ఒక బోటు కావాలని అడిగాము. అది ఎప్పటిలోగా ఇస్తారని గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

**శ్రీ టి. హరీష్ రావు :** అధ్యక్షా, షార్ట్ డిస్కషన్ పెడితే గాని సమాధానాలు చెప్పలేనన్ని ప్రశ్నలు గౌరవ సభ్యులు వేశారు. మంథని నియోజక వర్గానికి ఈ ప్రాజెక్టు ఏ విధంగా ఉపయోగపడుతుందని గౌరవ శాసన సభ్యులు పుట్టా మధు గారు సూటిగా ప్రశ్న అడిగారు. మంథని నియోజక వర్గం ఎస్.ఆర్.ఎస్.పి. ప్రాజెక్టులో భాగంగా టేలెండ్‌లో ఉండడం వలన కాకతీయ కాలువ క్రింద రావాల్సిన 38 వేల ఎకరాలు గతంలో ఎప్పుడూ వచ్చేవి కావు. కాని, కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల నీటి లభ్యత పెరుగుతుంది, వరద కాలువ ద్వారా మిడ్ మానేరు ద్వారా ఎల్.ఎమ్.డి.లో పూర్తి స్థాయిలో నీటి లభ్యత క్రిందికి వస్తుంది కనుక ఎస్.ఆర్.ఎస్.పి. నీరును అటొ ఎల్.ఎమ్.డి.కి ఎక్కువగా వాడుకునే అవకాశం వచ్చి తప్పకుండా కాకతీయ కాలువ ద్వారా 38వేల ఎకరాలకు టేలెండ్ వరకు పూర్తి స్థాయిలో నీళ్లు ఇచ్చే అవకాశం కలుగుతుంది. మంథని కోసం ప్రతిపాదించిన 45వేల ఎకరాల కాళేశ్వరం ప్రాజెక్టుకు కూడా నీటి లభ్యత పెరుగుతుంది. బ్యారేజి కట్టడం వలన, నదిలో 365 రోజులూ నీళ్లు ఉండడం వలన దాని నీటి లభ్యత పెరిగి రెండు పంటలకు, 45వేల ఎకరాల చొప్పున నీళ్లు ఇచ్చుకునే అవకాశం మంథని నియోజక వర్గానికి ఉంది. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మరో 30వేల ఎకరాలకు అదనంగా మంథని నియోజక వర్గానికి కూడా నీళ్లు ఇచ్చే అవకాశం ఉంది. ఈ మూడు ప్రయోజనాలతోబాటు ఎల్లంపల్లి నుండి మేడిగడ్డ వరకు 109 కిలో మీటర్ల డిస్టెన్స్ ఉంటుంది. సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ వరకు 109 కిలో మీటర్లలో 100 కిలో మీటర్లు నిండుగా గోదావరి 365 రోజులు ఉంటుంది కనుక కావాల్సిన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు, రైతులు మోటర్లు పెట్టుకుని పెద్ద ఎత్తున ఉపయోగించుకునే అవకాశం వస్తుంది. గోదావరి నది 100 కిలో మీటర్లు నిండు కుండలాగా ఉన్నప్పుడు సహజంగానే ఆయా పరిసర ప్రాంతాల్లో అటు మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల్లో భూగర్భ జలాలు పెరగడం ద్వారా రైతులకు బాగా మేలు జరుగుతుంది. వంద కిలో మీటర్లు గోదావరి నిండు కుండలాగా ఉన్నప్పుడు పెద్ద ఎత్తున చేపల పెంపకం ద్వారా ఆ ప్రాంత మత్స్యకారులకు కూడా చాలా మేలు జరిగే అవకాశం ఉంటుంది. ఇప్పటికే ప్రసిద్ధిచెందిన కాళేశ్వరం గుడి ఉంది. దానికి తోడుగా గోదావరి నీళ్లు ఉన్నప్పుడు టెంపుల్ టూరిజం గాని, వాటర్ స్పోర్ట్స్ గాని, రిక్రియేషన్ చాలా పెద్ద ఎత్తున జరిగి ఆ ప్రాంత నిరుద్యోగ యువతకు ఎక్కువగా ఉపాధి అవకాశాలు కూడా దొరికే అవకాశం ఉంటుంది. అంతర్ రాష్ట్ర, అంతర్ జిల్లాల మధ్య రోడ్డు, రవాణ వ్యవస్థ మెరుగుపడడం ద్వారా ఆ ప్రాంతం ఇంకా పారిశ్రామికంగా, ఇతర రకాలుగా కూడా అభివృద్ధి చెందుతుంది.

**10.40 ఉ.** నీటి లభ్యత మరియు ఎన్.టి.పి.సి, అటుపక్క సింగరేణి థర్మల్ ప్లాంట్ వుంది, కనుక పెద్ద ఎత్తున పారిశ్రామికీకరణ జరిగి నిరుద్యోగ యువకులకు ఉపాధి దొరికే అవకాశాలు ఉన్నాయి. మంథని నియోజక వర్గానికి మరియు పరిసర ప్రాంత ప్రజలకు అనేక రకాలుగా ప్రత్యక్షంగా, పరోక్షంగా మేలు జరుగుతుందని మీద్వారా గౌరవ సభ్యులు పుట్టా మధు గారికి తెలియజేస్తున్నాను.

గౌరవనీయులు సత్యనారాయణ గారు దీనిని మూడు టి.ఎమ్.సిల గురించి ఆలోచించారు కదా అని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి కె.సి.ఆర్ గారు చాలా ముందు చూపుతో ఆలోచన చేస్తారు. ఎందుకంటే, నిన్నటి కేంద్ర ప్రభుత్వం యొక్క హైడ్రాలజీ క్లియరెన్స్‌తో స్పష్టమైంది. రీ–ఇంజనీరింగ్ ఎందుకు అన్న వారికి, హైడ్రాలజీ క్లియరెన్స్ చెంపపెట్టులాంటిదని తెలియజేస్తున్నాను. ఎందుకంటే, ముందు ప్రతిపాదించిన తుమ్మిడిహట్టి దగ్గర నీటి లభ్యత లేదని, కేంద్ర జలవనరుల సంఘం తెలంగాణ రాష్ట్రానికి లేఖ వ్రాసింది. కానీ, గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచించి మేడిగడ్డ వద్ద ప్రతిపాదించిన చోట 284 టి.ఎమ్.సిల నీటి లభ్యత వుందని, వాటిని వాడుకోవచ్చని, నిన్న కేంద్ర జల వనరుల సంఘం రాష్ట్రప్రభుత్వానికి అనుమతిచ్చింది. నీటి లభ్యత ఎక్కువ వున్న వద్ద ముఖ్యమంత్రి గారు ఆలోచించి మూడు టి.ఎమ్.సిలకు సివిల్ వర్క్స్ చేయమని చెప్పారు. రెండు టి.ఎమ్.సిలకు పంపులు, మోటార్లు బిగుంచుకున్నా, భవిష్యత్తులో మరో టి.ఎమ్.సి తీసుకుంటే, అప్పటికప్పుడు పంపు హౌస్ కట్టడానికి ఇబ్బందవుతుంది, కనుక సివిల్ వర్క్సును మూడు టి.ఎమ్.సిలకు చేసుకోవడం జరిగిందని తెలియజేస్తున్నాను. నావిగేషన్‌ను ఏర్పాటు చేస్తున్నారా అని అడిగారు. కేంద్ర మంత్రివర్యులు గడ్కరీ గారు రెప్రెజెంట్ చేస్తున్న విదర్భ ప్రాంతానికి కూడా సముద్రం లేదు. గోదావరి నదిని వినియోగించుకుంటే, విదర్భ ప్రాంతానికి, తెలంగాణకు కూడా నావిగేషన్ ఫెసిలిటీ వస్తుంది. ప్రభుత్వం కడుతున్న బ్యారేజీల్లో కూడా ఆ ప్రావిజన్‌ను పెడతామని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది.

గౌరవ సభ్యులు దివాకర్ రావు గారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పాలంటే అరగంట సమయం పడుతుంది. అదేవిధంగా దీని రూపకర్త ఎవరని అడిగారు. గౌరవ ముఖ్య మంత్రి కె.చంద్రశేఖర్ రావు గారని తెలియజేస్తున్నాను. వారు ప్రాజెక్టు రూపకల్పన చేయడానికి ఒక సంవత్సరంపాటు, నెలలతరబడి ఒక్కో రోజు పన్నెండు నుంచి పద్నాలుగు గంటలు స్వయంగా వారు ఇంజనీరు కాకపోయినా, రిటైర్డ్ ఇంజనీర్లతో, ఇంజనీర్లతో మేధావులతో ప్రాజెక్టును రూపకల్పన చేశారు, కనుకనే కేంద్ర ప్రభుత్వం నుంచి క్లియరెన్స్‌ను తెచ్చుకోవడం జరిగింది. ఈ ప్రాజెక్టు వల్ల 18లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు, ఇప్పటికే నిర్మించబడిన ప్రాజెక్టులో మరో 18లక్షల ఎకరాలు, నీటి లభ్యత లేనప్పుడు, పై ప్రాంతాల్లో నదుల్లో నీళ్లు రానప్పుడు తప్పకుండా నీళ్లు వుంటాయి,

కనుక ప్రతి సంవత్సరం రెండు వేల టి.ఎమ్.సిలు సముద్రంలో కలుస్తున్నాయి, కనుక ఎక్కువ రోజులు నీటిని పంపింగ్ చేసుకుని ఈ నీటిని వినియోగించుకునే అవకాశం వుంటుంది. తెలంగాణ ప్రాంతంలో గోదావరి నది దాదాపు బాలంకుర్తి నిజామాబాద్ నుంచి, క్రింద ఉన్న భద్రాచలం వరకు 500 కిలోమీటర్ల వరకు ప్రవహిస్తున్నది. తెలంగాణ ప్రభుత్వం నిర్మిస్తున్న వరుస బ్యారేజీలు మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం, తుపాకులగూడెం, సదరుమాట్, ఎల్లంపల్లి ఎస్.ఆర్.ఎస్.పి కలుపుకుంటే, 500కి.మీల గోదావరి నదిలో 274 కి.మీల గోదావరి నది ఎప్పుడూ సజీవంగా వుంటుందనే విషయాన్ని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## జిల్లా మరియు ఏరియా ఆసుపత్రులలో డయాలసిస్ కేంద్రాలు

*ప్రశ్న నెం. 23 (2835)

**సర్వశ్రీ బీగాల గణేష్ (నిజామాబాద్), ఎస్. రాజేందర్ రెడ్డి (నారాయణ్‌పేట్), చింతా ప్రభాకర్ (సంగారెడ్డి), గంగుల కమలాకర్ (కరీంనగర్), సోలిపేట రామలింగారెడ్డి (దుబ్బాక), అజయ్‌కుమార్ పువ్వాడ (ఖమ్మం):–** గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ)రాష్ట్రంలోని జిల్లా, ప్రాంతీయ ఆసుపత్రులలో కొత్త డయాలసిస్ కేంద్రాలు, ఐసియు, రోగ నిర్ధారణ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న విషయం వాస్తవమేనా;

బి) అయితే, సదరు కేంద్రాలను ప్రారంభించిన ఆసుపత్రుల సంఖ్య ఎంత; దీని నిమిత్తం ఖర్చు చేస్తున్న నిధుల పరిమాణం ఎంత;

సి) ఆ వివరాలేమిటి?

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (డా.సి. లక్ష్మారెడ్డి):– ఎ) అవునండీ.

బి) గుర్తించిన ఆసుపత్రులలో 40 డయాలిసిస్ కేంద్రాలను, 20 ఐసియులను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అనుమతించింది. రోగ నిర్ధారణ కేంద్రాలను జాతీయ ఆరోగ్య మిషన్ మార్గదర్శకాల ప్రకారం ఏర్పాటు చేయడమైంది.

సి) వివరాలను సభాసమక్షంలో ఉంచడమయింది.

**డయాలసిస్ కేంద్రాలు :**

ప్రభుత్వ ఆసుపత్రులలోని మొత్తం 40 కేంద్రాలలో ఒక వినియోగ డయాలసిస్ కేంద్రాలు కలిగి వున్నాయి. ప్రభుత్వం 34 కొత్త ప్రాంతాలలో కొత్త ఏక వినియోగ డయాలసిస్ కేంద్రాల ఏర్పాటు నిమిత్తం మరియు ప్రస్తుత బహుళ వినియోగ 5 డయాలసిస్ కేంద్రాలను (ఉస్మానియా ఆసుపత్రి, గాంధీ ఆసుపత్రి, ఎం.జి.ఎం. ఆసుపత్రి, వరంగల్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, నిజామాబాద్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, మహబూబ్‌నగర్) ఏక వినియోగ కేంద్రాలుగా మార్చడానికి అనుమతించింది. నిమ్స్‌లోని కేంద్రం కూడా ఏక వినియోగ డయాలసిస్ కేంద్రంగా వుంది.

సిద్దిపేట/ సిరిసిల్ల/సంగారెడ్డి/వనస్థలిపురం/ మలక్‌పేటలలోని 5 ఏక వినియోగ డయాలసిస్ కేంద్రాలు నిర్వహణలోకి వచ్చాయి. మిగిలిన కేంద్రాలు త్వరలోనే నిర్వహణలోకి వస్తాయి.

34 కొత్త ప్రాంతాలలోని కేంద్రాలను క్రింద ఇవ్వడమయింది.

1. జిల్లా ఆసుపత్రి, తాండూరు, వికారాబాదు/రంగారెడ్డి జిల్లా.
2. ఏరియా ఆసుపత్రి, వనస్థలిపురం, శంషాబాద్ జిల్లా.
3. జిల్లా ఆసుపత్రి, సంగారెడ్డి, సంగారెడ్డి జిల్లా.
4. ఏరియా ఆసుపత్రి, సిద్దిపేట, సిద్దిపేట జిల్లా.
5. ఏరియా ఆసుపత్రి, మెదక్, మెదక్ జిల్లా.
6. ఏరియా ఆసుపత్రి, మంచిర్యాల మంచిర్యాల జిల్లా.
7. ఏరియా ఆసుపత్రి, నిర్మల్, నిర్మల్ జిల్లా.
8. రిమ్స్, అదిలాబాదు.
9. సిహెచ్‌సి, ఉట్నూరు, అదిలాబాదు జిల్లా.
10. జిల్లా ఆసుపత్రి, నల్గొండ, నల్గొండ జిల్లా.
11. ఏరియా ఆసుపత్రి, సూర్యాపేట, సూర్యాపేట జిల్లా.
12. ఏరియా ఆసుపత్రి, భద్రాచలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.
13. సి.హెచ్.సి. ఏటూరు నాగారం, ప్రొఫెసర్ జయశంకర్ జిల్లా.
14. ఏరియా ఆసుపత్రి, మహబూబాబాద్, మహబూబాబాద్ జిల్లా.
15. జిల్లా ఆసుపత్రి, కరీంనగర్, కరీంనగర్ జిల్లా.
16. ఏరియా ఆసుపత్రి, జగిత్యాల, జగిత్యాల జిల్లా.
17. ఏరియా ఆసుపత్రి, గద్వాల, గద్వాల జిల్లా.
18. ఏరియా ఆసుపత్రి, నాగర్ కర్నూల్, నాగర్ కర్నూల్ జిల్లా.
19. ఏరియా ఆసుపత్రి, వనపర్తి, వనపర్తి జిల్లా.
20. ఏరియా ఆసుపత్రి, కామారెడ్డి, కామారెడ్డి జిల్లా.
21. ఏరియా ఆసుపత్రి, సిరిసిల్ల, రాజన్న సిరిసిల్ల జిల్లా.
22. ఏరియా ఆసుపత్రి, గోదావరి ఖని, పెద్దపల్లి జిల్లా.

23. ఏరియా ఆసుపత్రి, జనగామ, జనగామ జిల్లా.

24. సి.హెచ్. సి., నర్సంపేట, వరంగల్ (గ్రామీణ) జిల్లా.

25. ఏరియా ఆసుపత్రి, కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

26. సి.హెచ్. సి., సత్తుపల్లి, ఖమ్మం జిల్లా.

27. ఏరియా ఆసుపత్రి, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా.

28. ఏరియా ఆసుపత్రి, హుజూర్‌నగర్, సూర్యాపేట జిల్లా.

29. సి.హెచ్. సి., వికారాబాదు, వికారాబాదు/ ఆర్. ఆర్. జిల్లా.

30. సి.హెచ్. సి., మహేశ్వరం, శంషాబాదు జిల్లా.

31. ఏరియా ఆసుపత్రి, మలక్‌పేట, హైదరాబాదు.

32. ఏరియా ఆసుపత్రి, జహిరాబాదు, సంగారెడ్డి జిల్లా.

33. ఏరియా ఆసుపత్రి, బాన్సువాడ, కామారెడ్డి జిల్లా.

34. ఏరియా ఆసుపత్రి, బోధన్ నిజామాబాద్ జిల్లా.

**ఐసియు – ఇంటెన్సివ్ కేర్ యూనిట్లు :**

ప్రభుత్వం రాష్ట్రంలోని 20 కేంద్రాలలో ఐసియులను ఏర్పాటు చేయడానికి అనుమతించింది. ప్రతి ఐసియును 132 కోట్ల మూలధన వ్యయంతో మంజూరు చేయడమైంది. ఈ కేంద్రాలను నడుపడం కోసం సిబ్బంది. ఆవృత వ్యయాలు ప్రతి కేంద్రానికి రూ. 7 లక్షలుకు కూడా ప్రభుత్వం అనుమతించింది. 20 ఐసియులకు గాను, 7 ఐసియులు మహబూబ్‌నగర్, కరీంనగర్, సిద్దిపేట, ఖమ్మం, భద్రాచలం, సిరిసిల్ల, నల్గొండలలో ప్రారంభమయ్యాయి. మిగిలిన ఐసియులు త్వరలోనే నిర్వహణలోకి వస్తాయి.

20 ఐసియులు వున్న ప్రాంతాలు :

1. జిల్లా ఆసుపత్రి, కరీంనగర్.

2. ఏరియా ఆసుపత్రి, సిద్దిపేట.

3. జిల్లా ఆసుపత్రి, మహబూబ్‌నగర్.

4. ఏరియా ఆసుపత్రి, గద్వాల.

5. ఏరియా ఆసుపత్రి, జహీరాబాదు.

6. జిల్లా ఆసుపత్రి, నల్గొండ.

7. జిల్లా ఆసుపత్రి, సూర్యాపేట.

8. ఏరియా ఆసుపత్రి, నాగర్‌కర్నూలు.

9. ఏరియా ఆసుపత్రి, మెదక్.

10. కమ్యూనిటి హెల్త్ సెంటర్ ఉట్నూరు.

11. ఏరియా ఆసుపత్రి, నిర్మల్.

12. ఏరియా ఆసుపత్రి, సిరిసిల్ల.

13. ఏరియా ఆసుపత్రి, మహబూబాబాదు.

14. కమ్యూనిటి హెల్త్ సెంటర్, ఏటూరునాగారం.

15. ఏరియా ఆసుపత్రి, కామారెడ్డి.

16. ఏరియా ఆసుపత్రి, భద్రాచలం.

17. జిల్లా ఆసుపత్రి, ఖమ్మం.

18. జిల్లా ఆసుపత్రి, సంగారెడ్డి.

19. ఏరియా అసుపత్రి, మంచిర్యాల.

20. ఏరియా అసుపత్రి, నారాయణపేట.

**రోగ నిర్ధారణ కేంద్రాలు :**

జాతీయ ఆరోగ్య మిషన్ మార్గదర్శకాల ప్రకారం బోధన ఆసుపత్రులు/ జిల్లా అసుపత్రులు/ ఏరియా ఆసుపత్రి/ సి.హెచ్.సి., పి.హెచ్.సి., అన్నింటిలో రోగ నిర్ధారణ కేంద్రాల ఏర్పాటు కోసం ప్రభుత్వం అనుమతించింది. లేబోరేటరీ రీ– ఏజంట్లు, డిస్పోజల్స్ కోసం రేటు కాంట్రాక్ట్‌కు తుది రూపమివ్వడమయింది. అవసరాల ఆధారంగా అసుపత్రులు వీటికి ఆన్‌లైన్‌లో ఇండెంట్లను ఇస్తున్నాయి.

సెమి ఆటో అనలైజర్. ఆటో అనలైజర్, సెల్ కౌంటర్, డిజిటల్ రేడియోలకు, సిటి స్కాన్లు వంటి అత్యాధునిక రోగ నిర్ధారణ పరికరాలను అనేక ఆసుపత్రులలో ఇప్పటికే ఏర్పాటు చేయడమైంది. మిగిలిన పరికరాలను టెండర్ ప్రక్రియ దశలో వున్నాయి. వీటిని త్వరలోనే ఏర్పాటు చేయడమువుంది.

మొట్ట మొదటిసారిగా రోగ నిర్ధణాలు, రీ–ఏజంట్ల కోసం అంకితమైన బడ్జెటును కేటాయించడమైంది.

శ్రీ బీగాల గణేష్– అధ్యక్షా, నేను ప్రాతినిథ్యం వహిస్తున్న నిజామాబాద్ జిల్లా ఆసుపత్రిని మేము ఒకసారి సందర్శించడానికి వెళ్లినప్పుడు, మంత్రి గారు కూడా మాతో వచ్చారు. అక్కడ వున్న డయాలసిస్ కేంద్రాన్ని చూసి ఆశ్చర్యపోయాము. హైదరాబాద్ కార్పొరేట్ ఆసుపత్రిని తలదన్నే విధంగా ఆ డయాలసిస్ కేంద్రం వుందని తెలియజేస్తున్నాను. గతంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులు, డయాలసిస్ కోసం హైదరాబాద్ ప్రాంతానికి వెళ్లేవారు. కాని కొద్ది రోజులుగా ఆ మాటలు వినపడడం లేదు. దానికి గల కారణాలు ఏమి? గతంలో డయాలసిస్ కేంద్రాలు జిల్లా ఆసుపత్రుల్లో, ఏరియా ఆసుపత్రుల్లో లేవా? ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతనే ఈ డయాలసిస్ కేంద్రాలు వచ్చాయా? హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో నెఫ్రాలజీ డాక్టర్ ఇచ్చిన పేపర్ స్టేట్‌మెంట్, డయాలసిస్‌ను జిల్లా, ఏరియా ఆసుపత్రులతోపాటు, రోగులు డాక్టర్ అవసరం లేకుండా ఇంటి వద్దనే డయాలసిస్‌ను చేసుకునే విధంగా, ఇప్పటి వరకు 150 మందికి ట్రైనింగ్ ఇచ్చారన్నారు. ఈ విధానం ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత అందుబాటులోకి వచ్చిందా? లేక ముందు నుంచి ఈ

విధానం వుందా అని అడుగుతున్నాను. గతంలో రోగాన్ని డయగ్నైజ్ చేయాలంటే, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉన్న డాక్టర్లు టెస్టులు బయట చేయించుకోమని వ్రాసిచ్చేవారు. నిజామాబాద్ ఆసుపత్రిలో సిటీ స్కాన్‌ను కూడా ప్రారంభించుకున్నాము. సిటీ స్కాన్ కేంద్రాలను అన్ని ఆసుపత్రుల్లో ఏర్పాటు చేస్తున్నారా? ఎమ్.ఆర్.ఐ కేంద్రాలు ఏర్పాటు చేసే ఆలోచన ప్రభుత్వానికి ఉందా? ఎన్ని జిల్లాల్లో ఐ.సి.యూ సెంటర్స్‌ని ఏర్పాటు చేశారనే అనే విషయాలను తెలియజేయాలని మీ ద్వారా మంత్రి గారికి కోరుతున్నాను.

**శ్రీ ఎస్. రాజేందర్:–** అధ్యక్షా, ఇన్ని సంవత్సరాల నుంచి తెలంగాణ రాష్ట్రంలో ఆరు డయాలసిస్ కేంద్రాలు మాత్రమే ఉంటే, ఆరోగ్య తెలంగాణ లక్ష్యం దిశగా, ముఖ్యమంత్రి గారి ఆదేశాలకు అనుగుణంగా, ఇప్పుడు దాదాపు 40కోట్ల రూపాయల వ్యయంతో కొత్తగా 34 డయాలసిస్ కేంద్రాలు ప్రారంభించుకోవడం శుభసూచకం అని తెలియజేస్తున్నాను. రోగులు డయాలసిస్‌ను వారానికి ఒకటి నుంచి మూడు సార్లు లేదా రోజు విడిచి రోజు చేసుకోవాల్సి ఉంటుంది, కానీ డయాలసిస్‌ను సుదూర ప్రాంతాలకు వెళ్లి చేయించుకోవాలంటే ఇబ్బందికర పరిస్థితులు ఉండేవి. ఆ విధంగా కాకుండా, ఇప్పుడు దాదాపు డయాలసిస్ 40 కేంద్రాలను ఏర్పాటు చేసినందుకు మంత్రి గారిని అభినందిస్తున్నాను. ఇండియాలో మొట్టమొదటిసారి డయాలసిస్ కోసం ఉపయోగించే సింగిల్ యూజ్డ్ ఫిల్టర్స్ తక్కువ ధరకు వస్తుందా? లేదా అదనంగా ధర ఏమైనా అవుతుందా? లేదా ప్రభుత్వం చెల్లిస్తున్న రూ.1200 నుండి 1350 రూపాయలలోపు వస్తుందా?అనే విషయాలు మంత్రి గారు తెలియజేయాలని కోరుతున్నాను.

**10.50 ఉ.** జిల్లా ఆసుపత్రుల తర్వాత, సెకండ్ ఫేజ్‌లో ఏరియా ఆసుపత్రుల్లో డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేస్తామన్నారు. మా నియోజకవర్గమైన నారాయణపేటలో ఏరియా ఆసుపత్రి ఉన్నది. మా నియోజకవర్గం పేరు అందులో ఇన్‌క్లూడ్ కాలేదు. దాన్ని ఏమైనా సవరిస్తారా? లేకపోతే, మంత్రిగారు ఇంతకుముందు సభలో చెప్పిన విధంగా ఆ ఏరియా ఆసుపత్రిని జిల్లా ఆసుపత్రిగా చేస్తున్నామని చెప్పి పెండింగ్ పెట్టారా? చెప్పాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. నిమ్స్ ఆసుపత్రి డాక్టర్లను నేను ఈ రోజు అభినందిస్తున్నాను. డయాలసిస్‌లో ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ పెరిటోనియల్ డయాలసిస్ వాళ్లు ఇండియాలోనే అతి పెద్ద పెరిటోనియల్ డయాలసిస్ నిమ్స్ ఆసుపత్రిలోనే ఉందని రికగ్నైజ్ చేశారు. దాదాపు 80నుంచి 100 మందికి అక్కడ డయాలసిస్ చేస్తున్నారని సమాచారం ఉన్నది. అందుకు నేను వారిని అభినందిస్తున్నాను. ప్రభుత్వ ఆసుపత్రి అయినటువంటి నిమ్స్‌లోనే లాస్ట్ జూన్ వరకు 1000 కిడ్నీమార్పిడిలు చేశారని సమాచారం ఉన్నది. మన ప్రభుత్వాన్ని మన డాక్టర్లను మనం అభినందిచాల్సిన అవసరం ఉన్నది. జిల్లాలో 20 ఐ.సి.యు.లు పెడతామన్నారు. గతంలో, 200 నుంచి 300 బెడ్‌లు ఉన్న జిల్లా ఆసుపత్రుల్లో కూడా ఐ.సి.యు. ఉండేది కాదు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత, ప్రతి జిల్లా హెడ్ క్వాటర్‌లో 20 ఐ.సి.యు.లు ఏర్పాటు చేస్తామని చెప్పారు. చాలా సంతోషం. నా నియోజకవర్గమైన నారాయణపేటలో కూడా ఐ.సి.యు. శాంక్షన్ అయింది. దాన్ని ఎప్పటి వరకు పూర్తి చేసి ఆచరణలో పెడతారని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ చింతా ప్రభాకర్:–** అధ్యక్షా, ఈ రోజు ఆరోగ్య శాఖకు సంబంధించిన డయాలసిస్ మీద మాట్లాడం సంతోషకరం. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో 6 డయాలసిస్ సెంటర్లు మాత్రమే ఉండేవి. ఈ రోజు మరో 34 అదనంగా డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేసుకుంటున్నామని మంత్రిగారు చెప్పడం నిజంగా సంతోషకరం. గతంలో ఒక డయాలసిస్‌కు సంబంధించి హైదరాబాద్‌కు వెళ్లాలంటే చాలా ఖర్చు అయ్యేది. అది అందరికి తెలిసిన విషయమే. గౌరవ ముఖ్యమంత్రిగారు, ఆరోగ్య శాఖ మంత్రిగారు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైనటువంటి సేవలను అందించాలనే దృక్పథంతో ఈ రోజు డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రోజు ప్రభుత్వం డయాలసిస్‌ను పిపిపి మోడ్‌లో 34 సెంటర్లను అదనంగా ఏర్పాటు చేస్తున్నటువంటి సందర్భంగా, ఒక్క పేషెంట్‌కు ఆరోగ్య శ్రీ ద్వారా ప్రభుత్వం చెల్లిస్తున్నటువంటి నిధులెంత? డయాలసిస్‌లో సింగిల్ యుసేజ్ డిస్‌పోజల్‌కు సంబంధించి అదనంగా అయ్యేటువంటి ఖర్చు ఎంత? ఐ.సి.యు.ల ద్వారా మంచి సేవలను అందించాలనీ ఆలోచన చేస్తున్నటువంటి తీరును, గతంలో ఎందుకు వారు చేయలేకపోయారని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**డా.సి.లక్ష్మారెడ్డి:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు గణేష్ గుప్తా గారు, రాజేందర్ రెడ్డిగారు, చింతాప్రభాకర్‌గారు, డయాలసిస్ సెంటర్ల గురించి మాట్లాడారు. రాష్ట్రంలో మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి గారు ప్రభుత్వ ఆసుపత్రులను పూర్తిగా స్ట్రెంథెన్ చేయాలనీ, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది.

(కొంత మంది ఎమ్.ఐ.ఎమ్, టి.ఆర్.ఎస్, టి.డి.పి. పార్టీలకు చెందిన సభ్యుల నుంచి అంతరాయం)

**మిస్టర్ స్పీకర్:–** గౌరవ సభ్యులందరూ సహకరించాలి. అవసరమైతే లఘు చర్చలో మళ్లీ ఒక సారి ఈ అంశం గురించి మాట్లాడుదాము. మంత్రిగారు మీరు సమాధానం చెప్పండి.

جناب جعفر حسین (Janab Jaffer Hussain): اسپیکر صاحب! آپ کا بہت بہت شکریہ، آپ نے مجھے بہت اہم موضوع پر بات کرنے کا موقع دیا ہے۔ صاحب! میں آپ سے ایک بات کہنا چاہتا ہوں کہ جب سے تلنگانہ بنا، کبھی بھی اس سے پہلے کی کوئی گورنمنٹ نے یہ نہیں سوچا کہ آج لوگوں کو کڈنی کی پریشانی کتنی ہوگی۔ ایسے وقت تلنگانہ بننے کے بعد جب یہ گورنمنٹ سوچ کر ایریا ہاسپٹل کے اندر Dialysis Unit اور ICU قائم کر رہی ہے تو میں مبارک باد دیتا ہوں تلنگانہ حکومت کو، Minister for Medical and Health اور ان کی ٹیم کو۔ دیکھئے صاحب، سب سے پہلا سوال تو یہ ہے کہ آپ نے Dialysis Unit قائم کیا، جس کی آج کی تاریخ میں سب سے زیادہ ضرورت ہے۔ آج ہر پچاس آدمی میں ایک آدمی کو کڈنی کی پریشانی ہے۔ وہ لوگ بہت پریشان رہتے ہیں۔ تو ایسے وقت آپ نے یہ قائم کیا ہے، میں بہت بہت مبارک باد دیتا ہوں صاحب۔ اس میں آپ نے 40 Dialysis Centres اور 20 ICUs کو قائم کیا ہے صاحب۔ میری آپ کے ذریعہ حکومت سے خاص گزارش ہے۔ اکبرالدین اویسی صاحب کے چندرائن گٹہ Constituency میں بارکس ایریا ہاسپٹل ہے صاحب۔ اس میں بھی اگر آپ Dialysis Unit قائم کریں گے تو بڑی مہربانی ہوگی۔ اور دوسری چیز کوثر محی الدین صاحب کی جو کاروان Constituency ہے، جس میں گولکنڈہ ایریا ہاسپٹل ہے صاحب، اور ایک میری Constituency ہے صاحب جہاں ایریا ہاسپٹل نامپلی میں کافی development ہوا اور بہت سارے developments کئے جا رہے ہیں، اس میں آپ کو ایک Dialysis Unit قائم کرنا چاہئے، اور ایک بہادر پورہ میں پالم کے دواخانہ میں قائم کرنے کی ضرورت ہے۔ ان سب کے علاوہ میری آخر میں آپ کے ذریعہ منسٹر صاحب سے ایک گزارش ہے کہ Dialysis Unit کے ساتھ ساتھ ایک injection ہوتا ہے، جو ہر Dialysis patient کو خون کے لئے دینا پڑتا ہے، جس کا نام ایمفو ہوتا ہے یا ایپوٹین ہوتا ہے، وہ injection بھی اگر سپلائی کیا جائے تو مہربانی ہوگی۔

**శ్రీమతి కొండా సురేఖ (వరంగల్):–** అధ్యక్షా, ఈ అంశంపై నాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు. ఇది చాలా ముఖ్యమైన అంశం. నిరుపేదలు ప్రైవేటు ఆసుపత్రులకు పోయి లక్షల రూపాయలు ఖర్చు పెట్టి చేయించుకోలేనటువంటి ట్రీట్‌మెంట్ ఈ డయాలసిస్. గత ప్రభుత్వాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందించే వైద్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ రోజు మన ముఖ్యమంత్రిగారు విద్య, వైద్య రంగాలను ముందుకు నడిపిస్తూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి నిరుపేదలకు వైద్యాన్ని, విద్యను అందించారు. ముఖ్యంగా వరంగల్ జిల్లా వాసీగా, మహాత్మాగాంధీ మెమోరియల్ హాస్పిటల్ దశాబ్దాల కాలం నుంచి చుట్టు ప్రక్కల 5,6 జిల్లాల నిరుపేద ప్రజలకు వైద్యాన్ని అందిస్తున్నది. అందులో అన్ని రకాల వైద్య సదుపాయాలు ఉన్నప్పటికీ, డయాలసిస్ విషయంలో కొంత మంది ప్రజలు ఇబ్బందిపడుతున్నారని మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకొస్తున్నాను. డయాలసిస్ యూనిట్ అనేది మొదటి ఫ్లోర్‌లో ఉన్నది, అక్కడ లిఫ్ట్ సౌకర్యం లేకపోవడం వలన డయాలసిస్ రోగులు మొదటి ఫ్లోర్‌కు వెళ్లడానికి చాలా ఇబ్బందిపడి హాస్పిటల్‌కు రాక ప్రైవేటు ఆసుపత్రులకు వెళుతున్నారు. మంత్రిగారిని విజ్ఞప్తి చేసేదేమనగా, ఆ యొక్క ప్రెమిసెస్‌లోనే సపరేట్‌గా డయాలసిస్ యూనిట్ కోసం ఒక బిల్డింగ్ మంజూరు చేస్తూ అన్ని సౌకర్యాలను, అందులో కల్పిస్తూ ఇప్పుడున్న దాని కంటే ఎక్కువ మందికి ట్రీట్‌మెంట్ అందించే విధంగా వారు చర్యలు తీసుకొని దానికి సంబంధించినటువంటి సిబ్బందిని రిక్రూట్ చేయాలని కోరుతున్నాను. ఈ లోపు కలెక్టర్‌గారు వారి యొక్క అధికారులకు ఆదేశించి ప్రత్యేకంగా ఆ రోగులను స్ట్రెచ్చర్ మీద కానీ, వీల్ ఛైర్స్ మీద కానీ వచ్చిన రోగులకు ఇబ్బంది కాకుండా డయాలసిస్ యూనిట్‌కు తీసుకొని పోయి ట్రీట్‌మెంట్ ఇచ్చే విధంగా సహకరించాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**డా.సి.లక్ష్మారెడ్డి:–** అధ్యక్షా, రాష్ట్రంలో ఇప్పటికి 40 డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. గతంలో కేవలం 6 డయాలసిస్ సెంటర్లు మాత్రమే ఉండేవి. సుదీర్ఘ ప్రాంతాల నుంచి హైదరాబాద్, వరంగల్ ప్రాంతాలకు వచ్చి డయాలసిస్ చేయించుకోవాలంటే రోగులు చాలా ఇబ్బంది పడే వారు. ఒక డయాలసిస్ రోగి వారానికి 3సార్లు డయాలసిస్ చేసుకునే పరిస్థితి ఏర్పడుతున్నది. వాళ్లు దూర ప్రాంతాల నుంచి సుమారు వంద కిలోమీటర్లు రోగితోపాటు, వాళ్ల వెంట ఒక వ్యక్తి రావడం, వాళ్లు బస్సుల్లో కానీ, వాహనాల్లో కానీ రావడం వల్ల వాళ్లు ఆర్థికంగా కూడా చాలా ఇబ్బందిపడుతున్నారు. అంతదూరం నుంచి వచ్చి చికిత్స చేయించుకొని పోవడానికి వారికి వారం రోజులు పడుతుంది. దాన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రిగారు పెద్ద మనసుతో రాష్ట్రంలో ఎక్కడిక్కడ అన్ని ప్రాంతాల్లో డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయం చేయడం జరిగింది. 40 సెంటర్లను శాంక్షన్ చేయడం జరిగింది. ఇది వరకే 5 సెంటర్లను మొదలు పెట్టుకున్నాము.

**11.00 ఉ.** అధ్యక్షా, చాలా మంది సభ్యులు వారి ప్రాంతాలలో డయాలసిస్ సెంటర్స్ కావాలని అడిగారు. మేము ఒక నిర్ణయం తీసుకుంటాము. ఎక్కడైతే పేషెంట్స్ ఎక్కువగా ఉంటారో అక్కడ ఈ సెంటర్లను ఏర్పాటు చేస్తాము. నేను గౌరవ సభ్యులను రిక్వెస్ట్ చేస్తున్నాను. తప్పకుండా సర్వే చేయించి ఈ నలభై సెంటర్లు స్టార్ట్ అయిన తరువాత పేషెంట్స్ రోల్ చూసుకొని అవసరమున్న చోట్ల ఈ సెంటర్లను ఏర్పాటు చేస్తాము. డయాలసిస్ యూనిట్లను అధునాతన ఎక్విప్‌మెంట్‌తో ఏర్పాటు చేయడం జరిగింది. క్వాలిటీ డయాలసిస్‌ను అందిస్తున్నాము. భారతదేశంలో మొట్టమొదటి సారి గవర్నమెంట్ సెక్టార్‌లో సింగిల్ యూజ్ ఫిల్టర్స్ వాడటం జరుగుతోంది. ఇంతకు ముందు అలా ఉండేది కాదు. అందువల్ల పేషెంట్స్‌కి ఇన్ఫెక్షన్స్ వచ్చేవి. సిద్ధిపేట, సిరిసిల్ల, మలక్‌పేట్, సంగారెడ్డి, వనస్థలీపురంలో ఈ మధ్య స్టార్ట్ చేయడం జరిగింది. డయాలసిస్ చేయించుకున్న పేషెంట్స్ చాలా ఆనందంగా ఉన్నారు. గతానికి, ఇప్పటికీ చాలా తేడా ఉందని వారు భావిస్తున్నారు. భారతదేశంలోనే ఇది ఫస్ట్ టైమ్ అధ్యక్షా. జాఫ్రీ గారు అడిగారు. బార్కాస్, నల్గొండ ఎక్స్ రోడ్స్, నారాయణ్‌పేట ఏరియా ఆసుపత్రులను తప్పకుండా పరిశీలించి అక్కడ కూడా ఈ సెంటర్లను ఏర్పాటు చేస్తాము. నేను గౌరవ సభ్యులను ఒక్కటే రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ నలభై సెంటర్లు ఏర్పాటు చేసిన తరువాత అవసరమున్న ప్రతి చోట కూడా డయాలసిస్ సెంటర్స్ తప్పక ఏర్పాటు చేస్తాము. డయాలసిస్

చేయడం గొప్పతనం కాదు. ఆ పరిస్థితి ఎందుకు వస్తుందో గౌరవ సభ్యులు అర్థం చేసుకొని పేషెంట్స్‌కి అవగాహన కల్పించాలి. కిడ్నీ ఫెయిల్యూర్ అవ్వకుండా ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలో ప్రజలకు చెప్పాలి. గతంలో ప్రభుత్వ ఆసుపత్రులలో ఐసీయులు లేకపోవడం దురదృష్టకరం. కరీంనగర్ వెళ్లినప్పుడు అక్కడి ఆసుపత్రిలో ఐసీయు లేదని చెప్పారు. కరీంనగర్ ఆసుపత్రిలో ఐసీయు లేకపోవడం దురదృష్టకరమని ముఖ్యమంత్రి గారు ఆలోచించి రాష్ట్రం మొత్తంగా 20 ఐసీయూలను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే చాలా సెంటర్లు స్టార్ట్ అయ్యాయి. మిగతా ప్రాంతాలలో తొందరలోనే స్టార్ట్ చేస్తాము. పేట్లబురుజు, నీలోఫర్, గాంధీ, సుల్తాన్ బజార్ ఆసుపత్రులలో మెటర్నల్ ఐసీయూలు గతంలో లేవు. ఇప్పుడు ఏర్పాటు చేశాము. ఫస్ట్ టైమ్ గవర్నమెంట్ సెక్టార్‌లో 65 బెడెడ్ ఐసీయూని ఏర్పాటు చేయడం జరిగింది. పేద వారు ఈ ఆసుపత్రులకు ఎక్కువగా వస్తుంటారు. 20 ఐసీయూలలో మంచి సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఎమర్జెన్సీ సర్వీసులను పేద ప్రజలకు అందించడం జరుగుతోంది. రోగాలు వచ్చిన తరువాత ట్రీట్‌మెంట్ చేయడం కన్నా ముందుగా డయాగ్నైజ్ చేసి ట్రీట్‌మెంట్ చేస్తే డిసీజ్ క్యూర్ అవ్వడానికి ఆస్కారముంటుంది. పీహెచ్‌సీలు, ఏరియా ఆసుపత్రులు, డిస్ట్రిక్ట్ ఆసుపత్రులలో, టీచింగ్ ఆసుపత్రులలో, diagnose services ను ఇంప్రూవ్ చేస్తున్నాము. చాలా ఆసుపత్రులలో సి.టి, ఎంఆర్ఐ స్కానింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నాము. చాలా ప్రభుత్వ ఆసుపత్రులలో diagnosis servicesకి సంబంధించి మంచి ఎక్విప్‌మెంట్ ఇచ్చాము. గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులలో కొంత ఎక్విప్‌మెంట్‌ని అందించాము. బ్లడ్ టెస్టులు కూడా నిర్వహించడం జరుగుతోంది. ప్రజలకు మంచి సర్వీసులను అందించడం జరుగుతోంది. రొటీన్ ట్రీట్‌మెంట్ కాకుండా, హై ఎండ్ ట్రీట్‌మెంట్‌ను పేద ప్రజలకు అందించడానికి ఎన్నో రకాల చర్యలు తీసుకుంటున్నాము. ఎక్కడైతే ఎక్స్‌ట్రా సెంటర్స్ అవసరమున్నాయో అక్కడ వాటిని అరేంజ్ చేస్తాము.

## హైదరాబాదులో పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్

* ప్రశ్న నెం. 25(2942)

**సర్వశ్రీ జి. సాయన్న (సికింద్రాబాద్ కంటోన్మెంట్), తీగల కృష్ణారెడ్డి (మహేశ్వరం), మాధవరం కృష్ణారావు (కూకట్‌పల్లి):–** గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిని పరిరక్షించడానికి పోలీసు వ్యవస్థను ఆధునీకరించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తున్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఈ ఉద్దేశానికై చేపట్టిన కార్యక్రమాలు, అందుకు ఖర్చు చేస్తున్న నిధుల వివరాలు ఏమిటి;

ఇ) హైదరాబాదులో నిర్మిస్తున్న అల్ట్రా మోడ్రన్ పోలీసు కమాండెంట్ కంట్రోల్ సెంటర్ పనులు ఏ దశలో ఉన్నాయి;

ఈ) సదరు పనులను ఎప్పటిలోగా పూర్తిచేయడ మవుతుంది?

**హోం శాఖ మంత్రి (శ్రీ నాయని నర్సింహారెడ్డి ):** అ) అవునండీ.

ఆ) పోలీసు శాఖను ఆధునీకరించి పటిష్టపరచడానికి ప్రభుత్వం అనేక చర్యలను తీసుకుంది. కొన్ని కార్యక్రమాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

ప్రగతి పద్దు క్రింద అవసరమైన బడ్జెటు కేటాయింపు మొబిలిటీ, విజిబిలిటీ మెరుగుదల కోసం అవసరమైన సాంకేతికతలతో కొత్త వాహనాలను సేకరించడం.

హైదరాబాదులో నగర వ్యాప్త సీసీటీవి విధానం ప్రాజెక్టు అమలు.

హైదరాబాదులో సమీకృత ట్రాఫిక్ నిర్వహణ విధానాన్ని అమలుపరచడం.

ట్రాఫిక్ అమలుకు నగదు రహిత విధానం, పారదర్శకత నిమిత్తం ఫ్రంట్‌లైన్ ఆఫీసర్లకు బాడీ వార్న్ కెమేరాలు, ట్రాఫిక్‌ను నియంత్రించడానికి ట్రాఫిక్ పోలీసులు దృష్టిని సారించడం. ప్రయాణీకుల భద్రత, రక్షణ నిమితం రద్దీలేని సమయాలలో అమలును నిర్వహించడం.

షీటీమ్స్‌ను ఏర్పాటు చేయడం, మహిళల భద్రత, రక్షణ నిమిత్తం షీ భరోసా కేంద్రాలు.

పాస్‌పోర్ట్‌లను సరిచూచి సత్వరమే పరిష్కరించడం, దరఖాస్తుదారులకు ఫీడ్ బ్యాక్ సర్వీసులు కోసం సాంకేతికతను వినియోగించుకోవడం.

హైదరాబాదులో పౌర సంతృప్తి ఫీడ్ బ్యాక్ సర్వీసుల కోసం స్వతంత్ర మూడవ వ్యక్తి ఏజెన్సీ నిర్వహించే కాల్‌సెంటర్‌ను ఏర్పాటు చేయడం.

పోలీసు స్టేషన్లను ఆధునీకరించడం, కొత్త పోలీసు స్టేషన్లను పౌర స్నేహపూరిత వాతావరణంతో నిర్మించడం.

హైదరాబాదులో ప్రపంచ స్థాయి కేంద్రీకృత కమాండ్, కంట్రోల్ కేంద్రాన్ని నిర్మించడం.

ప్రజల స్నేహపూరిత పోలీసింగు, త్వరిత ప్రతిస్పందన కోసం అనేక ఇతర సాంకేతికతలను ప్రారంభించడం.

రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ భద్రమైన, రక్షణాత్మక వాతావరణాన్ని ఏర్పాటు చేయడానికి ప్రారంభ చర్యలన్నింటినీ చేపట్టడం.

ఇ) ప్రస్తుతం, కమాండ్ కంట్రోల్ కేంద్రం కట్టడపు పని 10 వ, 6 వ, 3 వ గ్రౌండ్ ఫ్లోర్ వద్ద నాలుగు టవర్లలో జరుగుతున్నాయి. ఆడిటోరియం, లోయర్ బేస్‌మెంట్ త్రవ్వకం

పని, అప్పర్ బేస్‌మెంట్ రూఫ్‌స్లాబ్, డేటా సెంటర్ ఫౌండేషన్లు కొనసాగుతున్నాయి.

ఈ ) సదరు పనులను 2018, డిసెంబర్ 31 నాటికి పూర్తి అవుతాయని ఆశించడమయింది.

**శ్రీ జి. సాయన్న:–** అధ్యక్షా, పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను బంజారాహిల్స్ రోడ్ నెం. 12 లో 2015 లో ప్రారంభించడానికి ముఖ్యమంత్రి, మంత్రిగారు గారు భూమిపూజ చేశారు. ముఖ్యంగా పోలీసు రవాణ వ్యవస్థకు సంబంధించి గతంలో, వెహికిల్‌ను నలుగురు తోస్తే గాని స్టార్ట్ అయ్యేది కాదు. ముఖ్యమంత్రి గారు వచ్చిన తరువాత వాటి ప్లేస్‌లో మంచి ఇన్నోవ వెహికిల్స్‌ని ఇచ్చారు. దానికి హోంమినిస్టర్ గారు కూడా చొరవ తీసుకున్నారు. ఎక్కడ చూసినా సీసీ కెమేరాలు పెడుతున్నారు. పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించి రెండు సంవత్సరాలయ్యింది. భూమి పూజ చేసినప్పటికీ ఎందుకు ఆలస్యమయ్యింది? ఇప్పటివరకూ పనులు స్టార్ట్ కాలేదు.

**11.10 ఉ.** అదే విధంగా అమెరికా, సింగపూర్‌లో ఉండే కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ మాదిరిగానే మనం నిర్మించబోయే కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ కూడా అంత ఉపయోగపడుతుందా? 31 జిల్లాలలో జరుగుతున్న అన్ని కార్యక్రమాలను పర్యవేక్షించడానికి ఈ సెంటర్ ఎంతవరకు ఉపయోగపడుతుంది? దీని నిర్మాణానికి అయ్యే ఖర్చు ఎంత? ఎన్ని అంతస్తులలతో నిర్మిస్తున్నారు? అదే విధంగా ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు నదులల్లో వాగులలో కొట్టుకొనిపోయే వ్యక్తులను కాపాడే రక్షణ వ్యవస్థ అంటే హెలిక్యాప్టర్లను కొనుగోలు చేయడానికి పోలీసు శాఖ ముందుచూపుతో ఉన్నదా? దొంగతనాలు, సంఘ విద్రోహశక్తులు పారిపోతుంటే విదేశాలలో అయితే పది, పదిహేను నిమిషాలలో పట్టేస్తారు. మన దగ్గర కూడా అలాంటి వ్యవస్థ వస్తుందా? పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసిన తరువాత రాష్ట్రంలోని 31 జిల్లాలలో అన్ని ప్రదేశాలు కనబడుతుంటాయి. కాబట్టి సంఘటన జరిగిన వెంటనే కేవలం పది, పదిహేను నిమిషాలలో హెలిక్యాప్టర్ ద్వారా ఛేదించే వ్యవస్థను తయారు చేస్తున్నారా అని మీద్వారా హోంశాఖామాత్యులను అడుగుతున్నాను.

**శ్రీ తీగల కృష్ణారెడ్డి:-** అధ్యక్షా, హైదరాబాదులో పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం. గతంలో పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఉన్న శాంతి భద్రతల దృష్ట్యా ప్రజల మాన, ప్రాణాలను సంరక్షించడానికి మనకున్నటువంటి 31 జిల్లాలలో ప్రత్యేకంగా రంగారెడ్డి జిల్లాలో కూడా పోలీస్ కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలి. ఎందుకంటే రంగారెడ్డి మరియు హైదరాబాదు జిల్లా విస్తీర్ణం పెరిగి శాంతిభద్రతల దృష్ట్యా అక్కడ కూడా పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని నేను హోంశాఖామాత్యులను కోరుతున్నాను. ఒక కమాండ్ కంట్రోల్ ఏర్పాటుకు ఎంత ఖర్చు అవుతుంది? ఎన్ని రోజులలో పూర్తి చేస్తారనేది తెలియజేయాలి. హైదరాబాదులో నిర్మిస్తున్న పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులు నత్తనడకన నడుస్తున్నాయని ప్రజలు అనుకుంటున్నారు. అది నేను కూడా చూశాను. అతి త్వరలోనే పోలీస్ కమాండ్ కంట్రోల్ రూంను ప్రారంభించి రంగారెడ్డి జిల్లాలో కూడా మరొకటి ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

**శ్రీ మాధవరం కృష్ణారావు:-** అధ్యక్షా, హైదరాబాదు నగరంలో భారీఎత్తున సిసి కెమెరాలను ఏర్పాటు చేసినందుకు మన ముఖ్యమంత్రి గారికి, హోం శాఖా మంత్రి గారికి మరియు పోలీసు శాఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే హైదరాబాదు నగరంలో లక్ష సి.సి కెమెరాలను ఏర్పాటు చేసిన తరువాత దొంగతనాల్లు, దోపిడీలు, యాక్సిడెంట్లు చేసిన వారిని వెంటనే పోలీసు యంత్రాంగం పట్టుకోగల్గుతున్నది. హైదరాబాదు నగరంలో ఉన్న స్లమ్స్‌లో ఇంకా సి.సి కెమెరాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. హైదరాబాదు నగరంలో ఉన్న స్లమ్స్‌లో ఇప్పటికీ దొంగతనాలు జరుగుతున్నాయి కాబట్టి ఆ ఏరియాలలో కూడా సి.సి కెమెరాలను ఏర్పాటు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ నాయిని నర్సింహారెడ్డి:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు సాయన్న గారు పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ నిర్మాణం చేపట్టి రెండు సంవత్సరాలు అయిందని అన్నారు కానీ ఇది టెండర్ ప్రాసెస్ పూర్తి చేసిన తరువాత పది నెలల్లోనే పనులు చాలా చురుకుగా జరుగుతున్నాయి. కానీ ప్రస్తుత మిషన్ భగీరథ ద్వారా చేపడుతున్న పనులు లేదంటే ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు మిగిలిన అన్ని శాఖలకు ఒకే దగ్గరి నుంచి సమాచారమిచ్చి ఆస్తి నష్టాలను తగ్గించే అవకాశం ఈ కమాండ్ అండ్ కంట్రోల్ రూం ద్వారా ఉంటుంది.

అదే విధంగా తీగల కృష్ణారెడ్డి గారు రంగారెడ్డి జిల్లాలో ఒక కమాండ్ అండ్ కంట్రోల్ రూంను ఏర్పాటు చేయమని అడిగారు. తప్పనిసరిగా ఏర్పాటు చేస్తాము. మిగిలిన అన్ని జిల్లాలలో కూడా రూరల్ ప్రాంతంలో 4 కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లను స్థాపించి వాటిని మెయిన్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను నాలుగు కంప్యూటర్లతో అనుసంధానం చేస్తున్నాము. పోలీస్ శాఖ ఆధునీకరణ గురించి మరియు కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ గురించి ఇంకా వివరాలు అడిగారు. అభివృద్ధికి, శాంతిభద్రతలకు విడదీయలేని అనుబంధం ఉన్నది. శాంతిభద్రతలు బాగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుంది. మరీ ముఖ్యంగా పోలీసు సేవలు ప్రజలకు అత్యంత అందుబాటులో ఉండాలి. రాష్ట్రాన్ని సాధించుకొని ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హోంశాఖ పరిధిలో అనేక శాఖలు ముమ్మరంగా పోలీస్ శాఖను పటిష్టం చేయడానికి, ఆధునీకరించడానికి అనేక రకాల చర్యలు మొదలు పెట్టాం. గౌరవ ముఖ్యమంత్రి గారు దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర పోలీస్

వ్యవస్థను ఆధునీకరించేందుకు కొన్ని వందల కోట్ల రూపాయలు ఇప్పటికే మంజూరు చేశారు. ఈ సంవత్సరం ప్రగతి పద్దు కింద పోలీస్ శాఖకు సుమారు రూ.1000 కోట్లు కేటాయించడం జరిగింది. అవసరమైనచోట నూతన పోలీస్ స్టేషన్ భవనాలను నిర్మింపజేస్తున్నాము. పాతవాటిని అభివృద్ధి పరచి రీసర్చ్ సెంటర్లను ఏర్పాటు చేసుకోవడానికి ప్రజల సౌకర్యార్థం పోలీస్ స్టేషన్లు పూర్తిగా భద్రతతో ఏర్పాటు చేస్తున్నాము. ప్రతి పోలీస్ స్టేషన్‌కు నిర్వహణ ఖర్చు కింద భారతదేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని విధంగా నెలవారీ ఖర్చు కింద ప్రతి సిటీ పోలీస్ స్టేషన్‌కు రూ.75వేలు, అర్బన్ పోలీస్ స్టేషన్‌కు రూ.50వేలు, రూరల్ పోలీస్ స్టేషన్‌కు రూ.25వేలు ఇస్తున్నాము. ఈ విధంగా కేవలం మన రాష్ట్రంలోనే పోలీస్ స్టేషన్ల మెయింటెనెన్స్ కొరకు మరియు కరప్షన్‌ను కర్బ్ చేయడం కోసం ఈ నిధులు కేటాయించడం జరుగుతున్నది.

అదే విధంగా ట్రాఫిక్ పోలీసులు విధ నిర్వహణలో వివిధ రకాల వ్యాధులకు గురవుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకొని రిస్క్ సొల్యూషన్ కోసం 30 శాతం జీతాలలో పెంపుదల చేయడం జరిగింది. సంఘ విద్రోహ శక్తుల విషయంలో రాజీ పడకుండా శాంతిభద్రతలు కాపాడటానికి, నేరాల అదుపునకు అనేక చర్యలు చేపట్టాం. సామాజిక రుగ్మతులైన గ్యాంబ్లింగ్, మత్తు పదార్థాల సర్ఫరాపై ఉక్కుపాదం మోపాము. ఆహార పదార్థాలు కల్తీచేసే వారిపై కరడుగట్టిన అనేక మంది నేరస్తులను పి.డి యాక్టు కింద బంధించడం జరిగింది. కొత్తగా వరంగల్, కరీంనగర్, నిజాంబాద్, సిద్ధిపేట, రామగుండం, ఖమ్మం పోలీస్ కమీషనరేట్లను కూడా ఏర్పాటు చేశాము. ఈ కార్యక్రమాల ముఖ్యోద్దేశం నేరాలను తగ్గించడం, నేరం చేసినవారు తప్పకుండా పట్టుబడతారనే సందేశమివ్వడం, శాంతిభద్రతలు కాపాడటమే కాకుండా పారదర్శకంగా జవాబుదారీతనాన్ని పెంపొందించడం. భద్రతా, రక్షణపరంగా మరీ ముఖ్యంగా మహిళల భద్రతపరంగా హైదరాబాదు నగరం దేశంలోనే మొట్టమొదట్లో ఉన్నదని అనేక సర్వేలు ఈ విషయాన్ని పేర్కొన్నాయి. భారతదేశంలో మహిళల భద్రతకు సంబంధించి ప్రత్యేకంగా ఏదైనా ఉన్నదంటే అది కేవలం హైదరాబాదు నగరమని వివిధ సర్వేలలో వచ్చింది.

మన రాష్ట్రపోలీసులు అవలంభిస్తున్న అనేక కార్యక్రమాలు వివిధ రాష్ట్రాలు అవలంబస్తున్నాయి. షీటీంల నిర్వహణ గురించి తెలుసుకోవడానికి వివిధ రాష్ట్రాల నుంచి మన రాష్ట్రానికి వచ్చి తెలుసుకొని వారి వారి రాష్ట్రాలలో కూడా షీ టీంలను ఏర్పాటు చేసుకుంటున్నారు. మన రాష్ట్ర పోలీసులు అవలంభిస్తున్న అనేక కార్యక్రమాల గురించి కేంద్ర హోంశాఖా మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మన రాష్ట్ర పోలీసులను వివిధ సందర్భాలలో అభినందించారు. రాజ్‌నాథ్‌సింగ్ గారు గ్రేహౌండ్స్‌కు వచ్చి అక్కడ అందిస్తున్న శిక్షణా విధానాన్ని చూసిన తరువాత హైదరాబాదు పోలీసు భారతదేశంలోనే నంబర్ వన్ అని ఆయన గర్వంగా సర్టిఫికేట్ ఇవ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను.

**11.20 ఉ.** ఇటువంటి అధునాతన కమాండ్ కంట్రోల్ సెంటర్‌లు ప్రపంచంలో న్యూయార్క్, చికాగో, లండన్‌లలో ఉన్నాయి. భారతదేశంలోని హైదరాబాదులో తప్ప కమాండ్ కంట్రోల్ సెంటర్ మరెక్కడా లేవు. ఇది ఇక్కడ ఏర్పాటు చేయడం చాలా గర్వకారణం. 350 కోట్ల రూపాయల అంచనాతో అత్యంత అధునాతన కమాండ్ కంట్రోల్ సెంటర్‌ని బంజారాహిల్స్‌లో నిర్మిస్తున్నాము. ఇంటిగ్రేటెడ్ పోలీసు కమాండ్ మరియు కంట్రోల్ సెంటర్ కార్యాలయం భారతదేశ పోలీసు వ్యవస్థలోనే ఒక అపూర్వ ఘట్టం. దీనిలో ఒక టవర్ 24 అంతస్థులు, మరో టవర్ 18 అంతస్థులు ఉంటాయి. పోలీసు మ్యూజియం రూఫ్‌పై హెలికాప్టర్ సదుపాయం కూడా ఏర్పాటు చేయడం జరిగింది. క్రిమినల్ ఇంటిగ్రేటెడ్ డాటాబేస్, ఇంటిగ్రేటెడ్ ఇంటిలిజెన్సి వ్యవస్థని అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ కమాండ్ కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేశాము. కమాండెంట్ కంట్రోల్ వచ్చిన తరువాత తెలంగాణలో ఏ మూలన ఏమి జరిగిన కేవలం ఒక్క నిమిషంలో హెదరాబాదుకు సమాచారం వచ్చే విధంగా దీనిని ఏర్పాటు చేయడం జరిగింది. సుమారు 1000 మందికి సరిపోయే ఆడిటోరియమ్‌ని ఇందులో ఏర్పాటు చేయడం జరిగింది.

**మిస్టర్ స్పీకర్:**–మంత్రి గారూ,చాలా షార్ట్‌గాలిప్లై చేయండి.

**శ్రీ నాయిని నరసింహారెడ్డిః–** ప్రపంచ స్థాయి సాంకేతికతను కలిగి ఉంటూ హైదరాబాదు దిగ్గజ నగరానికి మైలు రాయిగా ఉంటుంది. అన్ని జిల్లాల పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లు దీనికి అనుసంధానం చేయబడుతాయి. పోలీసు శాఖకే కాకుండా మిగతా అన్ని శాఖలకు సహాయకారిగా ఉంటుంది.

(బెల్)

( ట్రెజరీ బెంచి నుంచి బల్లలు చరిచారు)

**శ్రీ నాయిని నరసింహారెడ్డిః–** సిసి టివిల వ్యవస్థను అనుసంధానం చేస్తు ఈ కమాండెంట్ కంట్రోల్ వ్యవస్థ ఉంటుంది. ముఖ్యమంత్రి గారి ఆలోచనకు, ఆయన చేసిన ఈ కార్యక్రమానికి ఆయనను అభినందించాలి. నిధులు ఇచ్చి ఈ శాఖను ఆధునీకరించారు. పెట్రోలింగ్ వెహికిల్స్ పై జిమ్‌జిమ్ అని మెరిసే లైట్స్‌ని చూస్తే దొంగలు, రౌడీలు బయపడుతున్నారు.

**మిస్టర్ స్పీకర్:**–మంత్రి గారూ, చాలా సంతృప్తికరమైన సమాధానం ఇచ్చారు.

**శ్రీ నాయిని నరసింహారెడ్డిః–** తెలంగాణలో దొంగతనం చేయాలంటే భయపడుతున్నారు. చాలా అధునాతనమైన సిస్టమ్‌ని తీసుకువచ్చాము, ఇది పోలీసు శాఖకే గర్వకారణం.

## సంచార పశు వైద్యశాలలు

* ప్రశ్న నెం.26(2795)

**సర్వశ్రీ ఆరూరి రమేష్(వర్థన్నపేట), గోవర్థన్ బాజిరెడ్డి (నిజామాబాద్), కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి (మునుగోడు):–** గౌరవనీయులైన పశుసంవర్ధక శాఖమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో పెరిగిన వెటర్నరీ అవసరాలకు అనుగుణంగా మొబైల్ పశుగణ యూనిట్లను ప్రభుత్వం ప్రారంభించిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) ఏదేని ఇతర రాష్ట్రాల్లో సదరు సర్వీసులు లభ్యంగా ఉన్నాయా, అయితే, ఆ వివరాలేమిటి?

**పశుసంవర్ధక శాఖ మంత్రి ( శ్రీ తలసాని శ్రీనివాస్ యాద్) :–** అ) అవునండీ.

ఆ) హైదరాబాదులోని పీపుల్స్ ప్లాజాలో గౌరవ ముఖ్యమంత్రి ద్వారా 15–9–2017 తేదీన 100 మొబైల్ వెటర్నరీ క్లినిక్స్ ( ప్రతి గ్రామీణ అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఎంవిసి) ను ప్రారంభించడమయింది. అవసరమైన పశుగణానికి ఉచితంగా ఈ మొబైల్ వెటర్నరీ క్లినిక్స్ ఇంటి ముంగిట సేవలను విస్తరించడమయింది. ఉదయం 8 నుండి సాయంత్రం 5 వరకు 1962 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా రైతులు సేవలు పొందవచ్చును.

ఇ) లభ్యంగా ఉన్న సమాచారం ప్రకారం, గుజరాత్‌లో వీధి జంతువుల కోసం 11 వాహనాలతో ఇటీవలే అట్టి సేవలు ప్రారంభించడమయింది. తమిళనాడులో 10 వాహనాలతో అట్టి పథకాన్ని ప్రారంభించడమయింది.

**శ్రీ ఆరూరి రమేష్:–** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి కేసీఆర్ గారు రాష్ట్రంలో వ్యవసాయంపై జీవనం సాగించేవారికి, దాని అనుసంధానంగా పశుసంపద పెరగాలని, ఈ రాష్ట్రంలోని బడుగుబలహీన వర్గాలు పశుసంపదతో ఎదగాలని గొప్ప సంకల్పంతో యాదవులకు గొర్రెలు, మహిళలకు బర్రెలు ఇతరత్రా సౌకర్యాలు కల్పించడంతోబాటుగా వాటి ఆరోగ్యాన్ని చూసుకునేందుకు మొబైల్ వాహనాల సర్వీసులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విధానం దేశంలో ఎక్కడైనా ఉందా, గతంలో సమైక్య రాష్ట్రంలో ఇలాంటి సేవలు ఉన్నాయా, ఇప్పటివరకు ఉన్న వెటర్నరి ఆసుపత్రులను ఆధునీకరించి సౌకర్యాలను పెంచితే రైతులకు మరిన్ని సేవలు అందుబాటులో ఉంటాయి. మొబైల్ సర్వీసుల ద్వారా బ్రహ్మాండమైన సేవలు అందుతున్నాయని నియోజకవర్గాల్లో తిరుగుతున్నప్పుడు మాకు సమాచారం ఉంది. కానీ ప్రస్తుతం నియోజకవర్గానికి ఒక్కటే సంచార పశు వైద్య వాహనం ఇస్తున్నందున వీటిని మండలాల వారిగా ప్రవేశ పెడుతారా అనే విషయాలను తెలియజేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ గోవర్ధన్ బాజిరెడ్డి:–** 1096 కోట్ల రూపాయల ఖర్చుతో 87,721 మంది లబ్ధిదారులకు 18 లక్షల 42 వేల 141 గొర్రెలు సప్లై చేయడం జరిగింది. 1962 నెంబర్ గల 100 అంబులెన్స్‌లను కూడా ముఖ్యమంత్రి గారు ఏర్పాటు చేయడం జరిగింది. అంబులెన్స్ ద్వారా నేటి వరకు ఎన్ని కేసులు అటెండె అయ్యారు. గతంలో ఏర్పాటు చేసిన వెటర్నరి ఆసుపత్రులు, లైవ్‌స్టాక్ యూనిట్‌లు శిథిలావస్థలో ఉన్నాయి, డాక్టర్లు కూడా అందుబాటులో లేరు, మెడిసిన్స్ కూడా లేనందున వాటిని పునరుద్ధరించే కార్యక్రమం ఏదైనా ఉందా? గొర్రెలు పొందిన లబ్ధిదారులు వృత్తిలోనే కాకుండా వ్యాపార లావాదేవీల్లో యాక్టివ్‌గా ఉంచడానికి వారికేమైనా ట్రైనింగ్ కార్యక్రమాలు ఏమైనా ఏర్పాటుచేస్తున్నారనే విషయాలు తెలియజేయాలని కోరుతున్నాను.

**మిస్టర్ స్పీకర్:–** ప్రభాకర్ రెడ్డి గారు సమయం లేదు, సూటిగా ప్రశ్న అడగండి, టూ మోర్ మినట్స్.

**శ్రీ కె. ప్రభాకర్ రెడ్డి:–** అధ్యక్షా, గత ప్రభుత్వాలు ప్రజలు, ప్రజల ఆరోగ్యం గురించి ఏనాడు ఆలోచించలేదు. కానీ, కేసీఆర్ గారు గొప్ప మనసున్న మహానుభావుడిగా ప్రజల ఆరోగ్యం గురించి ఏరకమైన చర్యలు తీసుకుంటున్నారో ఈ మూగ జీవుల గురించి అదే పద్ధతిలో చర్యలు తీసుకుంటున్నందుకు అభినందనలు. ప్రతి కుటుంబం వ్యవసాయానికి అనుసంధానంగా బర్రెలు కానీ, గొర్రెలు కానీ, మేకలు పెంచుకొని పాడిని ఉత్పత్తి చేస్తారు. గతంలో ఏరోజు కూడా వాటి గురించి ఆలోచించలేదు. గతంలో ఆ ఆసుపత్రులు గ్రామాల్లో ఎక్కడో ఒక్కచోట ఉండేవి. అక్కడ డాక్టర్లు, కంపౌండర్‌లు ఉండేవారు కాదు. ఇప్పటివరకు మనం ఎన్ని సంచార వైద్య వాహనాలను ప్రవేశపెట్టాము. మారుమూల లంబాడీ, గోండ్ తండాలకు కూడా ఆ సేవలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మన రాష్ట్రంలోనే ఇంత గొప్పగా ప్రవేశ పెట్టామా, ఇతర రాష్ట్రాల్లో కూడా ప్రవేశపెడితే వాటి పూర్తి వివరాలు తెలియజేయాలని మంత్రి గారిని కోరుతున్నాను.

11.30 ఉ.

**శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు మిత్రులు రమేష్ గారు, పెద్దలు బాజిరెడ్డి గోవర్ధన్ గారు, ప్రభాకర్ రెడ్డి గారు అడిగిన అంశాలకు సంబంధించి భారత దేశంలో ఇప్పటి వరకూ ఏ రాష్ట్రంలోనూ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టలేదు. మొట్టమొదటి సారి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టబడింది. మన తెలంగాణ రాష్ట్రంలో గొర్రెలే కాకుండా అనేకమైన జీవాలు ఉన్నాయి కాబట్టి, వాటికి బెటర్ సర్వీసెస్ ఇవ్వాలనే సంకల్పంతో మంచి సౌకర్యాలతో కూడిన వంద మొబైల్ వెహికల్స్‌ను తీసుకురావడం జరిగింది. అంతే కాకుండా, సంతానోత్పత్తికి కావాల్సిన మందులను అందించడంతోబాటు 24 X 7 రౌండ్ ది క్లాక్ "1962" ఫోన్ నెంబరు పని చేస్తుంది. ఈ నెంబరుకు ఫోన్ చేసిన అరగంట లోపలే ఆ ప్రాంతానికి చేరుకుని సర్వీసెస్ అందించడం జరుగుతున్నాయి. ఇప్పటికే 25వేలకు పైగా కేసులను అటెండ్ అవడమే కాకుండా రాష్ట్రంలో ఉన్న 21017 ఆసుపత్రులకు ఈ మొబైల్ వెహికల్స్‌ను ఇంటిగ్రేట్ చేయాలనే ఒక కొత్త ఆలోచన ఉంది. రెండవది గతంలో డిలపిడేటెడ్ కండిషన్‌లో ఉన్న ఆసుపత్రుల జాబితాను కూడా తీసుకురమ్మని అధికారులకు చెప్పడం జరిగింది. 15 నుండి 20 రోజుల్లో సమాచారం వచ్చిన తరువాత గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి పశు వైద్యశాలలను కూడా మంచి సర్వీసెస్ ఇచ్చే

విధంగా తీర్చిదిద్దడం జరుగుతుంది. భారత దేశంలో మనుషులకే డాక్టర్లు లేరు. కానీ, తెలంగాణ రాష్ట్రంలో జీవాలకు ఇంటి దగ్గరకు వెళ్లి సర్వీసు అందించే గొప్ప సంకల్పాన్ని మన ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టారు. గౌరవ శాసన సభ్యులందరికీ రిక్వెస్ట్ చేస్తున్నాను. మీ గ్రామంలో గాని, మీ నియోజక వర్గంలో ఉన్న ఆసుపత్రుల పరిస్థితులను కూడా ప్రభుత్వానికి అందచేయండి. ప్రభుత్వం ఇంకా బెటర్ సర్వీసెస్ అందించడానికి పూర్తి స్థాయిలో శాయశక్తులా కృషి చేస్తుందని తెలియజేస్తున్నాను. సమైఖ్యాంధ్ర రాష్ట్రంలో గడచిన 25 సంవత్సరాలుగా డాక్టర్ల రిక్రూట్‌మెంట్ లేదు. కానీ, మనం ఇంత పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నాము కాబట్టి, రమారమీ డాక్టర్లు గాని, అసిస్టెంట్ సర్జన్లు గాని, సుమారు వెయ్యి పోస్టుల వరకూ భర్తీ చేస్తున్నాము. ఇప్పటికే మూడు వందల పోస్టులను భర్తీ చేయడం జరిగింది. ఐదు వందల పోస్టులను ఐదారు రోజుల్లో పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా భర్తీ చేయడం జరుగుతుంది. ఎటువంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో సర్వీసులు అందజేయడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధం–1)

*2950.Q.- Sarvasri Srinivas Goud,V. Solipeta Ramalinga Reddy and Banoth Shankar Nayak:- Will the Minister for Medical & Health be pleased to state :

a) whether it is a fact that the Government has started Wellness Centres to provide free medical treatment to Government employees, pensioners and Journalists and their families ;

b) if so, the number of such centres started so far ;

c) the number of persons availed the benefits of the same ;

d) whether there is any proposal to increase the said centers ;

e) if so, the details thereof ?

2950.A.- Minister for Health Medical and Family Welfare ( Sri K. Laxma Reddy) :- a, Yes Sir.

b, (a) Government sanctioned (14) Wellness Centers in the State.

(b) of which (2), Centres opened at Area Hospital, Khairatabad and Area Hospital, Vanasthalipuram.

(c) Openingup of, rest of the (12) Centres is under process and these centers will be opened soon.

C) (a) Khairatabad - 163109.

(b) Vanasthalipuram - 77408.

D) No Sir.

E) Does not arise.

*2697.Q.- Dr. G. Chinna Reddy, Sri Bhatti Vikramarka Mallu, Smt. Aruna D.K., Sarvasri S.A. Sampath Kumar, Tammannagari Ram Mohan Reddy, Sandra Venkata Veeraiah and Anumula Revanth Reddy:- Will the Minister for Agriculture be pleased to state :

a) whether there is any proposal to include names of tenant ryots in survey records in the State;

b) whether the facilities such as agricultural subsidies, concessions, natural calamities assistance and Bank loans will be provided to tenant ryots;

c) if not, the steps taken to come to rescue of them ?

2697.A.- Minister for Agriculture & Co-operation ( Sri P. Srinivas Reddy) :- a. No. Sir.

b) Yes Sir, If the Ryots are having Loan Eligibility Cards.

c) Not applicable.

*2947.Q.- Sarvasri Rasamai Balakishan, Ashannagari Jeevan Reddy and Ravindra Kumar Ramavath :- Will the Minister for Schedules Tribes Development & Tourism & Culture be pleased to state:

(a) the arrangements being made for World Telugu Conference to be held at Hyderabad;

(b) the number of delegates going to attend this conference ;

(c) the details of programmes to be taken up in this regard ;

(d) the quantum of funds be spent therefor ;

(e) the measures being taken for development of Telugu Language ?

2947.A.- Minister for Youth Advancement, Tourism & Culture ( Sri A. Chandulal): (a) World Telugu Conferences will be held at Hyderabad from 15th to 19th Devember, 2017 in a prestigious manner with an aim to project the contribution of Telangana to Telugu Literature, langauage and its development. L.B. Stadium will be the venue for conducting the main event apart from Ravindra Bharathi, Lalitha Kala Thoranam, Telugu University Auditorium, Hari Hara Kala Bhavan etc. The Government is taking all the necessary action for conduct of these conferences in a splendid way.

(b) Around 5000 and above delegates are expected to attend this conference.

*500 delegates from NRIs
*1000 delegates from other States.
*3500 delegates from the State.

(c) Certain special committees have been formulated with experts and as per their recommendations, a detailed programme schedule for conducting seminars, debates, cultural events, photo exhibitions, painting exhibitions, book exhibitions etc., will be finalized.

(d) The State Government has allocated an amount of Rs. 50.00 Crores for the purpose.

(e) The State Government have decided to introduce Telugu as compulsory subject up to intermediate in all the Educational Institutions in the State, which will ensure the development of the Telugu Language in the State.

*2813.Q.- Sri Durgam Chinnaiah, Smt. Bodiga Shobha, and Sri Rathod Bapu Rao :- Will the Minister for Finance & Planning & Civil Supplies be pleased to state :

a) the quantum of fine rice (Sanna Biyyam) is being supplied to welfare hostels, schools, colleges and university hostels, every month in the State :

b) the number of students covered under this scheme ;

c) the quantum of funds being spent therefor ; and

d) the details thereof ?

2813.A.- Minister for Consumer Affairs, Food and Civil Supplies ( Sri E. Rajender) :

a) A quantity of 10500.000 MTs per month is being supplied to welfare hostels, schools and college hostels in the State.

b) During the year 2017-18, there are 25,48,232 students in 28,689 Schools under Mid Day Meals Scheme (MDMS) and 7,22,138 boarders in 3880 Hostels. the total students benefited under Sanna Biyyam Scheme is 32,70,370.

c) Rs. 298 Crores was spent for the year 2017-18, the total budget allotted to the Civil Supplies Dept. is 2600.58 Crores, which include expenditure of Sanna Biyyam Scheme.

d) Details of Sanna Biyyam (Steamed/ Raw) Purchased under KMS 2016-17 for supply to hostels/schools under MDM Scheme.

| Sanna Biyyam | Target during the year 2016-17 | Purchase rate (Rs. per MT) | Quantity purchased in MTs | Value (in Crores) |
|---|---|---|---|---|
| Steamed Rice (in HDFE bags) | 30000<br>15000 | 30500<br>30000 | 30166<br>16306 | 92.006<br>48.918 |
| Raw Rice (in jute gunny) | 75000 | 30000 | 42329 | 126.987 |
| Steamed Rice (in jute gunny) | | 31200 | 9926 | 30.969 |
| TOTAL | 120000 | | 98727 | 297.962 |

A quantity of 12651 MTs of Sanna Biyyam is available as on 24-10-2017. Action is being taken to procure the required Sanna Biyyam through tenders.

MR. SPEAKER:-The remaining questions are deemed to have been answered. Now, Adjournment Motions.

**సభా కార్యక్రమము**

**వాయిదా తీర్మానాల అనుమతి గురించి**

1. శ్రీ కె. జానారెడ్డి గారు మరియు ఇతర సభ్యులు శ్రీ ఆర్. కృష్ణయ్య గారు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 పరీక్షా ఫలితాలను నిలిపివేసిన పరిస్థితులను చర్చించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

2. శ్రీ జి. కిషన్‌రెడ్డి గారు జి.హెచ్.ఎమ్.సి. పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్, మంచినీరు, డ్రైనేజి మరియు ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

3. శ్రీ సున్నం రాజయ్య గారు జిల్లాల్లో ఉన్న కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు మరియు నగర పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులకు జీ.ఓ.నెంబర్.14 ప్రకారం వేతనాలు పెంచాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదన తిరస్కరించడమైనది.

Now, Zero Hour.

**జీరో అవర్**

**శ్రీ పాయం వెంకటేశ్వర్లు (పినపాక):-** అధ్యక్షా, ఇరిగేషన్ శాఖ మంత్రి గారికి సంబంధించిన ప్రశ్న. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మా జిల్లాలోని సీతారామ ప్రాజెక్టుకు రూపకల్పన చేసి, వృధాగా పోతున్న వందల టి.ఎమ్.సి.ల గోదావరి జలాలను తెలంగాణ గడ్డకు, తెలంగాణ రైతాంగానికి సుమారు 10లక్షల ఎకరాలకు సాగు నీరు అందించాలనే లక్ష్యంతో చేపట్టారు. నా నియోజక వర్గమైన పినపాక నియోజక వర్గంలోని అశ్వపురం మండలం నుండి ఈ ప్రాజెక్టు మొదలౌతుంది. అశ్వపురం, బూర్గుంపాడు మండలాల్లో గ్రావిటి కెనాల్ ద్వారా 10లక్షల ఎకరాలకు నీళ్లు అందించడం జరుగుతుంది. అందులో భాగంగా భూములు కోల్పోయిన పేద రైతులకు, పట్టా రైతులకు, అసైన్‌మెంట్ పట్టా రైతులకు ఇప్పటికే మన ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వడం జరిగింది. పోడు భూములను, పట్టా లేని భూములను నలభై, యాభై సంవత్సరాలుగా సాగు చేస్తూ, అదే జీవనాధారంగా బ్రతుకుతున్న పేద రైతులకు నష్టపరిహారం చెల్లించి అశ్వపురం, బూర్గుంపాడు మండలాల్లో ఉన్న రైతాంగాన్ని కూడా పూర్తి స్థాయిలో ఆదుకోవాలని తమ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వర రావు :-** అధ్యక్షా, సభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు అడిగిన సమస్యను సంబంధిత మంత్రి గారి దృష్టికి తీసుకెళతాము.

**శ్రీ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ (ఉప్పల్):-** అధ్యక్షా, ఇది గౌరవ ఉప ముఖ్యమంత్రి గారికి సంబంధించిన అంశం. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో 2,3,4,5,6 క్యాంపులు ఉన్నాయి. ఈ క్యాంపుల్లో ఎక్కువ శాతం మంది అంటే సుమారు 12 నుండి 13 వేల మంది ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు ఉంటారు. ఉస్మానియాలో ఆర్ట్స్, ఇంజనీరింగ్ కళాశాలలకు భవనాలు కట్టారు. ఈ మధ్య కాలంలో మొహరం, దసరా, దీపావళి పండుగలు వచ్చాయి. విద్యుత్తు కనెక్షన్లు కట్ చేయడం వలన ఒక నెల రోజుల పాటు వీరందరూ అంధకారంలో ఉన్నారు. విద్యుత్తు మీటర్లు వాళ్లు ఏర్పాటు చేసుకుంటారు, కేవలం కనెక్షన్లు ఇవ్వమని నేను పదే పదే ఉస్మానియా అధికారులను, విద్యుచ్ఛక్తి ఉన్నతాధికారులను కోరినప్పటికీ విద్యుత్ శాఖ వారు కనెక్షన్లు ఇవ్వడం లేదు. అక్కడ ఉండే ప్రజలందరూ ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలే అయినప్పటికీ వారి పట్ల జాలి, దయ, కరుణ అటు ఉస్మానియా అధికారులకు గాని, ఇటు జి.హెచ్.ఎమ్.సి అధికారులకు గానీ లేదు. రెవెన్యూ అధికారులకైతే అంతకన్నా లేదు. వారు చాలా దుర్భరమైన పరిస్థితుల్లో ఉన్నారు. మొన్న భారీ వర్షాలు వచ్చి 10 నుండి 12 మట్టి గోడలు కూలిపోయాయి. ముగ్గురు యువకులకు డెంగ్యూ వ్యాధి సోకి చనిపోయారు. హోం మంత్రి గారి నియోజక వర్గంలోనూ, డాక్టర్ లక్ష్మణ్ గారి నియోజక వర్గంలోనూ, పద్మారావు గారి నియోజక వర్గంలోనూ, నా నియోజక వర్గంలో కూడా వీళ్లు ఉన్నారు. వారికి సబ్ మీటర్లు ఏర్పాటు చేసి విద్యుత్తు కనెక్షన్లు ఇవ్వాలని, అక్కడే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టడానికి అధికారులతో మాట్లాడి అవకాశం కల్గించాలనే అంశాన్ని మీ ద్వారా గౌరవ ఉప ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ మహ్మద్ మహమూద్ అలీ (ఉప ముఖ్యమంత్రి (రెవెన్యూ):-** అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేశాను. మంత్రి గారికి పంపిస్తాను.

**శ్రీ వి. ప్రశాంత్ రెడ్డి (బాల్కొండ):-** అధ్యక్షా, ఇది ఇరిగేషన్ శాఖ మంత్రి గారికి సంబంధించిన అంశం. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవం పథకం గౌరవ ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేసిన విషయం అందరికీ తెలుసు. 60 టి.ఎమ్.సి.ల నీళ్లు కాళేశ్వరం నుండి శ్రీరామ్ సాగర్‌కు నింపిన తరువాత, శ్రీరామ్ సాగర్‌లో నీళ్లు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి, కాకతీయ కెనాల్ ద్వారా ప్రతీ టేలెండ్‌కు నీళ్లు పోయే విధంగా గౌరవ ముఖ్యమంత్రి కేసీ.ఆర్.గారు, గౌరవ మంత్రి హరీష్‌రావు గారు కాకతీయ కెనాల్ మరమ్మతులు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. నా నియోజక వర్గంలోనే శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ ఉంటుంది. నా నియోజక వర్గంలో కాకతీయ కెనాల్ 22కిలో మీటర్లు ప్రవహిస్తుంది. గోదావరికి కాకతీయ కెనాల్‌కు మధ్యలో ఎస్.ఆర్.ఎస్.పి. కమాండ్ ఏరియా ఉంటుంది. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుండి ఐదారు కిలో మీటర్లు ప్రవహించిన తరువాత మరల ఎడమ ప్రక్కకు పోడానికి డి.18, డి.19, డి.20 అనే పిల్ల కాలువలు ఉన్నాయి. కాకతీయ కెనాల్‌కి గోదావరికి మధ్యలో బట్టాపూరు, తడుపాకలు, తాళ్లరాంపూర్ అనే మూడు గ్రామాలకు డిస్ట్రిబ్యూటరీలు బాగా లేనందువల్ల కాకతీయ కెనాల్ ద్వారా నీళ్లు

సరిగా అందడం లేదు. కావున డి.18,డి.19,డి.20 డిస్ట్రిబ్యూటరీలను బాగు చేసి ఈ మూడు గ్రామాలకు నీళ్లు అందే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

11.40 ఉ. **శ్రీ తుమ్మల నాగేశ్వరరావుః–** అధ్యక్షా, గౌరవ సభ్యులు వి.ప్రశాంత్ రెడ్డి గారు అడిగిన సమస్యని ఇరిగేషన్ శాఖ మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్తాను.

جناب اکبر الدین اویسی (Janab Akbaruddin Owaisi): محترم اسپیکر صاحب! جو مسئلہ میں Zero Hour میں اٹھانے جارہا ہوں، یہ بہت اہم مسئلہ ہے اور اس کی وجہ سے سارے لوگ پریشان ہیں، اور یہ مسئلہ ہے مہنگائی کے بارے میں۔ آج ہم دیکھتے ہیں کہ ضروری اشیاء کی قیمتیں جس میں ترکاری ہونے دیجئے، چاول ہونے دیجئے، پیاز ہونے دیجئے یا کچھ بھی ہونے دیجئے، ہم بازار کو جاتے ہیں تو دیکھتے ہیں کہ مہنگائی اتنی بڑھتی جارہی ہے کہ ایک middle class کا انسان یا خاندان یا پھر lower middle class یا lower class کا ہو، اس کا جینا مشکل ہوگیا ہے۔ آج سب سے پہلے تو عوام کے کاروبار متاثر ہوئے نوٹ بندی سے، پھر جی ایس ٹی سے، اور اب یہ مہنگائی۔ یہ مہنگائی کہاں لے کر جارہی ہے؟ آج کے ایک تلگو اخبار میں ریتو بازار کے rates آئے ہیں۔ مجھے دیکھ کر حیرت ہوئی۔

In September 2017, the prices of Tomato were Rs. 20/- per Kg. and in October today, the price is increased from Rs. 20/- per Kg. to Rs. 61/- per Kg.

حیدرآباد میں بولتے ہیں بیگن۔ بیگن بہت ساری باتوں میں استعمال ہوتا ہے، لیکن میں بولنا نہیں چاہتا ہوں، لیکن آپ دیکھئے۔

About Brinjal it was Rs. 20/- per Kg. in October last and today, according to Newspapers it is Rs. 53/- per Kg.

بھینڈی بیس روپے فی کلو تھی، آج پچاس روپے ہے۔ مرچی بھی پچھلے مہینہ میں بیس روپے تھی، لیکن آج چالیس روپے ہے۔ بنیس کی پھلی پچھلے مہینہ بیس روپے تھی، لیکن آج اسّی روپے ہے۔

The price of Onion was Rs. 15/- per Kg. during last October and now, it is Rs. 40/- per Kg.

کریلا بارہ روپے فی کلو تھا، لیکن اب جاکر Rs.43/- میں ہوگیا۔ ترائی پندرہ روپے فی کلو تھی، لیکن اب چالیس روپے ہے۔ Cauliflower پندرہ روپے تھا، لیکن اب Rs.38/- ہوگیا ہے۔ Cabbage پچھلے مہینہ بارہ روپے تھا، آج Rs.23/- میں ہے۔ گاجر بیس روپے میں تھا، لیکن آج Rs.63/- میں ہے۔ ڈونڈا پچھلے مہینہ 15 روپے میں تھا، اب Rs.35/- میں ہے۔ آلو پچھلے مہینہ آٹھ روپے میں تھا، لیکن آج پندرہ روپے میں ہے۔ کدو دس روپے میں تھا، آج پچیس روپے میں ہے۔ Beetroot پچیس روپے میں تھا، آج پچاس ہوگیا۔ Capsicum پچیس روپے ہوگیا۔ چاول پچھلے مہینہ چالیس روپے میں تھا، آج پچاس روپے ہوگیا۔ یہ ایسا اہم مسئلہ ہے کہ ہر انسان پریشان ہے۔ تنخواہیں نہیں بڑھ رہی ہیں، کرپشن کا خاتمہ کریں گے بول رہے ہیں۔ اس مہنگائی کے ساتھ کس طریقہ سے انسان جئے؟ آج Tamarind ایک سو بیس جاکر 150 ہوگیا۔ مرچی پاؤڈر 120 سے دو سو روپے ہوگیا۔ یہ میں ریتو بازار کے rates بول رہا ہوں۔ اگر سوپر مارکٹ یا چھوٹی دکان کو جاتے ہیں تو ریتو بازار کے rates سے اور بیس تیس روپے بڑھ جاتے ہیں۔ یہ اتنا اہم مسئلہ ہے۔ محکمہ سیول سپلائیز کیا کر رہا ہے؟ بارش اچھی ہورہی ہے، تالاب بھر چکے ہیں، فصل بہت اچھی ہورہی ہے، لیکن مہنگائی بڑھتی جارہی ہے۔ تو اس کے ذمہ دار کون ہیں؟ حکومت کو چاہئے کہ اس مسئلہ پر ایک میٹنگ بلائیں اور دیکھیں کہ وہ قیمتوں کو کس طرح کنٹرول کرسکتے ہیں۔ اس طریقہ سے غریب پریشان ہیں۔ ہندو پریشان ہیں، مسلمان پریشان ہیں، سکھ پریشان ہیں، عیسائی پریشان ہیں۔ غریب آدمی پہلے نوٹ بندی سے پریشان تھا، بعد میں پریشان ہوا جی ایس ٹی سے، اور اب پریشان ہے اس مہنگائی سے۔ تو میں آپ کے ذریعہ حکومت سے درخواست کروں گا کہ وہ مہنگائی کو کم کرنے کی کوشش کرے، مہنگائی کو نیچے لائے اور غریب کو جینے کے لئے کس طریقہ سے راستہ ہوسکتا ہے، وہ مہیا کرے تو بہتر ہوگا۔ شکریہ صاحب۔

جناب ایٹلا راجیندر (Janab Eatala Rajender): اسپیکر صاحب! اکبر جی نے جو مسئلہ اٹھایا ہے، میں نے اس کو لکھ لیا ہے۔ اس سے پہلے ہی ہمارے کمشنر صاحب نے ایک میٹنگ منعقد کرکے اس پر گفتگو کی تھی۔ ایک بار اور میٹنگ بلا کر اس سلسلہ میں کوشش کی جائے گی۔

**శ్రీ డి.ఎస్.రెడ్యా నాయక్ (డోర్నకల్)ః–** అధ్యక్షా, నా నియోజకవర్గం డోర్నకల్ రైల్వే కూడలి మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి ఉంది. ఈ ఆసుపత్రిలో X-రే ప్లాంట్, X-రే టెక్నీషియన్స్, ఫార్మాసిస్ట్స్, ఎ.ఎన్.ఎమ్-1 క్యాడర్‌లో 3 ఖాళీలు, ఎ.ఎన్.ఎమ్-2 క్యాడర్‌లో 3 ఖాళీలు, హెల్త్ అసిస్టెంట్ పురుషులు, సీనియర్ అసిస్టెంట్ యూ.డి.సి వంటి పోస్టులు ఖాళీగా వున్నందున, ఆసుపత్రికి వచ్చి వెళ్లుతున్న రోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. గర్భిణులు ప్రసవానికి ఆసుపత్రికి వస్తే ప్రసవం చేసేందుకు లేడీ డాక్టర్లు లేరు. కనుక ఈ పోస్టులన్నీ వెంటనే భర్తీ చేయాలని మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి, మంత్రి గారిని విజ్ఞప్తి చేస్తున్నాను.

**డా. సి.లక్ష్మారెడ్డిః–** అధ్యక్షా, గౌరవ సభ్యులు రెడ్యా నాయక్ గారు అడిగిన రిక్రూట్‌మెంట్ ప్రాసెస్‌లో వుంది. తొందరలోనే ఆ పోస్టులన్నీ భర్తీ చేస్తాను.

**శ్రీ జి.కిషన్ రెడ్డి (అంబర్‌పేట)ః–** అధ్యక్షా, నిజాం నియంతృత్వ పాలనలో వున్న తెలంగాణ రాష్ట్రాన్ని విముక్తి చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జయంతి ఈ రోజు అని తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం ఈ జయంతిని 'జాతీయ ఐక్యత దినోత్సవంగా' నిర్వహించాలని, అన్ని రాష్ట్రాలకు విజ్ఞప్తి చేసింది. కాని మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన కార్యక్రమాన్ని

తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయడం లేదు. ఈ కార్యక్రమాన్ని దేశంలో ఎక్కడ చేసినా చేయకపోయినా, సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జ్ఞాపకాలను, మరియు స్ఫూర్తిని తీసుకోవాల్సిన బాధ్యత మన తెలంగాణ ప్రభుత్వంపై ఉంది. ఈ తెలంగాణ గడ్డపై మూడు రంగుల జెండా ఎగురవేయడంలో కానీ, స్వేచ్ఛా స్వాంతంత్ర్యాలు వెల్లివిరియడంలో కానీ, తెలంగాణ ప్రజలకు నియంతృత్వ పాలన నుంచి విముక్తి కలిగించడంలో కానీ సర్దార్ వల్లభాయ్ పటేల్ గారికి తెలంగాణ ప్రజలు ఎంతో రుణ పడి ఉన్నారు. కనుక తెలంగాణ ప్రభుత్వం సర్దార్ వల్లభాయ్ పటేల్ గారిని జ్ఞాపకం చేసుకుంటూ అధికారికంగా ఆయన జన్మదినాన్ని నిర్వహించాలి. అన్ని రాష్ట్రాల్లో జయంతిని జరుగుతున్నప్పటికీ, మన రాష్ట్రంలో శాసన సభలో ఆయనకు నివాళులు అర్పించకపోవడం, అదే విధంగా సమైక్య రాష్ట్రంగా వున్నప్పుడు తెలంగాణకు సంబంధం లేని వారిని, ఆ రోజు జయంతిని నిర్లక్ష్యం చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత, ఈ రాష్ట్రానికి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారికి విడదీయరాని అనుబంధం వుంది. కనుక వారి స్ఫూర్తిని జ్ఞాపకాలను స్మరించుకుంటూ శాసన సభలో ఆయనకు నివాళులు అర్పించాలి. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే కార్యక్రమాల్లో చేరకపోవడానికి ఎవరు కారణమో, ఏ అదృశ్య శక్తి వుందో మీ అందరికీ తెలుసు. కనుక ఆ అదృశ్య శక్తిని పక్కన పెట్టి తెలంగాణ ప్రభుత్వం సర్దార్ వల్లభాయ్ పటేల్ గారిని జ్ఞాపకము చేసుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

**శ్రీ ఈటల రాజేందర్ (ఆర్థిక శాఖ మంత్రి):-** అధ్యక్షా, గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు తెలిపిన అంశాన్ని వ్రాసుకున్నాను.

**శ్రీ చింతా ప్రభాకర్ (సంగారెడ్డి):-** అధ్యక్షా, సంగారెడ్డి నియోజక వర్గ పరిధిలో ఎన్.హెచ్-4లైన్ల విస్తరణ కార్యక్రమం జరిగినప్పుడు, అప్పటి అధికారులు కానీ, అప్పుడు వున్న నాయకులు కానీ, డి.పి.ఆర్‌ను సరిగా చూసుకోని కారణంగా మా నియోజక వర్గంలోని మల్కాపూర్, నిజాంపూర్ చౌరస్తాల వద్ద మోకల్ అండర్‌పాస్‌లు, బైపాస్ రోడ్డులు, ఫ్లై ఓవర్‌లు పెట్టాల్సిన వద్ద పెట్టనందున, రోజు ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ విషయమై గతంలో ముఖ్యమంత్రి గారికి, ఆర్ అండ్ బి శాఖ మంత్రి గారికి చాలా రిప్రజెంటేషన్స్ ఇవ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వ పరిధిలో వున్న ఈ విషయాన్ని కేంద్ర మంత్రి గడ్కరీ గారి దృష్టికి కూడా తీసుకువచ్చాము. అయినప్పటికీ, ఆ విషయం ఇంకా పరిశీలనలో వుంది, తప్ప పరిష్కార మార్గాలు ఎక్కడా జరగలేదు. మొన్ననే గోపాల్ అనే టీచర్ రోడ్డు ప్రమాదంలో చనిపోవడం జరిగింది. కనుక ప్రమాదాలు జరిగి, ప్రాణాలు పోకుండా వుండేందుకు అవసరమైన ప్రదేశాల్లో జీబ్రా లైన్లు కానీ,స్టేండ్స్ కానీ, బ్లింకర్స్ కానీ, ఫ్లై ఓవర్ కానీ ఏర్పాటు చేసే విధంగా పునరాలోచన చేసి సమస్యను పరిష్కరించవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ ఈటల రాజేందర్:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు తెలిపిన అంశాన్ని వ్రాసుకున్నాను.

11.50 ఉ. **శ్రీ ఆర్.క్రిష్ణయ్య (ఎల్.బి.నగర్):-** అధ్యక్షా, నేను అడిగే ప్రశ్న డిప్యూటీ సి.ఎమ్., విద్యాశాఖ మంత్రి, గారికి సంబంధించినది. కార్పొరేట్ కాలేజీలైన నారాయణ, శ్రీ చైతన్య, తదితర కాలేజీల్లో రోజుకు ఒక విద్యార్థి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత కార్పొరేట్ కాలేజీలను నిషేదిస్తారని, మంచి ఉన్నత విద్యాప్రమాణాలు ప్రభుత్వ ఆధ్వర్యంలో కానీ, స్థానిక ప్రైవేటు కాలేజీల ద్వారా ఇస్తారని ఆశిస్తున్న తరుణంలో ఇంకా ఈ కాలేజీల్లో విచ్చలవిడిగా ఫీజులు పెంచారు. ఏమి చేసుకుంటారో చేసుకోండనే రీతిలో స్వేచ్ఛగా స్వైర విహారం చేస్తుంటే, ప్రభుత్వం మాత్రం ఇంత వరకు వాళ్ల మీద ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కొన్ని సంఘటనలు పత్రికల దృష్టికి వస్తాయి. ప్రభుత్వం దృష్టికి, సమాజం దృష్టికి మరికొన్ని సంఘటనలు వస్తాయి. కొన్ని ఆత్మహత్యలు జరిగినా తెలియకుండా దాచేటువంటి పరిస్థితి ఉన్నది. ప్రభుత్వం ఈ విషయంపై సీరియస్‌గా ఆలోచన చేయాలి. ఒక్కొక్క కార్పొరేట్ కాలేజీ క్రింద 300 నుంచి 400 కాలేజీలు ఆ కాలేజీల బోర్డు పెట్టి కళాశాలను నడుపుతున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం చేతులెత్తేయడంలో ఉన్న ఉద్దేశం ఏమిటని అడుగుతున్నాను. కార్పొరేట్ స్కూళ్లలో కూడా అదే పరిస్థితి ఉన్నది. ప్రభుత్వం కార్పొరేట్ కాలేజీలకు ఫీజులను నియంత్రణ చేయడం, ఆ సంఖ్యను నిరోధించడం వంటి అంశాల్లో చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే రైతుల ఆత్మహత్యలకు ఫీజుల పెంపు కూడా ఒక కారణమే. గొప్పలకు పోయి తల్లిదండ్రులు, రైతులు, మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రజలు తమ పిల్లలు కోసం అప్పులు చేసి ఆస్తులను అమ్మి భూములమ్మి కార్పొరేట్ కాలేజీల్లో చేరుస్తున్నారు. ఆ తర్వాత అప్పుల పాలై ఆత్మహత్యలకు పాల్పడటానికి ఇది పరోక్షంగా కారణమవుతుంది. ప్రభుత్వం దీని మీద సీరియస్‌గా ఆలోచించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**శ్రీ ఈటల రాజేందర్:-** గౌరవనీయులు క్రిష్ణయ్యగారు ప్రస్తావించిన అంశాన్ని నోట్ చేసుకున్నాము.

**శ్రీ మంచిరెడ్డి కిషన్‌రెడ్డి (ఇబ్రహీంపట్నం):–** అధ్యక్షా, నేను అడిగే ప్రశ్న విద్యాశాఖ మంత్రి, డిప్యూటీ సి.ఎమ్.గారికి సంబంధించినది. ఉస్మానియా యూనివర్శిటీలో వంద సంవత్సరాల ఉత్సవాలు చేసుకున్నాము. ఉస్మానియా యూనివర్శిటీ క్రింద ఉన్నటువంటి ఆస్తులు మా నియోజకవర్గంలో 200 ఎకరాలు భూమి అబ్జర్‌వేటరీ క్రింద ఉన్నది. 200 ఎకరాలు రంగాపూర్, జాపాలకు సంబంధించినటువంటి ఏరియాల్లో చాలా కాలం నుంచి అబ్జర్వేటరీ టెలిస్కోప్ అని ఏసియాలోనే ప్రసిద్ధ గాంచిన ప్రదేశం. గతంలో రెండు సంవత్సరాల క్రిందట అందులో ఒక పి.జి. కాలేజీ , ఒక ఇంజనీరింగ్ కాలేజీని పెట్టాలని ప్రపోజల్ పెట్టడం జరిగింది. ఇంత వరకు దాని మీద ఏ విధమైన చర్యలు తీసుకున్నారని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. అబ్జర్వేటరీలో ఉన్న 200 ఎకరాలు ఆక్రమణకు గురౌతుంటే గౌరవ ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు ఆ భూమిని కాపాడటం జరిగింది. దీనికి నిధులు ఏమైనా కేటాయించడం జరుగుతుందా, గతంలో ఉపాధి ఇంటిగ్రేటెడ్ అగ్రికల్చర్ ట్రైనింగ్ సెంటర్ అనే ఒక కార్యక్రమం పెట్టుకొని రూ.25లక్షలు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం కాకుండా వచ్చే సంవత్సరం అయినా వంద శాతం దాన్ని ఉపయోగించి 200 ఎకరాల భూమిలో ప్రభుత్వం ఒక కాలేజీని ఏర్పాటు చేస్తే అట్టడుగు బలహీన వర్గాల వారికి న్యాయం చేసే విధంగా ఉంటుందని తెలియజేస్తున్నాను.

**శ్రీ మహ్మద్ మహమూద్ అలీ:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు మంచిరెడ్డి కిషన్‌రెడ్డిగారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను.

**శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం):–** అధ్యక్షా, నేను అడిగే ప్రశ్న విద్యాశాఖ మంత్రి, డిప్యూటీ సి.ఎమ్.గారికి సంబంధించినది. జి.ఓ.నెం.25ను సవరించాలని కోరుతున్నాను. ఎస్.సి., ఎస్.టి., బి.సి., వికలాంగుల అభ్యర్థులకు డిఎస్సీలో అవకాశం కల్పించాలి. ఎందుకంటే గతంలో ఇంటర్, డిగ్రీలో 40శాతం మార్పులు వచ్చి బి.ఇ.డి, డి.ఇ.డి. ఉంటే చాలన్నారు. ఇప్పుడు 45 మార్పులతో క్వాలిఫై అయి ఉండాలని చెబుతున్నారు. 45 మార్పులు అంటే చాలా ఇబ్బందికరంగా ఉన్నది. వాళ్లు అనేక వ్యయప్రయాసలకు గురై చదువుకొని ఈ రోజు 45 సంవత్సరాల వయస్సు దాటి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్నారు. కాబట్టి జి.ఓ.25ను సవరించి 40 మార్కులకే లిమిట్ పెట్టి, ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ వికలాంగులందరికి కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతున్నాను. 2016లో క్వాలిఫై అయిన వారికి ఈ బేస్‌లోనే ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతున్నాను.

**తుమ్మల నాగేశ్వరరావు:–** అధ్యక్షా, రాజయ్యగారు చెప్పిన అంశాన్ని పరిశీలించడం జరుగుతుంది.

**శ్రీ రసమయి బాలకిషన్ (మానుకొండూర్):–** అధ్యక్షా, నేను ప్రస్తావించే అంశం ప్రజాప్రతినిధులుగా మనమందరం మానవతా హృదయంతో ఆలోచించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉన్నది. ఈ దేశానికి స్వతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఊరిని నమ్ముకొని, ఊరు సేవకే అంకితమైనటువంటి వాళ్లు గ్రామ పంచాయితి సఫాయి కార్మికులు. ఈ రోజు ఏ గ్రామానికి వెళ్లినా వాళ్లు లేకుంటే పారిశుద్ధ్యం మనకు కనపడదు. ఈ మధ్యన స్వచ్ఛ భారత్ అని వారానికి ఒక సారి చీపురుకట్టలు పట్టుకొని, ఫోటోలు దిగుతున్నారు. కానీ, జీవితమంతా స్వచ్ఛభారత్‌కే అంకితమైనటువంటి వాళ్లు గ్రామ పంచాయితి సఫాయిలు. మురికిని సాపు చేసి ఆ మురికితోనే జీవితాలను వెళ్లగక్కినటువంటి అనేకమంది ఉన్నారు. ముఖ్యంగా ఏ గ్రామాలకు వెళ్లినా ఊడ్చేవాళ్లు, తుడిచేవాళ్లు, సాపు చేసే వాళ్లంతా దళితులే. మాల, మాదిగ వాళ్లు తప్ప ఇంకొకరు ఈ వృత్తిలో కనపడరు. ఒక్కొక్కసారి వాళ్లను చూస్తుంటే కళ్లల్లో నీళ్లు వస్తాయి. ఒక రోజు మా మాలకొండూరు మండల కేంద్రంలో నేను వెళుతుంటే అక్కడ పని చేస్తున్నటువంటి పదహారు మంది సిబ్బందిలో 7మందికి నుదుటి మీద బొట్లు లేవు. వాళ్లు చాలా చిన్న వయస్సు వారు. వాళ్ల భర్తలు ముప్పై ఏళ్లు, నలభై ఏళ్లకే అనారోగ్యంతో మరణించినప్పుడు వాళ్లు చిన్నచిన్న పిల్లలను తీసుకొని అదే వృత్తిలో దిక్కులేక గ్రామపంచాయితి సర్పంచులను పట్టుకొని బ్రతకలేమని అవే చీపురు కట్టలు పట్టుకొని అవే మోరీలు సాప్ చేసుకొని బ్రతుకుతున్నారు. ఎక్కడైనా సొన్పు చల్లితే చాలు మనమందరం దస్తీ తీసుకొని ముక్కుకు పెట్టుకుంటాము. మురికిని సాపు చేసి, ఎవరి వాకిళ్ల ముందైనా నిలబడితే దయదలచి వాళ్లు ఇంత అన్నం ముద్ద ఇస్తే అవే చేతులతో అలాగే తింటారు. మళ్లీ కొంత దూరం పోగానే దాహం అయితే మంచినీళ్లను అడిగి అదే చేతుల్లో పోయించుకొని నీళ్లు త్రాగుతూ అనారోగ్యానికి గురై మరణించిన వాళ్లు కోకొల్లలు. సమైఖ్యాంధ్రలో వీళ్ల గురించి ఎవరూ పట్టించుకోలేదు. తెలంగాణ రాష్ట్రం వస్తే ఈ ఊరిని సాపు చేసినటువంటి మా బ్రతుకుల్లో మాకు వెలుగు వస్తుందని గ్రామ పంచాయితి కార్మికులు ఆశపడ్డారు. ఇటీవల జరిగినటువంటి సంఘటనకు గౌరవ ముఖ్యమంత్రిగారికి, తెలంగాణ రాష్ట్రప్రభుత్వానికి నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గుళ్లకు పూజ చేసే పూజారులకు ట్రెజరీ ద్వారా జీతాలు ఇస్తున్నారు. ఊరును సాపు చేసే వారిని పూజారుల క్రిందనే భావించుకోవాల్సిన

అవసరం ఉన్నది. గ్రామపంచాయితి దయాదాక్షిణ్యాల మీద బ్రతుకుతూ, వాళ్ల ఇళ్లలో పని చేస్తూ, ఇటు రోడ్ల మీద పని చేస్తూ మంచిగా ఉంటే పైసలు ఇస్తారు, లేకుంటే మంచి నీళ్లతో కడుపు నింపుకొని బ్రతుకున్నటువంటి వాళ్లు చాలా మంది ఉన్నారు. తప్పకుండా ప్రభుత్వం వాళ్లకు వేతనం నిర్ణయించి ట్రెజరీ ద్వారా వాళ్లకు జీతాలు అందించాలని మీ ద్వారా కోరుకుంటున్నాను.

**శ్రీ ఈటల రాజేందర్:–** గౌరవ సభ్యులు రసమయి బాలకిషన్‌గారు చెప్పిన సమస్య అన్ని నియోజకవర్గాల్లో అన్ని గ్రామాల్లో ఉదయం, సాయంత్రం పని చేసే కార్మికులకు సంబంధించినది. వాళ్లకు జీతాలు కూడా ఆ సర్పంచ్‌ల దయ ఉంటే ఇస్తారు తప్ప లేకుంటే ఇవ్వరు. అది కూడా రూ.1500 నుంచి రూ.2000లు మాత్రమే ఇస్తారు. వారు ప్రస్తావించినటువంటి అంశం వేలాది కార్మికుల జీవితాలకు సంబంధించిన అంశం కాబట్టి వేలాది గ్రామాల పరిశుభ్రతకు సంబంధించిన అంశం కాబట్టి ఈ అంశాన్ని తప్పకుండా గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకెళ్తామని తెలియజేస్తున్నాను.

**డా.కె.లక్ష్మణ్ (ముషీరాబాద్):–** అధ్యక్షా, నేను అడిగే ప్రశ్న ఉపముఖ్యమంత్రి రెవెన్యూ శాఖకు సంబంధించినది. నా నియోజకవర్గంలో దాదాపు కొన్ని వేల పేద కుటుంబాలు దశాబ్దాలుగా నివశిస్తున్నారు. ఆ బస్తీలన్నీ కూడా పేద దళిత బస్తీలు.

**12.00 ම.**

సొంత ఇళ్లున్నాయి. వారు ఎన్నో సంవత్సరాల క్రింద అనుమతులు తీసుకొని ఇళ్లు కొనుకున్నారు. కొంత మంది ప్రభుత్వ ఉద్యోగాలలో పనిచేస్తున్నారు. ఇన్ని సంవత్సరాలుగా ఎటువంటి ఇబ్బందీ లేదు. జీ.ఓ. 59 ను జారీ చేసిన తరువాత రెవెన్యూ అధికారులు అత్యుత్సాహంతో వారికి నోటీసులు జారీ చేశారు. లక్షలలో డబ్బు చెలిస్తే కాని ఇళ్లను సొంతం చేయమని చెబుతున్నారు. వారు నిద్రలు లేని రాత్రులు గడుపుతున్నారు. మేము చేసిన పాపం ఏమిటి, సమైక్య రాష్ట్రంలో కూడా మా ఇళ్లకు సంబంధించి ఎటువంటి నోటీసులు రాలేదు అని చెబుతున్నారు. కొన్ని వేల కుటుంబాలు తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించారు. మోహన్ నగర్, దళిత బస్తీ, కుమ్మరి బస్తీ, రాంనగర్, జాంబవి నగర్, ఫ్రెండ్స్ కాలనీలకు సంబంధించి కొన్ని వేల మంది బాధపడుతున్నారు. ఇటీవల హోం మినిస్టర్ గారిని పిలిపించి, కలెక్టర్ గారితో సమావేశం నిర్వహించినప్పుడు కలెక్టర్ గారు చేతులు ఎత్తేశారు. రికార్డులలో "జీ " అని ఉంది కాబట్టి మేము ఏమి చేయలేమని, వారు దరఖాస్తు పెట్టుకుంటే మేము రెగ్యులరైజ్ చేయడానికి అవకాశం ఉందన్నారు, వారు దరఖాస్తు పెట్టలేదని కలెక్టర్ గారు అన్నారు. మేము లోన్లు తీసుకున్నాము, ఇన్ని సంవత్సరాలైనా మూడవ తరం వారిలా జీవిస్తున్నాము. నోటీసులు ఇవ్వడం వల్ల, ఇళ్ల మీద లోన్లు పెట్టుకొని పైచదువులకు వెళ్లాలనుకుంటున్న ఆయా కుటుంబాల పిల్లలకు బ్యాంకులు లోన్లు ఇవ్వడం లేదు. రిజిస్ట్రేషన్ ఆఫీసులో కూడా బ్లాక్ అవుట్ చేసి వారిని చాలా ఇబ్బందులు పెడుతున్నారు. లక్షలలో డబ్బు మేము కట్టలేమని వారు చెబుతున్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని కొట్లాడి తెచ్చుకోవడం పాపం అని అనుకుంటున్నారు. దానికి శాశ్వత పరిష్కారం గురించి అంతకు ముందే నేను చెప్పాను. రికార్డులలో జరిగిన తప్పిదాలను సరిదిద్దండి తప్ప లక్షల రూపాయలు కట్టి రెగ్యులరైజ్ చేసుకోమని చెప్పడం భావ్యం కాదని గతంలో చెప్పాను. ఈ విషయమై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి. ఈ రకమైన అదనపు రుసుము వేయడం భావ్యం కాదు. రెవెన్యూ అధికారుల అత్యుత్సాహం వల్ల సురక్షితంగా ఉన్నటువంటి కుటుంబాలు ఇప్పుడు నిద్రలేని రాత్రులు గడుపుతున్నాయి. ఉప ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకొని, సమస్య పరిష్కారానికి, రెవెన్యూ రికార్డుల నుండి దానిని తొలగించే ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను.

**శ్రీ మహ్మద్ మహమూద్ అలీ :-** అధ్యక్షా, గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాము. తప్పకుండా జస్టిస్ చేస్తాము.

**శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ :-** అధ్యక్షా, ఇది ఉద్యోగస్తుల హెల్త్ కార్డులకు సంబంధించిన అంశం. గతంలో, పది సంవత్సరాలలో, 70-80 మీటింగ్స్ పెట్టారు. నలుగురైదుగురు ముఖ్యమంత్రులు మారారు కాని ఎవరూ హెల్త్ కార్డులు ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన వెంటనే, ఉద్యోగుల వైద్యం నిమిత్తం కార్పొరేట్ ఆసుపత్రులలో ఎలాంటి రుసుము చెల్లించకుండా, పూర్తి స్థాయిలో, ఎంత డబ్బు ఖర్చు అయితే అంత డబ్బు ప్రభుత్వమే భరిస్తుంది. జర్నలిస్టులకు కూడా ఈ అవకాశం ఇవ్వడం అనేది దేశంలో ఏ రాష్ట్రంలో లేదు, అందుకు ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మంత్రి గారు చొరవ తీసుకొని ప్రతి పాత జిల్లా కేంద్రంలో వెల్‌నెస్ సెంటర్స్ ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. వాటిని తొందరగా ఏర్పాటు చేయాలని అడుగుతున్నాము. జిల్లాలలోని పేషెంట్స్‌కి సిటి, ఎంఆర్ఐ స్కాన్‌లు చేయించుకోడానికి నిమ్స్‌కి రిఫర్ చేస్తున్నారు. నిమ్స్ ఆసుపత్రి ఛార్జ్ చేసే రేట్లకు, ఆయా జిల్లాలలోని ప్రైవేట్ ఆసుపత్రులలో కూడా చేస్తే చాలా మంది అక్కడే చేయించుకుంటారు. ఆసుపత్రులలో అడ్మిట్ అయినప్పుడు చిన్న ఇబ్బందులు వస్తున్నాయి. వారికి సెపరేట్ కంప్లెయింట్ సెల్‌ను ఏర్పాటు చేయాలి.

ఈహెచ్ఎస్‌కి సంబంధించి సెపరేట్ ఆఫీసును ఏర్పాటు చేయాలి. వాటిని తొందరగా ఏర్పాటు చేయాలి. జీహెచ్ఎంసీ, యూనివర్శిటీలు, ఎయిడెడ్ సంస్థల ఉద్యోగులకు కూడా ఈ అవకాశాన్ని కల్పించాలి.

**డా.సి. లక్ష్మారెడ్డి :-** అధ్యక్షా, శ్రీనివాస్ గౌడ్ గారు చెప్పిన ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ బ్రహ్మాండంగా నడుస్తోంది. ఎక్కడైనా చిన్న చిన్న ఇష్యూస్ ఉంటే వాటిని సరి చేసి పరిష్కరిస్తామని తెలియజేస్తున్నాను.

MR. SPEAKER:- The House is adjourned for fifteen minutes for Tea.

(The House then adjourned at 12.05 PM for Tea)

12.10 మ. (స్వల్ప విరామానంతరం సభ తిరిగి మ. 12.20 గంటలకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

MR.SPEAKER:- Now, Short Discussion on Eradication of Gudumba and Cheap Liquor.

## లఘు చర్చ :
## రాష్ట్రంలో గుడుంబా నిర్మూలన మరియు పునరావాస చర్యల గురించి

**శ్రీమతి గొంగిడి సునీత :-** అధ్యక్షా, గుడుంబా నిర్మూలన గురించి సభలో మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు సభాపతి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గుడుంబా కూడా పెద్ద రుగ్మతగా భావించాల్సి ఉంటుంది. గుడుంబా నిర్మూలన కోసం అందరం కలసికట్టుగా కృషి చేయాల్సిన అవసరముంటుంది. ముఖ్యంగా ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించడం కోసం ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నా కూడా ఈ కార్యక్రమాలను సంపూర్ణంగా ప్రజలు వినియోగించుకొని మెరుగైన జీవితం గడపాల్సిన వారు కొన్ని దురలవాట్లు, దురాచారాల వల్ల అవగాహన లేమివల్ల ఎదురయ్యే మోసాల వలన ఫలితం పొందలేక ప్రభుత్వం చేసే ప్రయత్నాలకు సార్థకత చేకూరక ఈ గుడుంబా వల్ల ఇల్లు, ఒళ్లు గుల్ల చేసుకుంటున్నారు. ఈ రుగ్మతను వదిలించుకుంటేనే ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అందిపుచ్చుకొని మనిషిఎదగడానికి ఆస్కారముంటుంది. అందుకే తెలంగాణ ప్రభుత్వం ఈ విషయంలో చిత్తశుద్ధితో ఉన్నదని నేను భావిస్తూ, మరి కొంత కృషికూడా జరగాల్సి ఉన్నదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అనేక తండాలలో, గూడేలలో విపరీతంగా గుడుంబా తయారీ చేస్తుంటారు. ముఖ్యంగా ఎక్కడైతే నిరక్షరాస్యత ఉంటుందో అక్కడ ఈ గుడుంబా తయారీ బట్టీలు అనేకం కనిపిస్తుంటాయి. గత ప్రభుత్వాలు ప్రజలను ఆకర్షించడానికి ఉపయోగపడే కార్యక్రమాల మీద శ్రద్ధ పెట్టాయి గానీ ఎన్నడూ ప్రజలకు మేలు చేకూరే కార్యక్రమాల గురించి పట్టించుకోలేదు. కానీ దేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా మన ముఖ్యమంత్రి కేసీఆర్ గారు గుడుంబా మరియు నాటుసారా వల్ల కలిగే అనర్థాలను మానవతా హృదయంతో అర్థం చేసుకున్నారు, మహిళలు పడుతున్న బాధలను గ్రహించారు, వల్లకాడుగా మారుతున్న పల్లెల ఘోసలను వారు గుర్తించినందుకే గుడుంబా తయారీ బంద్ చేయకుంటే ఎన్నో అనర్థాలు జరుగుతాయని వారు గ్రహించారు కాబట్టే మంచి కార్యక్రమాలు తీసుకున్నారు. గుడుంబా నిర్మూలనకు మన ముఖ్యమంత్రి గారు కట్టుదిట్టమైన చర్యలతో పూర్తిగా గుడుంబాను అరికట్టాలనే ఒక మంచి సంకల్పంతో ముందుకు వెడుతున్నారు. ముఖ్యమంత్రి గారు చేపడుతున్న చర్యలకు తెలంగాణలోని మహిళా లోకం తరపున మనసారా గౌరవ ముఖ్యమంత్రి గారికి నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రెండు చేతులు జోడించి ఈ సభ ద్వారా ఈ సభ తరపున, మహిళల తరపున గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గుడుంబా వల్ల జరుగుతున్న అనర్థాలు అన్నీ, ఇన్నీ కాదు. కాళ్ల పారాణి ఆరకముందే వితంతువులు కావలసిన పరిస్థితి గ్రామీణ ప్రాంతాలలో ఉన్నది. అంతే కాకుండా ముక్కుపచ్చలారని చిన్నారులు కూడా అనాథలుగా మారిపోయే పరిస్థితి ఉన్నది. చదువు, సంధ్య లేక మరో తరం కూడా నాశనం అవుతున్నది. భర్త చనిపోయి భార్యలు కుటుంబాలు పోషించలేక పడే బాధలు మరింత ఘోరంగా ఉంటాయి. మహిళలెవరైనా తాను చనిపోయేవరకు సుమంగళిగా ఉండాలని కోరుకుంటారు. కానీ ఈ గుడుంబాకు అలవాటు పడిన భర్తలు అనారోగ్యం పాలైతే వారికి సేవలు చేయడమే కాకుండా బ్రతికినంత కాలం వారితో బాధ, వారు చనిపోయిన తరువాత కుటుంబ పోషణ భారం మహిళలపై పడుతున్నది. గుడుంబా వల్ల భర్తలు ఉన్నా ఒకటే పోయినా ఒకటే అనే దుస్థితి కనబడుతున్నది. సమాజంలో వారికి ఎదురయ్యే అవమానాలే కావచ్చు, వారిపట్ల జరుగుతున్న అఘాయిత్యాలే కావచ్చు మరింత విషాదకరంగా మారుతున్నాయి. ఈ సభలో చెప్పుకోలేని ఘోరాలు కూడా కొన్ని జరుగుతున్నాయి. కుటుంబ యజమాని లేని ఇల్లు చుక్కాని లేని నావలా మారుతున్నదని తెలియజేస్తున్నాను. పిల్లలకు చదువు, సంధ్య ఉండదు. వారి ఆరోగ్యం గురించి పట్టించుకునే గుడుంబాకు అలవాటు పడిన తండ్రులకు ఉండదు. గుడుంబాకు బానిసై చాలమంది మరణం చెంది మరికొంత మంది జీవచ్ఛవంలా మారిపోయే సందర్భాలు మనం ఎన్నో చూశాం. ముఖ్యంగా గిరిజన తండాలలో బాల్య వివాహాలు ఎక్కువ. 15 సంవత్సరాలలోపు పెళ్లి అయితే 20 సంవత్సరాలలోపే వితంతువులు అవుతున్నారు. కొన్ని గిరిజన తండాలలో అయితే 80 శాతం నుంచి 90 శాతం వితంతువులుగా ఉన్నారంటే మనందరం ఆలోచించాల్సిన పరిస్థితి. గత ప్రభుత్వాలు

ఈ విషయాన్ని పట్టించుకోలేదు. ఎక్సైజ్ అధికారులకు పని అప్పగించి గమ్మున కూర్చున్నారు. ఆరోజు ఎక్సైజ్ అధికారులు ఎన్ని కేసులు నమోదు చేస్తున్నామనే లెక్కలు పెట్టడానికే సరిపోయారు. కేసులు పెట్టడం తప్ప పకడ్బంధీగా వారిని ఆ దుర్భర పరిస్థితి నుంచి బయటకు తీసుకరావడానికి ఏ ఒక్క కార్యక్రమాన్ని అమలు చేసిన దాఖలాలు లేవు. గుడుంబా వల్ల కలిగే అనర్థాలను ప్రచారం చేయడానికి, అవగాహన కల్పించడానికి కూడా వారు కనీస ప్రయత్నాలు చేయలేదు. గుడుంబా తయారీదారులను అరెస్టు చేసి హింసించడమే కాకుండా కోర్టుల్లో కేసులు వేస్తే ఆ కోర్టు కేసులకు హాజరు కావడానికి కూడా ఖర్చులు భరించలేక గుడుంబా తయారీదారులు గుడుంబా తయారీని ఇంకా రెట్టింపు చేసేవారు.

వాస్తవానికి కరవు వల్ల వర్షాలు లేక సాగునీరు లేక కరెంటు లేక వ్యవసాయం క్షీణించి ప్రత్యామ్నాయ ఉపాధి లేకపోవడం వలన గుడంబాను ఉపాధి మార్గంగా గిరిజన తండాలలో, గూడేలలో గ్రామాలలో ఎంచుకోవడం జరిగింది. వీరికి మరొక ఉపాధి చూపించాలనే సోయి కూడా గత ప్రభుత్వాలకు లేదు. గుడుంబా తయారీ, రవాణా, అమ్మకం ఒక చట్టబద్ధమైన వ్యాపారం మాదిరిగా అప్పట్లో కొనసాగించారు. ఎవరికి వారు మామూళ్లు లెక్కబెట్టుకున్నారు. పోతున్న ప్రాణాలను గానీ తెగిపడుతున్న తాళిబొట్లను గానీ లెక్కపెట్టలేదు. గుడుంబా వ్యాపారం మూడు పూవులు ఆరు కాయలుగా గత ప్రభుత్వ హయాంలో వెలిగిపోయింది. తెలంగాణ ఉద్యమ సందర్భంలో ప్రతి ఊరు, వాడ తిరుగుతున్న సందర్భంలోనే మన ముఖ్యమంత్రి గారు అప్పటి ఉద్యమనేత ఈ విషయాన్ని గ్రహించారు. గుడుంబా వల్ల భర్త మరణించిన వితంతువుల గోస కళ్లారా చూశారు. గుడుంబాను నిర్మూలిస్తే ఓట్లు రావని తెలుసు. మన ముఖ్యమంత్రి గారికి ఓట్లు ముఖ్యం కావు. ఈ తెలంగాణ సుభిక్షంగా, సంతోషంగా ఉండటమే వారి సంకల్పం కాబట్టి అందుకోసమే తాళిబొట్లు తెగడం, మహిళలు పెడుతున్న కన్నీటి బొట్లు ఆగాలని, అదే విధంగా యువకులలో అకాల మరణాలు ఆపాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రిగారు గొప్ప మనసుతో, మానవతా దృక్పథంతో తీసుకున్న నిర్ణయం ఈ గుడంబా నిర్మూలన కార్యక్రమం. ఇంత గొప్ప పని చేసినందుకు భూమిపైన ఉన్న మహిళలే కాదు దివిలో ఉన్న ముక్కోటి దేవతలు ముఖ్యమంత్రి గారిని దీవిస్తారని నేను ఆశిస్తున్నాను. ఎందుకంటే ఎంతో మంది మహిళలకు ఒక ధైర్యాన్ని ఇచ్చిన ముఖ్యమంత్రి గారు ఎల్లకాలం మాకు అనేక కార్యక్రమాలు చేస్తూ మాకు అండదండగా ఉండాలని మహిళా లోకం తరఫున ఈ సభ ద్వారా నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**12.30 మ.** ముఖ్యమంత్రిగా గారు ఒక ఆదర్శప్రాయమైన విధానాన్ని తీసుకువచ్చారు. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా గుడుంబా నిర్మూలనకు వారు పూనుకున్నారు. కేసులు పెట్టి వేధించ కుండా, జైల్లో పెట్టకుండా, కొట్టకుండా, తిట్టకుండా మంచి మార్గంలో వారి జీవితాల్లో వెలుగులు నింపే ప్రయత్నం చేస్తున్నారు. ఈ గుడుంబాను నిర్మూలన చేస్తామని ప్రకటన చేసి ముఖ్యమంత్రి గారు ఊరుకోలేదు. దీనికి సంబంధించి మంచి డిసిప్లీనరీ కో ఆర్డినేషన్ కమిటీ ఉండాలని రెవెన్యూ, పోలీసు, ఎక్సైజ్ శాఖల సమన్వయంతో జిల్లా స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసి తద్వారా పకడ్భందీగా నిర్మూలన చేయాలని మంచి తలంపు చేపట్టారు. దీనికి తగ్గట్లుగానే జిల్లాల్లో రెగ్యులర్‌గా కలెక్టర్, డెప్యూటీ కలెక్టర్, ఎస్పీ గార్లతో మరియు మండల లెవల్‌లో రెవెన్యూ తహాశీల్దార్ గారితో కలిపి వింగ్‌గా ఏర్పడి, ఎక్కడికక్కడ ప్రణాళికలు సిద్ధం చేసుకొని పక్కాగా గుడుండా నిర్మూలన కోసం పని చేస్తున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారిచ్చిన ఆదేశాలను పాటిస్తూ, మంచి మార్పును తీసుకురావాలని అధికారులు కూడా మంచి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు. ఒక మ్యాప్‌ని తయారు చేసుకొని చాలా క్రూషియల్‌గా ఇబ్బందిగల ప్రాంతాలను రెడ్ మార్క్ చేయడం జరిగింది. రెడ్ మార్క్ అంటే కేవలం మ్యాప్‌లో రంగులు మార్చడమే కాదు. ఏ గ్రామంలో ఈ సమస్య తీవ్రత విపరీతంగా ఉందో, ఆ గ్రామాన్ని గ్రీన్ విలేజ్‌గా మార్చాలనే ధృడ సంకల్పం దీనిలో కనబడుతోంది.

గ్రామాల్లో అవగహన కల్పించడమేకాకుండా, కళా బృందాలతో కూడా అక్కడ కొన్ని కార్యక్రమాలు నిర్వహించి మార్పు తేవడానికి ప్రయత్నం చేశారు. గుడుంబా తయారీలో ముడి సరుకులు అందించే వారు, తయారీదారులు, రవాణా చేసే వారు, దీనిని వాడి వారి ఆరోగ్యాలను పాడు చేసుకునే వాళ్లు ఇన్‌వాల్వ్ అయి ఉంటారు. వీరందరిని తప్పకుండా మార్చాలనే ఉద్దేశంతో కమిటీలన్నీ నిర్దిష్టంగా ప్రణాళికలను సిద్ధం చేసుకొని తద్వారా మార్పు కోసం అనేక రకాలుగా కృషి చేస్తున్నాయి. గతంలో కాలేజీ ఏజ్ పిల్లవాళ్లు కూడా కాలేజీ బ్యాగులను వీపుకు వేసుకొని వెళ్తుంటే, వారిని చూసి కాలేజీలకు, పాఠశాలలకు వెళ్తున్నారని మేము అనుకునే వాళ్లము. కానీ, ఆ బ్యాగుల్లో గుడుంబాకి సంబంధించిన ప్యాకెట్‌లు, గుడుంబా బాటిల్స్‌ని పెట్టుకొని గ్రామాలకు రవాణా చేసినటువంటి ఘోరమైన పరిస్థితి అప్పట్లో ఉండేది.

గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా గ్రామాల్లో గుడుంబాకు అలవాటు పడిన వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం, తయారీదారుల్లో తప్పకుండా మార్పు తేవడానికి వారిపై కేసులు పెట్టడం, అవసరమైతే బెదిరించి వదిలేయడం, మందిలించే కార్యక్రమాలు ఈ కమిటి ద్వారా చేయడం జరుగుతోంది.

సర్పంచ్, గ్రామస్థులందరూ కలిసి గ్రామ సభ ఏర్పాటు చేసి మేము, మా గ్రామంలో గుడుంబా పూర్తిగా నిర్మూలిస్తున్నాము, నిషేధిస్తున్నాము అని ప్లెడ్జ్ తీసుకుంటేనే దానిని గ్రీన్ విలేజ్‌గా ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మార్పు జరిగిన తరువాత కూడా మళ్లీ ఎవరైన గుడుంబా వైపు అడుగులు వేస్తున్నారా అని ఎప్పటికప్పుడు మానిటర్ చేయడానికి వాట్స్‌అప్

టెక్నాలజీని కూడా ఉపయోగించడం జరుగుతోంది. ఈ రోజు చాలా ఎఫర్ట్స్ పెట్టి వుుడి సరుకులు సరఫరా చేసే వారిని, తయారీదారులను, రవాణా దారులపై నిర్దిష్టంగా కేసులు పెట్టి వారిని మంచి మాటలతో మార్చడానికి ప్రయత్నం చేస్తున్నాము. అదే విధంగా ఎవరైన ఈ కార్యక్రమాలు రిపీట్ చేస్తున్నట్లైతే తప్పనిసరిగా వారిపై పిడి యాక్టు పెట్టి వారిని మార్పు దిశగా మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు. కేవలం మా యాదాద్రి-భువనగిరి జిల్లాలోనే దాదాపు 89 మందిపై పి.డి.యాక్టు కేసులు పెట్టడం జరిగింది. మా జిల్లాలో 56 మందికి రీహాబిలిటేషన్ కల్పించడం జరిగింది. ముఖ్యమంత్రి గారు రీహాబిలిటేషన్ కల్పించడం కోసం 157 కోట్ల రూపాయలు కేటాయించారు.

ఈరోజు గ్రామాల, తండాల నుంచి గుడుంబా దయ్యం పారిపోయింది. గ్రామాలు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాయి. ప్రస్తుతం గుడుంబా లేదని సంతోషపడవద్దని ముఖ్యమంత్రి గారికి చెబుతున్నాను. సాధించిన దానికి సంతృప్తి పడితే మళ్లీ మనం మోస పోయినట్లే. ఏ మాత్రం ఏమరపాటుగా ఉన్నా ఆ మహమ్మారి మళ్లీ విజృంభించే అవకాశం ఉందని సభ ద్వారా తెలియజేస్తున్నాను. కావున, ఈ విషయమై నిరంతర పర్యవేక్షణ ఉండాలని కోరుతున్నాను. చాలా వరకు గుడుంబా నిర్మూలన జరిగినా, పక్క రాష్ట్రాల నుంచి అక్కడక్కడ గుడుంబా ప్యాకెట్స్ వస్తున్నాయి. ఆదిలాబాద్, నల్లగొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాల్లో రాష్ట్ర సరిహద్దులు ఉన్నందున అక్కడికి గుడుంబా వచ్చే అవకాశం ఉంది. కావున, సరిహద్దుల్లో పటిష్ట పర్యవేక్షణ చేపట్టి అవసరమగు చర్యలు తీసుకోవాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. రైలు మార్గాల నుంచి కూడా గుడుంబా వచ్చే అవకాశం మెండుగా ఉంది. కావున, ఈ విషయమై కూడా దృష్టిపెట్టాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

గుడుంబా తయారు చేసే మహిళలకు 100 శాతం పునరావాస ప్యాకేజీ ఇవ్వడం వల్ల వారందరూ ఈ రోజు చాలా సంతోషంగా ఉన్నారు. వారి తరఫున ముఖ్యమంత్రి గారికి నేను కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. స్వయం ఉపాధి పొందే విధంగా ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయాల చొప్పున మనం ఈ రోజు వారికి రిహాబిలిటేట్ చేస్తున్నాము. వారికి ఇష్టమున్న రంగంలో అనగా వారు జీవనోపాధి పొందాలనుకుంటున్న విధంగా వారికి 100 శాతం రాయితీతో, రెండు లక్షల రూపాయతో యూనిట్‌ని మంజూరు ఇచ్చి అది గ్రౌండ్ అయ్యే విధంగా చూస్తున్నాము. డైరీ యూనిట్స్, కిరాణా షాపు, టెంట్‌హౌజ్, గొర్రెలు కొనుగోలుకు, ఆటో, జీరాక్స్ అండ్ స్టేషనరీ షాపు, రెడీమేడ్ షాప్, గార్మెంట్ మేకింగ్ యూనిట్స్, ఫుడ్ స్టాల్స్, ఎలక్ట్రికల్ గూడ్స్ సప్లై మొదలైన అంశాల్లో ఏ ప్రత్యామ్నాయ మార్గం ఎంచుకుంటామని తెలియజేసినా, వారికి 100 శాతం సబ్సిడితో 2 లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ వీరిని ఆదుకోగలిగాము. బాధిత కుటుంబ సభ్యులు అనేక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నందున వారి కోసం హెల్త్ క్యాంపులు కూడా నిర్వహించాలని, వారి పిల్లలకు రెసిడెన్షియల్ పాఠశాలల్లో అడ్మిషన్స్ ఇప్పించాలని కోరుతున్నాము. సమూలమైన మార్పు వచ్చే వరకు ప్రభుత్వం ఇదే శ్రద్ధతో ముందుకు వెళ్లాలని విజ్ఞప్తి చేస్తున్నాను. జై తెలంగాణ.

**12.40 మ.**

جناب کوثر محی الدین(Janab Kausar Mohiuddin): اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہتا ہوں کہ آج گڑمبہ کے تعلق سے جو discussion رکھا گیا ہے، یہ گڑمبہ صحت اور معاشرہ کے لئے کوئی کام کی چیز نہیں ہے۔ صرف گڑمبہ ہی نہیں، اس کے علاوہ ڈرگس ہوں یا وائنس ہوں یا سیندی ہو یا آج جو وائٹنر لیتے ہیں، ان سے عوام کے اوپر اور ان کی صحت پر کافی اثر پڑ رہا ہے۔ آج دیکھئے ریاست تلنگانہ کے اندر، کئی اضلاع اور گاؤوں میں گڑمبہ اور ڈرگس کی وجہ سے کئی لوگوں کی جانیں فوت ہو چکی ہیں۔ میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہتا ہوں۔ شہر حیدرآباد میں بھی پچھلے ایک دو مہینے سے لگاتار کمپاؤنڈس، وائنس اور ڈرگس کی وجہ سے کئی نوجوانوں کی زندگی فوت ہوتی جارہی ہے۔ ان چیزوں کی وجہ سے معاشرہ کے اندر ایک قسم کی تبدیلی آتی جارہی ہے۔ آٹھ دن پہلے میرے حلقہ اسمبلی کاروان میں جہاں پر دلت لوگ بستے ہیں، میں اس علاقہ میں گیا تھا۔ وہ جو چیز استعمال کرتے تھے، آج وہ اس کے استعمال سے پیچھے ہٹ رہے ہیں کیونکہ ان کے گھروں میں ان چیزوں کی وجہ سے کئی زندگیاں فوت ہو چکی ہیں۔ میں آپ کے ذریعہ حکومت سے یہ مطالبہ کرنا چاہتا ہوں کہ وہ ان چیزوں پر پابندی لگائے۔ صرف گڑمبہ ہی نہیں، اس کے علاوہ سیندی کے کمپاؤنڈس ہوں یا وائن شاپس ہوں یا ڈرگس ہوں یا وائٹنر جیسی چیزیں ہوں، آپ دیکھئے کہ روز اخبار کے اندر اور ٹی وی پر آپ بھی دیکھتے ہوں گے کہ کئی زندگیاں ان چیزوں کی وجہ سے فوت ہوتی جارہی ہیں۔ خاص طور سے شہر حیدرآباد میں میں آپ کو بتاتا ہوں کہ نامپلی حلقہ اسمبلی میں حبیب نگر پولیس اسٹیشن کے حدود میں کئی کمپاؤنڈس اور وائن شاپس ہیں۔ جو لوگ ان چیزوں کو استعمال کرتے تھے، آج وہ ان کو استعمال کرنے سے پیچھے ہٹ رہے ہیں۔ اس کی وجہ یہ ہے کہ آج وہ محسوس کر چکے ہیں کہ یہ چیزیں ان کی صحت کے لئے اچھی نہیں ہیں اور کئی جانیں فوت ہو چکی ہیں۔ میں آپ کے ذریعہ یہ بتا رہا ہوں کہ معاشرہ میں صرف گڑمبہ ہی نہیں، بلکہ وائنس کو بھی بند کرنا چاہئے، ڈرگس کو بھی بند کرنا چاہئے۔ آج ہماری ریاست تلنگانہ میں کالونیز کے اندر بھی وائن شاپس کا permission دیا جارہا ہے۔ یہ وائن شاپس چاہے کالونیز میں ہوں یا مساجد، منادر، اسکولس وغیرہ کے قریب ہوں، جتنے بھی لائسنس دئے گئے ہیں، ان تمام کو رد کیا جانا چاہئے۔ میں حکومت کو بتانا چاہتا ہوں کہ اس کو ان تمام چیزوں اور عوام کی صحت کے بارے میں سوچنا چاہئے۔ ہم نے اس سے پہلے بھی ہمارے Excise Minister سے وائن شاپس کے تعلق سے نمائندگی کی تھی۔ وائن شاپس کے رولس کے حساب سے وائن شاپس مساجد، منادر، چرچس، اسکولس وغیرہ سے سو میٹر دور ہونے چاہئیں۔ کئی جگہ تو سو میٹر نہیں، بیس میٹر کے اندر ہی ان کو اجازت دی جارہی ہے۔ صرف گڑمبہ ہی کو نہیں، ان وائن شاپس کو بھی بند کرنا چاہئے اور ان پر پابندی لگائی جانی چاہئے۔ چاہے وائٹنر ہو، گڑمبہ ہو یا وائن شاپس ہوں، سیندی کمپاؤنڈس ہوں یا ڈرگس ہوں، ان تمام چیزوں پر پابندی لگانا چاہئے۔ میں آپ کے ذریعہ حکومت کو بتانا چاہتا ہوں کہ کئی علاقوں میں اور خاص طور سے میرے علاقہ میں جو ضیاء گوڑہ مسلخ ہے، وہاں پر کئی جگہوں سے آکر لوگ بکرے بیچتے ہیں، وہاں پر بکرے بیچ کر وائن شاپس میں جاتے ہیں اور اس طرح سے ان کے ہزاروں روپے خرچ ہو جاتے ہیں۔ وائن شاپس اور کمپاؤنڈس کے لئے اجازت دینے سے پہلے یہ نہیں دیکھا جارہا ہے کہ بازو مندر ہے یا مسجد ہے، جس کی وجہ سے عوام میں ایک قسم کی بے چینی محسوس ہو رہی ہے۔ میں آپ کے ذریعہ حکومت کو بتانا چاہ رہا ہوں کہ اس کو عوام کی صحت کے تعلق سے بھی سوچنا چاہئے۔ آپ نے مجھے جو وقت دیا، اس کا میں شکریہ ادا کرتا ہوں۔

جناب ٹی۔ راجا سنگھ (Janab T.Raja Singh): اسپیکر صاحب! آج گڑمبہ کے مسئلہ پر بات کرنے کا مجھے جو موقع دیا گیا ہے،اس کے لئے میں دل سے آپ کا شکریہ ادا کرتا ہوں۔ میرے حلقہ اسمبلی دھول پیٹ میں جتنے بھی لوگ پچھلے ساٹھ ستر سال سے گڑمبہ تیار کرتے ہیں،ان کے rehabilitation کے لئے ہم نے اس سے پہلے بھی کئی بار اسی اسمبلی میں آواز اٹھائی ہے،لیکن آج تک ان کے rehabilitation کے لئے کوئی ٹھوس قدم نہیں اٹھایا گیا ہے۔ جیسے جی او نمبر 216 کے تحت 820 لوگوں کی نشاندہی کی گئی۔ ان 820 لوگوں میں rehabilitation کے تحت دو دو لاکھ روپے صرف 79 لوگوں ہی کو دئے گئے۔ میں نے پچھلی بار بھی آپ کے ذریعہ ہمارے Excise Minister صاحب سے گزارش کی تھی کہ جو لوگ دھول پیٹ میں گڑمبہ تیار کرتے ہیں،ان کے تعلق سے اگر ہم حقیقت میں ان کا rehabilitation چاہتے ہیں تو صرف پیسوں سے ان کا rehabilitation نہیں ہوگا، یہ ہم نے گزارش کی تھی، لیکن ہم نے جتنی بھی بات کی،اس کو بازو رکھ کر اپنی من مانی چلاتے ہوئے دو دو لاکھ روپے دے دو،اپنے ہاتھ دھولو اور رام رام کر دو۔ اس طرح سے ایک rehabilitation کیا گیا۔ اسپیکر صاحب! صرف 820 لوگ نہیں،دو ہزار سے زیادہ لوگ دھول پیٹ میں گڑمبہ تیار کرنے والے ہیں۔ اگر ضرورت ہو تو ہم آپ کو data دیں گے،لیکن ہمارے Excise کے ملازمین کے ذریعہ جو سروے کیا گیا،جن جن لوگوں کے اوپر کیسس ہیں اور جن کے اوپر بانڈ اوور کیا گیا، ان ہی کی نشاندہی کر کے ان کو رکھ لیا گیا،اور ان کے تعلق سے rehabilitation کا کام شروع کرنے کا صرف ایک ڈھونگ کیا گیا۔ ہم Excise کے ملازمین کو بار بار یاد دلاتے گئے کہ پچھلی سرکاروں نے جس طرح سے ڈھونگ کام کیا، جس کو ناٹک کہا جاتا ہے،پچھلی حکومت نے جس طرح سے صرف شو پُٹ اپ کا کام کیا،آپ ویسا کام نہ کریں کیونکہ یہ غریب عوام ہے اور ان کو دوسرا کام نہیں آتا۔ اگر ہمیں حقیقت میں ان کے rehabilitation کا کام کرنا ہے تو دھول پیٹ کے علاقہ میں ابھی بھی پانچ ایکڑ زمین خالی ہے۔ وہاں پر اگر ہم کوئی صنعت قائم کریں گے،تو آپ کے سروے کے حساب سے جتنے بھی لوگ ہیں،اور ہم بھی آپ کو ایک رپورٹ دیں گے،ان سارے کے سارے لوگوں کو اگر ہم وہاں پر کام دیں گے تو ان کے rehabilitation کا کام ایک بہت بڑے پیانہ پر ہوگا۔ یہ ہم نے گزارش کی تھی۔ لیکن مجھے ایسا لگتا ہے کہ جہاں پر بی جے پی کے ایم ایل ایز ہیں،وہاں پر جان بوجھ کر نظر انداز کیا جا رہا ہے، میں ایسا سمجھتا ہوں۔ لیکن میں بار بار یہی گزارش کرنا چاہتا ہوں کہ ہمیں شو پُٹ اپ نہیں کرنا چاہئے کیونکہ وہ عوام بھی غریب ہے۔ اسپیکر صاحب! آج کی تاریخ میں ایسے کئی خاندان ہیں جن کے لئے سو روپے کمانا بھی بہت مشکل ہو چکا ہے۔ آج کئی ایسے خاندان ہیں جہاں چھوٹے بچے جو پہلے اسکول کو جاتے تھے،آج ان کے اسکول بند ہو چکے ہیں،آج وہ چھوٹے چھوٹے بچے کم عمر میں کام کو جا رہے ہیں اور عورتیں باہر کام کو جا رہی ہیں،تو بھی ان کو کام نہیں دیا جا رہا ہے۔ پوچھا جا رہا ہے کہ تم لوگ کون ہو؟ جب کہا جا رہا ہے کہ ہم دھول پیٹ علاقہ کے رہنے والے ہیں،تو کہا جا رہا ہے کہ نہیں، ہم آپ کو کام نہیں دیں گے۔ اس طرح سے ان کو باہر نکالا جا رہا ہے۔ میں ہمارے سی ایم صاحب سے یہی سوال کرنا چاہتا ہوں کہ آپ نے جب دھول پیٹ میں گڑمبہ بند کرنے کا فیصلہ کیا،تو آپ نے اس سے پہلے ان کے rehabilitation کے بارے میں کیوں نہیں سوچا؟ ہمارے سی ایم صاحب نے تو اسی اسمبلی میں ٹھہر کر کہا تھا کہ مجھے معلوم ہے کہ دھول پیٹ کی عوام کی پریشانی کیا ہے، میں دھول پیٹ کی گلی گلی جانتا ہوں،اور میں دھول پیٹ

12.50 మ.

میں آ کر بیٹھوں گا ،ان کے مسائل سنوں گا،اور دس کروڑ نہیں،بیس کروڑ نہیں،سو کروڑ بھی اگر خرچ ہوتے ہیں،تو میں ان کے rehabilitation کے لئے کام کروں گا،ایسا اسمبلی میں ہمارے سی ایم صاحب نے کہا تھا۔ وہ وقت اور آج کا وقت،ساڑھے تین سال ہو گئے اسپیکر صاحب،آج تک کسی قسم کا کوئی rehabilitation کا کام شروع نہیں ہوا۔ میں ہمارے سی ایم صاحب سے کہنا چاہتا ہوں کہ غریب کا درد کیا ہے،آپ جانتے ہیں،لیکن دھول پیٹ کے غریبوں کا درد آپ کو کیوں نہیں دکھائی دے رہا ہے؟ یہ مجھے سمجھ میں نہیں آ رہا ہے اسپیکر صاحب! صاحب،میں آپ کے ذریعہ ہمارے سی ایم صاحب سے گزارش کرنا چاہتا ہوں کہ آپ نے اسمبلی میں ٹھہر کر جو بات کی تھی کہ میں دھول پیٹ میں آؤں گا،ایک بار آپ دھول پیٹ میں آ کر دیکھئے کہ وہاں کی عوام کس طرح سے بھوکی مر رہی ہے۔ چھوٹے چھوٹے بچے بھوکے مر رہے ہیں۔ ان کو کسی طرح کا کوئی کام نہیں مل رہا ہے۔ اور ہمارے Excise کے ملازمین تو بالکل بندوق لے کر گھومتے ہیں کہ کوئی بھی گڑمبہ بیچیں گے تو ہم ان کے خلاف پی ڈی ایکٹ لگائیں گے،بانڈ اوور کریں گے،اور زیادہ سمجھ میں نہیں آیا تو ان کو گولی ماردیں گے۔ اس طرح سے وہاں پر ایک بہت بڑی غنڈوں کی ٹیم گھوم رہی ہے۔ میں یہ کہہ سکتا ہوں۔ میں معافی چاہوں گا اگر میرے لفظوں سے کسی کو تکلیف ہو،لیکن اسپیکر صاحب، یہ درد میں جانتا ہوں کیونکہ ان کے بیچ میں میں پلا بڑھا ہوں، ان ہی کے بیچ میں میری پیدائش ہوئی ہے اور ان ہی کے آشیرواد سے میں ایم ایل اے بنا ہوں۔ انہوں نے مجھے ایم ایل اے بنایا،ان کی ایک ہی بات تھی کہ ہمارے rehabilitation کے لئے تم کو کام کرنا ہے،ہم بھی تبدیلی چاہتے ہیں،ہم بھی گڑمبہ تیار کرنا نہیں چاہتے،ہم بھی کوئی کام کرنا چاہتے ہیں۔ ایسے ان کے الفاظ تھے اسپیکر صاحب،لیکن افسوس کی بات ہے کہ اس حکومت کو ہم نے کئی بار توجہ دلائی اور گزارش کی،لیکن یہ ایک کان سے سن کر دوسرے کان سے نکالنے والی حکومت بن گئی۔ لیکن آج بھی ہمیں ہمارے سی ایم صاحب پر بھروسہ ہے کہ دھول پیٹ کی عوام کا آج جو درد ہے،دھول پیٹ میں آ کر بیٹھ کر ان کے جو بڑے بڑے مسائل ہیں،ان کو حل کریں گے،ایسا مجھے بھروسہ ہے اسپیکر صاحب۔ آج ابھی ہمارے سی ایم صاحب ایوان میں آئے تھے تو میں بہت خوش ہو گیا تھا کہ چلو آج تو دھول پیٹ کی عوام کا کام بن جائے گا لیکن کسی وجہ سے ہمارے سی ایم صاحب چیمبر میں بیٹھے ہوئے ہیں،وہاں بیٹھ کر بھی ہمارے سی ایم صاحب دیکھتے ہیں۔ میں ہمارے سی ایم صاحب سے گزارش کرنا چاہتا ہوں کہ آج آپ دھول پیٹ کی عوام کے بارے میں کوئی پیکیج کا فیصلہ کیجئے۔ اسپیکر صاحب! ساڑھے تین سال ہو چکے ہیں،لیکن آج تک وہاں پر کوئی کام نہیں ہوا۔ صرف 79 لوگوں کو پیسے دئے گئے،یعنی آپ ہی کے سروے کے حساب سے جب آپ نے 820 لوگوں کا سروے کیا،تو ان 820 میں سے صرف 79 لوگوں ہی کو آپ نے کیوں پیسے دئے؟ یہ میں آپ سے پوچھنا چاہ رہا ہوں۔ کیا آپ صرف ان ہی لوگوں کا rehabilitation کرنا چاہتے ہیں؟ اسپیکر صاحب! ایک اور بات یہ ہے کہ دھول پیٹ میں جو لوگ گڑمبہ تیار کرتے ہیں،پچھلی حکومت نے بھی ان کے rehabilitation کے لئے پانچ کروڑ کا ایک پیکیج جاری کیا تھا،لیکن وہ پانچ کروڑ روپے کس کو دئے گئے؟ ان کو دئے گئے جو کاروبار نہیں کرتے، جو دوسرے لوگ ہیں،جو Excise والوں کو مخبر ہیں،ان کو پیسہ دے کر وہ سارے کا سارا پیسہ خرچ کر دیا گیا،اس میں سے بہت سارا refund بھی نہیں آیا۔ پچھلی سرکار نے جو غلطی کی،کیا یہ سرکار بھی وہی غلطی کرنا چاہتی ہے،یہ میں پوچھنا چاہتا ہوں۔ غلطی مت کرو۔ آج پورے تلنگانہ کی عوام کے آشیرواد سے آپ سی ایم بنے۔ اس مرتبہ

اس میں دھول پیٹ کا بھی بہت بڑا تعاون رہا ہے۔ میں بار بار ہمارے سی ایم صاحب سے اور ہمارے Excise Minister سے گزارش کرنا چاہتا ہوں کہ دھول پیٹ میں جو لوگ گڑمبہ تیار کرتے ہیں، آپ ان کے لئے کوئی پیکیج کا فیصلہ کرکے وہاں پر ایک صنعت قائم کریں، کیونکہ آنے والے وقت میں حکومت رہے یا نہ رہے، آنے والے وقت میں لوگ آپ کو یاد رکھیں، ایسا کوئی کام کرو، یہی میں گزارش کرنا چاہتا ہوں۔ مجھے جو موقع دیا گیا، اس کے لئے میں آپ کا شکریہ ادا کرتا ہوں۔

శ్రీ ఆర్.క్రిష్ణయ్య:- అధ్యక్షా, గుడుంబా తయారిని నిషేధించి, గుడుంబా తయారు చేసే వారికి పునరావాసం కల్పించడమనే చర్య హర్షించదగ్గ విషయమని తెలియజేస్తున్నాను. గతంలో ప్రభుత్వాలు గుడుంబా తయారిని సమూలంగా నిషేధించి పునరావాసం కల్పించడానికి తగు ప్రయత్నాలు, చర్యలు తీసుకోలేదు. మన ప్రభుత్వం ఈ చర్యను తీసుకున్నందుకు, దీనిని నిర్మాణాత్మకమైన చర్యగా భావిస్తున్నాము. ఈ సందర్భంగా కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. ప్రభుత్వ అంచనా ప్రకారం తండాలు, మరియు గ్రామాల్లో ఎస్.సి, ఎస్.టి, బి.సిల్లో గుడుంబాను తయారీనే బ్రతుకు తెరువుగా చేసుకుని జీవనాన్ని సాగిస్తున్న మూడు లక్షల కుటుంబాలు వున్నాయి. ముఖ్యమంత్రి గారు వరంగల్ వెళ్లిన ఒక సందర్భంలో చెలించి పోయి గుడుంబాను తయారు చేసేవారు కానీ, గుడుంబాను త్రాగి కుటుంబాలు జీవితాలను నాశనం చేసుకుంటున్నవారు, ఆరోగ్యం పాడై చనిపోతున్న విషయాలన్నీ గ్రహించి పునరావాసానికి రెండు లక్షల ప్యాకేజీ, వంద శాతం సబ్సిడీ ఇవ్వడం మంచి విషయమని తెలియజేస్తున్నాను. ఇప్పటి వరకు గుడుంబా కాచుకునే వారు మూడు నుంచి నాలుగు లక్షల మంది వుంటే, గుడుంబా కేసులు12వేలు వున్నాయి. కాని ప్రభుత్వ పరంగా 5వేల,39 మందికి మాత్రమే పునరావాసం కల్పించాము. సర్వేల పేరుపై ఎక్సైజ్ అధికారులు కాలయాపన చేస్తున్నారు. కనుక గుడుంబా తయారిని యుద్ధప్రాతిపదికన నిర్మూలించాలని, పునరావాసం కల్పించాలంటే వారందరినీ పెద్ద మొత్తంలో గుర్తించాల్సిన అవసరం వుంది. ఈ విషయంలో ప్రభుత్వానికి భారం అనిపిస్తే బ్యాంకులతో కో-ఆపరేషన్ తీసుకుని వారందరికీ పునరావాసం చేసినట్లైతే వారి కుటుంబాలు, బ్రతుకులు బాగుపడతాయి. ప్రభుత్వం అదనంగా వారి పిల్లల చదువుల్ని ప్రోత్సహించడానికి హాస్టళ్లలో, రెసిడెన్షియల్ పాఠశాలల్లో ప్రాధాన్యాన్ని ఇవ్వాల్సిన అవసరం ఉంది. గుడుంబా తయారీ వారికి పునరావాసం కల్పించడం ఒక భాగమైతే, గుడుంబా త్రాగేవారిని శాశ్వతంగా త్రాగనియ్యకుండా చేసేందుకు కొన్ని చర్యలు చేపట్టింది. ఇంకా పెద్ద ఎత్తున ఆ ప్రచార కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉంది. మన వద్ద గుడుంబా తయారిని నిర్మూలించినప్పటికీ, పక్క రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ వంటి ఇతర రాష్ట్రాల నుంచి గుడుంబాను రైళ్లల్లో, లారీల్లో, కార్లలో తెచ్చుకునే అవకాశం ఉంది. కనుక గుడుంబా త్రాగడం చాలా ప్రమాదకరమని, ఆరోగ్యం దెబ్బతింటుందని, పిల్లల భవిష్యత్తు నాశనమవుతుందని, భార్యలకు అర్ధంతరంగా వైదవ్యం సిద్ధిస్తుందనే విషయాలపై ముమ్మరమైన ప్రచారం ప్రభుత్వం తరపు నుంచి చేసిన అది సంతృప్తికరంగా లేదు. కనుక ఇంకా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలను చేయాల్సిన అవసరం ఉంది. ఈ విషయంపై ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ డిపార్ట్‌మెంట్ వారు మరింత శ్రద్ధ వహించి చిత్తశుద్ధితో, గుడుంబా త్రాగేవారిని ఎడ్యుకేట్ చేయాలనే పద్ధతిలో పోవాలి తప్ప ఏదో కార్యక్రమాన్ని చేశామంటే, చేశాము అనే విధంగా చేయకుండా, త్రాగేవారిలో ఎంత పరివర్తన సాధించి పరిణామం చెందారనే అంకిత భావంతో కార్యక్రమాన్ని చేయాల్సిన బాధ్యత ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌పై వుంది. గుడుంబా తయారి చేసే వారిని గుర్తించడంలో ప్రామాణికత, స్టాండర్డ్ ఆఫ్ పారామీటర్ ప్రభుత్వం విధించిన విధంగా కాకుండా గ్రామ సభల్లో ఎన్ని కుటుంబాలు వున్నాయనే విషయం తెలుస్తుంది. గ్రామ సభలు చేపడితే కనుక అన్ని విషయాలు అవకతవకలకు జరగకుండా తెలుస్తాయి. గుడుంబా తయారి చేసే వారికోసం గ్రామాలకు, గూడేలకు వెళ్లినప్పుడు ఒకరు, ఇద్దరిని శ్యాంపిల్‌గా అరెస్ట్ చేస్తున్నారు తప్ప మొత్తం గుడుంబా తయారు చేసే కుటుంబాలను అరెస్ట్ చేస్తే జైళ్లు కూడా సరిపోవు. కేవలం కేసు వున్న వారినే పరిగణనలోకి తీసుకుంటామనే వైఖరి కాకుండా, ఎందుకంటే, కేసులు వున్న వారిని తీసుకుంటే, కేసులు లేని వారు గుడుంబాను తయారు చేస్తారు. కనుక అన్ని కుటుంబాలను గుర్తించి పునరావాసం ఇచ్చినట్లైతే శాశ్వతంగా గుడుంబాను అరికట్టగలుగుతామని తెలయజేస్తున్నాను. అదేవిధంగా గుడుంబా త్రాగేవారికి తాండాలలో, గూడేలలో, బలహీన వర్గాల ప్రాంతాలను, వాడల్లో త్రాగితే వచ్చే పరిణామాలను, దుష్ఫలితాలను అందరికీ విడమరచి చెప్పే విధంగా నాటకాలు, కరపత్రాలు, సమావేశాల ద్వారా విస్తృతమైన ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని సభ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఏవిధంగా ప్రభుత్వం గుడుంబా తయారి నిషేదానికి ముందుకు వచ్చిందో, మద్యపానాన్ని కూడా దశల వారీగా నిషేదిస్తే బాగుంటుందని సభ ద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. మద్యపానాన్ని దశల వారిగా నిర్మూలించాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా ప్రభుత్వానికి ఒక ప్లాన్ ఉండాలి. ఏవిధంగా గుడుంబాను నిషేదించారో, అదే విధంగా రెండు, మూడవ దశలో ఏ విధంగా ఏమి నిషేదించాలనే వాటిపై ప్లాన్డ్ ప్రోగ్రామ్ పెట్టుకుని ఆ విధంగా మద్యాన్ని కూడా పూర్తి స్థాయిలో ఐదు నుంచి పది సంవత్సరాల కాలపరిమితితో కార్యక్రమాన్ని చేపట్టాలని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

1.00 మ.

**శ్రీ సున్నం రాజయ్య:-** అధ్యక్షా, గుడుంబా గురించి మాట్లాడే అవకాశం కల్పించినందుకు మీకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గుడుంబా అనేది చాలా ప్రమాదకరమైనది. దాన్ని నియంత్రించాలని ప్రభుత్వం మంచి చర్య తీసుకున్నది. గ్రామాలల్లో, మారుమూల ప్రాంతాల్లోని వారికి

ప్రభుత్వం సహాయచర్యలు, పునరావాసం కల్పించడం కోసం తీసుకున్న చర్యలు బాగున్నాయి. ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు గుడుంబా విషయంలో నెల్లూరు జిల్లా దూబగుంటలో రోశమ్మ అనే వీర నారి పెద్ద ఉద్యమం చేసి ప్రభుత్వాలు చర్య తీసుకునే విధంగా చేసింది. ఇప్పుడు ప్రభుత్వం తీసుకునే చర్య కూడా మంచి చర్యేనని నేను భావిస్తున్నాను. అయితే ఒకటి రెండు విషయాలు ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తాను. గుడుంబా అనేది చాలా ప్రమాదకరమైనది. దీని వలన ఇళ్లు, ఒళ్లు గుల్లౌవుతుంది. గిరిజన గూడాల్లో తాండాల్లో గుడుంబా వృత్తిగా, జీవనాధారంగా ఉన్నది. తెలంగాణ ప్రభుత్వం గుడుంబాను నియంత్రించాలనీ, వారికి పునరావాసం కల్పించడం కోసం రెండు లక్షల రూపాయలు వారికి ఇవ్వడం జరిగింది. నా నియోజకవర్గంలో నేను కొన్ని చోట్ల నా చేతుల మీదగా వారికి డబ్బును ఇవ్వడం జరిగింది. నల్లబెల్లాన్ని నిషేధించాల్సిందే ఎవరు దాన్ని ఉపేక్షించాల్సిన అవసరం లేదు. తెల్ల బెల్లాన్ని గ్రామీణ ప్రాంతాల్లో పట్టణాల్లో ముఖ్యంగా భద్రాచలం లాంటి పుణ్యక్షేత్రాల్లో నైవేద్యాలకు, పూజలకు ఉపయోగిస్తారు. తెల్ల బెల్లం మెదక్, నిజామాబాద్, బోథ్, కామారెడ్డి ప్రాంతాల్లో బాగా తయారుచేస్తారు. దీనివలన ఒక్క రైతుకు రూ.50వేలు ఆదాయం వస్తుంది. వారికి ఏ విధంగా భరోస ఇస్తారో చెప్పాల్సింగా కోరుతున్నాను. నల్ల బెల్లాన్ని నిషేధించాలి, తెల్లబెల్లాన్ని వాడుకోవాలి.

నా నియోజకవర్గం నుండి ఒక కిలోమీటర్ వెళితే ఆంధ్రప్రాంతం వస్తుంది. అక్కడి ట్రైబల్స్ భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్‌కు వచ్చి గుడుంబాను అమ్ముతుంటే, ప్రభుత్వం, వాళ్లు ఇక్కడి వాసులే అని చెప్పి వాళ్ల మీద కేసులు పెట్టారు. ఇది సరైనది కాదు. ఆ రాష్ట్రంలో నల్ల బెల్లంపై నిషేధం లేదు. స్వేచ్ఛగా అమ్మవచ్చు, త్రాగవచ్చు, పండవచ్చు, ఎగరవచ్చనే విధంగా ఆ ప్రభుత్వం ఉన్నది. కానీ, మన దగ్గర దాన్ని నియంత్రించాల్సిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉన్నది. ఆ పేరుతో అమాయకులైన గిరిజనులపై కేసులు పెట్టి చిత్రహింసలు పెడుతున్నారు. ఇటీవల భద్రాచలంలో కోర్టులో జడ్జిగారు ట్రైబల్ పిల్లలను ఇబ్బందిపెడుతుంటే, వాళ్లను ఇబ్బంది పెట్టవద్దు మన ప్రాంతంలో గుడుంబాను తయారు చేస్తే కేసులు పెట్టండని వారిని గట్టిగా హెచ్చరించాను. మీరందరూ మా ప్రాంతంలో తిరిగారు. రంగారెడ్డి, నల్గొండ, భద్రాది, భూపాలపల్లి, వరంగల్ ప్రాంతాల్లో గుడుంబాను నిషేధించారు. ఇది చాలా మంచి కార్యక్రమం.

గిరిజనులకు వసతి కల్పించాలనే ఉద్దేశంతో గతంలో కీర్తిశేషులు ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు గారు అసెంబ్లీలో ఈ అంశంపై చర్చ జరిపారు. గిరిజనులు, లంబాడాలు, కోయలు గుడుంబాను శుభ కార్యాలకు, కర్మకాండలకు 5 లీటర్ల వరకు వాడుకునేందుకు అనుమతి ఇచ్చారు. గుడుంబా ద్వారా రోజు వృత్తి చేసుకోవడానికి సిపిఎం పార్టీలో ఒక గిరిజనుడుగా నేను వ్యతిరేకం. శుభకార్యాలకు వాడుకోవడానికి ఏమైనా పరిమితి ఉన్నదా అని మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. గతంలో శుభకార్యాలకు గుడుంబాను అనవాయితీగా వాడేవారు. మా తెగళ్లల్లో కొన్ని ఆచార సాంప్రదాయాలు ఉన్నాయి. ఎక్కడికో వెళ్లి శుభకార్యాలకు గుడుంబాను తేవాలంటే వెయ్యి నుంచి రెండు వేల రూపాయల వరకు ఖర్చౌవుతుంది కాబట్టి దానికి ఒక పరిమితి ఇవ్వండి. తెల్లబెల్లానికి పరిమితి ఇవ్వండి. నల్లబెల్లాన్ని నిషేధించండి. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పూర్తిగా మేము సమర్థిస్తాము. గిరిజనుల మీద పెట్టిన కేసులు ఎత్తివేయండి. బెదిరింపులు ఆపాలి. నిర్బంధాన్ని ఆపాలి. ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు ఇస్తామన్నది కాబట్టి వాళ్లకు వెంటనే ఆ డబ్బును ఇచ్చి, ఆ కుటుంబాలను ఆదుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ బానోత్ శంకర్ నాయక్ (మహబూబాబాద్):-** అధ్యక్షా, గుడుంబా నివారణ అంశంపై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చిన మా ప్రియతమ స్పీకర్‌గారికి, గౌరవ పెద్దలు కేసిఆర్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గుడుంబా, సారా అనే పదాలు వినపడితేనే మా మానుకోట పరిసర ప్రాంతాల్లో బలైన ఎంతో మంది పేదకుటుంబాలు నా కళ్ల ముందు బాధతో కనపడిన సంఘటనలు గుర్తుకొస్తున్నాయి. తెలంగాణలో మా మానుకోట జిల్లా వెనుకబడిన జిల్లా, ఒక్క మహబూబాబాద్ నియోజకవర్గంలోనే 500 తాండాలు ఉన్న విషయం మీరందరికీ తెలుసు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 80లక్షల గిరిజనులు 35తెగలుగా విభజించుకొని, ఏజెన్సీ ప్రాంత గిరిజనులు మరియు మైదాన ప్రాంత గిరిజనులుగా విస్తరించి ఉన్నారు. 2001 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 9.9శాతం గిరిజనులు ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణలో 14శాతం గిరిజనులు ఉన్నారు. తెలంగాణలో 37శాతంగా వీరి అక్షరాస్యత ఉన్నది. వీరికి ఒక ప్రత్యేకమైన సంస్కృతి, సాంప్రదాయం, వేషధారణ, భాష ఉన్నది, లిపి లేదు.

కుల ఆచారాల ప్రకారం విలక్షణమైన పద్ధతులను జీవన విధానాన్ని పాటిస్తున్నారు. గత ప్రభుత్వాలు వాళ్లకు నాటుసారా తాగించి వాళ్లను ఓట్ల బ్యాంకుగా వాడుకున్నారు తప్ప, వాళ్ల బాగోగుల గురించి ఏ రోజు ఆలోచించలేదు. మన ప్రియతమ నాయకుడు బడుగు బలహీనవర్గాల ఆశా జ్యోతి, మా గిరిజనుల గురించి ఆలోచించి ఎన్నో కుటుంబాలు బలౌతున్నాయని వాళ్లకు ఏదో రకంగా ఆధారం చూపించాలని వాళ్ల కుటుంబాలకు రెండు లక్షల రూపాయలను ఇస్తున్న విషయం మనందరికి తెలుసు. వీళ్లు ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి వలస వెళ్లకుండా, ఇతర ఆర్థిక వ్యవస్థపై ఆధారపడకుండా, వస్తుమార్పిడి ద్వారా స్వయం ఉపాధి ఏర్పచుకొని జీవించేవారు. కుల ఆచారాల ప్రకారం మద్యం, మాంసాహారాన్ని వినియోగించే పద్ధతి మా గిరిజనులకు ఉంది. గతంలో ప్రభుత్వం ఏలాంటి ఆంక్షలు విధించకుండా స్వయంగా ఇప్పపువ్వు నుండి తయారైన 5 లీటర్ల సారాను వినియోగించుకునే

అవకాశం కల్పించింది. చిన్నపిల్లలను కల్గి ఉన్నవారు, పనికి వెళ్లాల్సి వస్తే కన్నతల్లులు పాలల్లో ఒక్క చుక్క సారాను కలిపి నిద్రపుచ్చేవారు. చాలా మంది ఇలా దుర్భరమైన జీవితాన్ని ఈ రోజు వరకు గడుపుతున్నారు. క్రమేణ అటవి సంపద తగ్గడం, వలసలు అనేవి కొన్ని తెగలు ఏజెన్సీ ప్రాంతాలోనే పరిమితం కావడం. అధికశాతం గిరిజనులు మైదానప్రాంతాలల్లో స్థిరపడడం, ఏజెన్సీ ప్రాంత గిరిజనులు వృత్తిపరమైన పనులకు దూరమై సౌకర్యాలు లేక విష జ్వరాల బారిన పడి సమస్యలతో సతమతమౌతున్న సంగతి మీకు తెలుసు.

1.10 మ. మైదాన ప్రాంతలలో వర్షాధారిత వ్యవసాయ ఉత్పత్తుల వల్ల జీవనం సాగిస్తున్న గిరిజనులు, జీవనం కొనసాగించలేక, తాండాలు, గూడేల నుండి పట్టణాలకు వలస వెళ్తున్న సంఘటనలను మీరు చూశారు. వరంగల్ జిల్లాలలో 1995 నుండి 2011 వరకూ గుడుంబాకి సంబంధించి లక్షా అరవై అయిదు వేల నూట తొంభై కేసులు నమోదైతే, కేవలం ఒక లక్షా అయిదు వేల తొమ్మిది వందల పన్నెండు మందిని అరెస్ట్ చేయగా, 13,395 మందికి శిక్షలు పడ్డాయి. మా సర్వే ప్రకారం 12 వేల మంది మహిళలు వితంతువులుగా మారారు. ఇదే పద్ధతి కొనసాగితే గిరిజన జనాభా తగ్గిపోయే ప్రమాదం ఉంది. కాబట్టి వాళ్లకు స్మాల్ స్కేల్ ఇండస్ట్రీని ఏర్పాటు చేసి, రోజుకు రూ. 300 వచ్చే విధంగా చూడాలి. గుడుంబా బారిన పడి చనిపోయిన వ్యక్తి కుటుంబానికి రెండు లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా క్రింద ఇస్తున్నాము. చాలా మందికి ఆ ఎక్స్‌గ్రేషియా రావడం లేదు. చాలా కేసులు వెలుగులోకి రావలసిన పరిస్థితి ఉంది. వాళ్లను గుర్తించి ఆదుకోవాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. మా మహబూబాబాద్ నియోజకవర్గానికి స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీని ఇప్పించాలని గతంలో ఎక్సైజ్ మినిస్టర్ గారికి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. రెక్కాడితేకాని డొక్కాడని పరిస్థితిలో గిరిజనులున్నారు. కాబట్టి స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీ ఇవ్వాలి. గుడుంబ, నాటుసార తయారీకై వాడే ముడిసరుకు, నల్లబెల్లం, పటికను నిషేధించాలి. గిరిజనులకు జీవనోపాధి కల్పించాలని మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. వారికి పావలా వడ్డీకే రుణసదుపాయం కల్పించాలి. గుడుంబా బారిన పడి చనిపోయిన కుటుంబాలకు రెండు లక్షల రూపాయల నష్టపరిహారాన్ని తప్పక చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. దానితోపాటు గుడుంబా ప్రాభావిత ప్రాంతాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరుతున్నాను. మానుకోటలో లారీలలో గుడుంబాను తరలిస్తుంటే కురివి దగ్గర పట్టుకున్నారు. నల్లబెల్లం, పటికను సరఫరా చేస్తుంటే పట్టుకున్నారు. ఆ లారీల యాజమాన్యంపైన పీడి యాక్ట్ పెట్టాలని సభాముఖంగా కోరుతున్నాను. నల్లబెల్లం, పటికను తక్కువ ధరకు కొని వ్యాపారస్తులు లాభపడుతున్నారు. ధూళ్‌పేటలో అయిదు కోట్ల రూపాయలతో ఫ్యాక్టరీని ఏ విధంగా అయితే ఏర్పాటు చేశారో అదే విధంగా ప్రత్యేకంగా అయిదు వందల తాండాలు కలిగిన మా నియోజకవర్గానికి సంబంధించి ప్రత్యేకంగా ఒక ప్యాకేజీని ఇవ్వాలని మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

**శ్రీ జి. కిషన్ రెడ్డి:–** అధ్యక్షా, మద్యం మత్తులో లక్షలాది కుటుంబాలను కొల్లగొడుతున్న ఈ మహమ్మారి గురించి, ఒక వైపు మాత్రమే మాట్లాడుకొని, మరొక వైపు మాట్లాడకుండా విస్మరిస్తే తెలంగాణ ప్రజలు మనల్ని క్షమించరని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. ఇది సామాజిక సమస్య. ఇటీవల బీహార్ రాష్ట్ర ప్రభుత్వం మద్యపానాన్ని నియంత్రించేందుకు సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంది. రాజకీయాలకు అతీతంగా మనం ఆలోచించాలి. మన రాష్ట్రంలో సుమారు ఇరవై వేలకు పైగా బెల్ట్ షాపులున్నాయి. ఆర్థిక, సామాజిక, సాంఘీక సంక్షోభం మద్యం కారణంగా వస్తోంది. కాబట్టే, గుడుంబాన్ని నియంత్రిస్తున్నాము, నిషేధిస్తున్నాము, అరికడుతున్నాము. దానిపై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న వారికి మనం పునరావాసం కల్పిస్తున్నాము. అదే సమయంలో, మద్యం కారణంగా ఏ రకంగా నష్టపోతున్నారో దానిగురించి మనం చర్చించుకోకపోతే బయట ఉన్న ప్రజలు మనల్ని క్షమించరు. ఆ విషయమై ఈ సందర్భంగా చర్చ జరగాలని కోరుతున్నాను. ఈరోజు అనేక మధ్యతరగతి కుటుంబాలు నష్టపోతున్నాయి. నా అంబర్‌పేట నియోజకవర్గమైన వెళ్లి చూసినా, హైదరాబాద్ సిటీలో ఎక్కడికి వెళ్లి చూసినా, ఏ బస్తీకి వెళ్లి చూసినా అమ్మాయిలు వితంతువులుగా మారుతున్నారు. ఉదయం ఆరు గంటల నుండి సాయంత్రం వరకూ తాగి తాగి పిల్లలు చనిపోతున్నారు. ఇది మన నేరం కాదా? ఇది మన బాధ్యత కాదా? మద్యాన్ని నియంత్రించవలసిన బాధ్యత మనకు లేదా అని అడుగుతున్నాను. హైస్కూల్లో చదువుతున్నప్పుడే హైదరాబాద్‌లో మద్యం తాగుతున్నటువంటి పరిస్థితిని చూస్తున్నాము. హైదరాబాద్ సిటీలో, అనధికార లెక్కల ప్రకారం ముప్పై వేల మంది ఇంజనీరింగ్ చదివే పిల్లలు, ప్రతిరోజు మద్యం తాగుతున్నారు. వారు క్లాసులు ఎగ్గొడుతున్నారు. కొన్ని కాలేజీలలో టీచర్లు, పిల్లలు ఇద్దరూ కలిసి మద్యానికి సంబంధించి పార్టీలు చేసుకుంటున్నారు. ఆ విధమైన మార్పు సమాజంలో వస్తే దానికి ఎవరు బాధ్యులని అడుగుతున్నాను. ఆ పద్ధతిని నియంత్రించవలసిన అవసరం ఉంది. దక్షిణాది రాష్ట్రాలలో చిన్న రాష్ట్రమైన మన రాష్ట్రంలో అత్యధిక ఆదాయం మద్యం ద్వారా వస్తోంది. బెల్ట్ షాపులు లేనటువంటి గ్రామం, బస్తీలు లేవు. ఇంజనీరింగ్ కాలేజి పక్కన కూడా బెల్టు షాపులుంటున్నాయి. మాల్స్, సూపర్ బజార్లల్లో కూడా మద్యం అమ్మాలని ప్రయత్నం చేస్తున్నారు. మధ్యతరగతి ప్రజలు పెద్దఎత్తున ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక అసెంబ్లీ నియోజకవర్గంలో మద్యం కారణంగా ఒక బస్తీలో ఎంత మంది చనిపోతున్నారో మీరు సర్వే చేయించాలని కోరుతున్నాను. మనం గుడుంబా గురించి మాట్లాడుతున్నాము. గుడుంబాను

అణచివేస్తున్నాము, అందుకు అభినందనలు. ప్రభుత్వం లైసెన్స్ ఇచ్చిన మద్యం దుకాణాల ద్వారా సరఫరా చేస్తున్న మద్యం వల్ల ఎంత మంది చనిపోతున్నారో చూడాల్సిన బాధ్యత కూడా మన మీద ఉంది. మద్యానికి సంబంధించి ముప్పై అయిదు వేల నుండి నలభై అయిదు వేల కోట్ల రూపాయల టర్నోవర్ ఈ సంవత్సరం రాబోతుంది. ఉత్తర్‌ప్రదేశ్ లాంటి పెద్ద రాష్ట్రాల కంటే ఎక్కువ టర్నోవర్ మన రాష్ట్రంలో అవుతుందంటే ఏ రకమైన ప్రమాదంలో ఉన్నామో తెలుసుకోవాలి. హైదరాబాద్‌లో "గోల్డెన్ అవర్స్" అంటే ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకూ అన్నమాట. ఆ సమయంలో బార్లలో ముప్పై శాతం సబ్సిడీ ఇస్తారు. "హ్యాపీ అవర్స్" అంటే మధ్యాహ్నం 1.00 గంట నుండి సాయంత్రం 4.00 గంటల వరకూ అన్నమాట, ఆ సమయంలో ఒక సీసా కొంటే ఇంకొక సీసా ఫ్రీగా ఇస్తారు. పంజాగుట్టలో రమ్య అనే అమ్మాయి కాలేజ్ ఎగ్గొట్టి, తాగి, కారు నడుపుతూ యాక్సిడెంట్‌లో చనిపోయింది. ఎల్‌బీ నగర్‌కి చెందిన సంధ్య అనే అమ్మాయి ఆ విధంగానే చనిపోయింది. రింగ్ రోడ్డుపై ఎంత మంది చనిపోతున్నారో చూడవలసిన అవసరం ఉంది. శాసన సభ సమావేశాలల్లో ఈ గుడుంబాకి మాత్రమే చర్చను పరిమితం చేసుకుంటే హైదరాబాదులో ఎంత మంది ఇబ్బందులకు గురౌతున్నారో, వాళ్ల మనల్ని క్షమించరని మనవి చేస్తున్నాను.

1.20 గం. **శ్రీ నాయిని నర్సింహారెడ్డి:-** అధ్యక్షా, కిషన్‌రెడ్డి గారు చక్కటి ఉపన్యాసం చేస్తున్నారు. వారికి ధన్యవాదాలు. ఇదే ఇష్యూను కేంద్ర ప్రభుత్వం దగ్గర రిప్రజెంట్‌చేసి ప్రధానమంత్రి గారిని ఒప్పించి దేశం మొత్తంలో ఇలాంటి పరిస్థితి లేకుండా చేస్తే చాలా సంతోషం. ఆయనకు పూలదండ వేసి సత్కరిస్తాము. బిజెపి ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలలో మద్యం అమ్మడం లేదా? ఆయా రాష్ట్రాలలో నష్టం జరగడం లేదా? ఇది కేవలం తెలంగాణ రాష్ట్రానికే వర్తిస్తుందా అని అడుగుతున్నాను.

**శ్రీ జి. కిషన్‌రెడ్డి:-** అధ్యక్షా, ఇది రాజకీయపరమైన అంశం కాదు సామాజికపరమైన సమస్య అని చెప్పాను. ఎక్సైజ్ అనేది కేంద్ర ప్రభుత్వం పరిధిలో లేదు. జిఎస్‌టి పరిధిలో కూడా లేదు. బీహార్ రాష్ట్రం వారు సొంతంగా నియంత్రించుకున్నారు. మిగతా రాష్ట్రాలతో పోల్చి చూసినట్లైతే మన రాష్ట్రంలో మద్యం అమ్మకాలు అత్యధికంగా ఉన్నాయి. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు మద్యం షాపులు అందుబాటులో ఉంటున్నాయి. వైన్ షాపులో పర్మిట్ రూం ఉంటున్నందున అది రాత్రి 2 గంటల వరకు తెరిచి ఉంటుంది. కాబట్టి ఈ అంశాలను శాసనసభలో చర్చించి భావితరాలను కాపాడుకునే బాధ్యత మనందరిపైన ఉన్నది తప్ప ఇది బిజెపికో, టీఆర్ఎస్‌కో, కాంగ్రెస్‌కో సంబంధించినది కాదు. W.H.O. కూడా ఈ విషయం పట్ల చాలా దృష్టికేంద్రీకరించింది. మానవ సంపద అనేది వారు పనిచేసే పని గంటల మీద ప్రభావం చూపుతుంది. ఉత్పత్తి రంగం దెబ్బ తింటున్నది. బెల్టు షాపులు ఉదయం 6 గంటలకే తెరవడం వలన ప్రజలు తాగి ఇబ్బందులకు గురవుతున్నారు. తాగుడువల్ల పక్షవాతం, క్షయ, హైపర్‌టెన్షన్ వంటి రోగాలు వస్తున్నాయని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. మన దగ్గర జరిగే యాక్సిడెంట్లలో 25 శాతం మద్యం తాగి వాహనాలను నడపడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయి.

ఈ సందర్భంలో హైకోర్టు చెప్పిన మాటను గుర్తు చేస్తున్నాను. "తప్పతాగి మోటారు వాహనాన్ని నడిపేవాడు ఆత్మాహుతికి సిద్ధపడ్డ ఉగ్రవాది లాంటివాడు" అని హైకోర్టు వ్యాఖ్యానించింది. అదే రకంగా ఇది మహిళలకు సంబంధించిన విషయం. తప్పతాగి భర్తలు కొట్టే దెబ్బలు, హింస భరించలేక మహిళలు పెట్టే రోదనలు, ఆర్తనాదాలు మనందరం అర్థం చేసుకోవాల్సిన అవసరమున్నది. పసి పిల్లల ముందు భర్త తాగి వచ్చి భార్యను కొడుతున్నాడు.

మన రాష్ట్రంలో అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. అవి ఉపాధి హామీ కావచ్చు, పెన్షన్స్ కావచ్చు ప్రభుత్వం కుడిచేతితో ఇచ్చి ఎడమ చేతితో తీసుకుంటున్నది. అంటే వారి వద్ద నుంచి ప్రభుత్వం డబ్బులు తీసుకొని మద్యం బాటిల్ వారి చేతులో పెడుతున్నది. కాబట్టి దీని గురించి మనందరం కలిసి రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి. నేను మద్యనిషేధం అమలు చేయమని చెప్పడం లేదు కానీ మద్యాన్ని ఏ రకంగా నియంత్రించొచ్చు అనేది చూడాలి. మద్యం దుకాణాలను పాఠశాలల పక్కన పెట్టొందంటే ఆ పాఠశాల వెనుకనే మద్యం షాపులు పెడుతున్నారు. టెక్నికల్ పాయింట్లు అని చెప్పి మనం పెట్టుకున్న నియమాలను మనమే తూట్లు పొడుస్తున్నాము. ఈ సభలో ఉండే చాలామంది శాసనసభ్యులు వారి వారి నియోజకవర్గాలలోని మద్యం షాపుల ఏర్పాటు గురించి ఉత్తరాలు ఇచ్చారు. మేం ఇచ్చిన ఏ ఒక్క ఉత్తరాన్ని కూడా ఎక్సైజ్ శాఖ కన్‌సిడర్ చేయడం లేదు. ఎక్సైజ్ శాఖ నియమ నిబంధనలను పట్టించుకోనందున ఆ వైన్ షాపుల వలన ఇబ్బంది పడుతున్న బస్తీవాసులు, మహిళలు ముందుకొచ్చి వారి బస్తీలో వైన్ షాపు వద్దని గొడవ చేసినప్పుడు కచ్చితంగా అక్కడ వైన్ షాపు ఏర్పాటు చేయకుండా చూడాల్సిన బాధ్యత ఎక్సైజ్ శాఖ మీద ఉన్నది.

ఖచ్చితంగా ఈ రాష్ట్రంలో మద్యాన్ని నియంత్రించాలి. ఈ ప్రభుత్వం మద్యం ద్వారా రూ.27వేల కోట్లు రావాలనే టార్గెట్ పెట్టుకున్నది. ఈ రకంగా మద్యం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం రావాలనుకుంటే లక్షలాది కుటుంబాలు పతనమైపోతుంటే, అనేక మంది ఆడబిడ్డలు భర్తను కోల్పోయి అనారోగ్యానికి గురవుతుంటే ఇది మంచి సంప్రదాయం కాదు. కచ్చితంగా ప్రభుత్వం ఈ విషయంలో ఆలోచనచేసి మద్యం విషయంలో మనకు మనమే నియంత్రణ చర్యలు చేపట్టాలి. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అనేక విషయాలలో నంబర్ వన్‌గా ఉన్నది. తెలంగాణ చాలా గొప్ప రాష్ట్రం, మంచిగా అభివృద్ధి చెందుతున్నదని మన

ముఖ్యమంత్రి గారు చెబుతారు. కాబట్టి మద్యాన్ని నియంత్రించి దేశంలో ఒక ఆదర్శ రాష్ట్రంగా తెలంగాణను నిలబెట్టి తెలంగాణ ప్రజలను ఈ మద్యం మహమ్మారి నుంచి రక్షించాల్సిన బాధ్యత మన తెలంగాణ ప్రభుత్వం మీద మరియు మనందరి మీద ఉన్నదని తెలియజేస్తున్నాను.

**శ్రీ టి. పద్మారావు** (అబ్కారీ శాఖ మంత్రి):- అధ్యక్షా, గుడుంబా నియంత్రణ అని గతంలో చాలా ప్రభుత్వాలు వచ్చాయి కానీ ఏ ప్రభుత్వం కూడా ఈ రాష్ట్ర ప్రజలను పట్టించుకోలేదు. దీని గురించి చాలామంది మేధావులు, కొన్ని యూనివర్సిటీల ప్రొఫెసర్లు ఇంకా ఇతరత్రా ఎన్జీఓలు కూడా గుడుంబా మీద చాలా నివేదికలు ఇచ్చారు. వాటన్నింటిని బుట్టదాఖలు చేసిన సందర్భాలున్నాయి. గౌరవ సభ్యులు మద్యం ద్వారా ప్రభుత్వానికి రూ.27వేల కోట్ల టార్గెట్ ఉన్నదని చెప్పారు. అదంతా తప్పుడు సమాచారం. గతంలో తెలుగు యూనివర్సిటీ, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్లు బట్టు రమేష్, భద్రూ నాయక్ గార్ల నాయకత్వంలోని విద్యావేత్తలు గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు ఇందిరా క్రాంతి పథం ఆధ్వర్యంలో గుడుంబా ప్రభావంపై అధ్యయనం చేశారు. 2005, ఏప్రిల్, జూన్ నెలల మధ్య అనేక గ్రామాలు, తండాలలో తిరిగి అధ్యయనం చేసి ప్రభుత్వానికి గుడుంబాను అరికట్టకపోతే గ్రామాలు వల్లకాడుగా మారుతాయని, వితంతువుల సంఖ్య పెరుగుతుందని, అనేక సామాజిక సమస్యలు తలెత్తుతాయని నివేదించారు. కానీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నివేదికను బుట్ట దాఖలు చేసింది తప్ప గుడుంబా తయారీని అడ్డుకోలేదు. ఈ రాష్ట్ర ప్రజల క్షేమాన్ని కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. కానీ మా ప్రభుత్వం కేసీఆర్ గారి నాయకత్వంలో ఉన్న ప్రభుత్వం ఒక దృఢ సంకల్పంతో గుడుంబాను అణచివేయాలని మంచి కార్యక్రమం చేపట్టినందుకు ఈ సభలో కూడా మా ప్రభుత్వాన్ని చాలామంది సభ్యులు హర్షించినందుకు వివిధ రాజకీయపక్ష సభ్యులందరికీ నా తరపున, ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

రాష్ట్రంలో ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నాం. వాటిని వినియోగించుకోవాల్సిన వారు గుడుంబాకు బానిసలై చాలామంది మరణించడం, మరికొంత మంది జీవచ్ఛవం మాదిరిగా మారుతున్నారు. ఇందులో అన్ని కులాల వారు, అన్ని ప్రాంతాల వారు ఉన్నారు. గుడుంబా అనర్థాలకు పల్లె, పట్టణం అనే తేడా లేదు. గుడుంబా వల్ల అనేక సామాజిక అనర్థాలు, బాల కార్మికులు, నిరక్షరాస్యత, బాల్య వివాహాలు, పేదరికం, టి.బి, ఎయిడ్స్ వంటి వాటికి గురవుతున్నారు. శారీరకంగా బలహీనం, ఏ పనీ చేయలేకపోవడం, 20, 25 సంవత్సరాల లోపు మహిళలు వితంతువులుగా మారడం, మరీ గిరిజన ప్రాంతాలలో అయితే 80 శాతం, 90 శాతం మంది మహిళలు వితంతువులు అవుతున్న దుస్థితి ఏర్పడి కుటుంబ భారమంతా ఆ మహిళల మీద పడటమే కాకుండా పిల్లల పోషణ కోసం మళ్లీ అవస్థలు, జీవనం సాగించడం కోసం పడే బాధలు వర్ణనాతీతం. పిల్లలు సరైన రీతిలో పెరగడం లేదు. దీనివలన మరొక తరం కూడా నాశనమయ్యే దుస్థితి ఉన్నది. భర్త గుడుంబా బారిన పడి చనిపోయినా విధిలేక ఆ వితంతువులు మళ్లీ అదే గుడుంబా తయారీలోనే వారి జీవితం సాగిస్తున్నారు. గుడుంబా తయారీదారుల పరిస్థితి చాలా దారుణంగా మారింది. గుడుంబా తయారీ, అమ్మకం, కేసులు, అరెస్టులు, జైలు, జరిమానా, బెయిలు, విడుదల అయిన వారు కూడా కనీసం పది పదిహేను సార్లు జైలు వెళ్లొచ్చినవారు కూడా ఉన్నారు.

**1.30 మ.** గుడుంబా నిర్మూలనకై గతంలో పక్కాగా పని జరగలేదు. గుడుంబా తయారీ, రవాణా, అమ్మకం ఒక మాఫియాగా మారింది. గుడుంబా వ్యాపారం దేదీప్యమానంగా వెలిగిపోయింది. అధికారులకు, రాజకీయ నాయకులకు మామూళ్లు కూడా పోయేవి. గతంలో గుడుంబా తయారీ ఒక పద్ధతిలో సాగేది. గుడుంబా తయారీదారులను కూడా బాధ్యులుగా గుర్తించాము. కేవలం ఎక్సైజ్ శాఖ మాత్రమే కాకుండా రెవెన్యూ, ఎక్సైజ్, పోలీసు శాఖల మిగతా అన్ని శాఖల భాగస్వామ్యంతో సంయుక్తంగా కార్యాచరణలు రూపొందించి జిల్లాల వారిగా కలెక్టర్లు, ఎస్పీలు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ లతో సమావేశాలు నిర్వహించాము. 01.02.2015 గుడుంబా పై యుద్ధం ప్రకటించాము. గుడుంబా తీవ్రత ఎక్కువౌతున్న ప్రాంతాలపై దృష్టి సారించాము. భయభ్రాంతులకు గురిచేయకుండా మార్పు తేవడానికి ప్రయత్నించాము.

సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు, గ్రామపెద్దలు, తండాపెద్దలు, ఊర్ల పెద్దల భాగస్వామ్యంతో గ్రామ సభలు నిర్వహించి, ప్రతిజ్ఞలు చేయించాము. గ్రామాల్లో, తండాల్లో ప్రజలని ఒప్పించిన తరువాత గుడుంబా రవాణా మాఫియాపై ఉక్కుపాదం మోపాము. ఈ మాఫియా సభ్యులను గుర్తించి ఎక్కడికక్కడ అరెస్ట్ చేశాము. గుడుంబా తయారీదారులకు మరియు అమ్మకం దారులకు ఉన్న దారులన్ని మూసేశాము. బాగా రాటుతేలిన 89 మందిపై పిడి యాక్టు పెట్టి, జైల్లో పెట్టాము. చాలామందిని బైండోవర్ చేశాము. పునరావాసానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఉపాధి కోసం గుడుంబా తయారు చేస్తున్నారనే సానుభూతితో వ్యవహరించాము. వారికి మరొక ఉపాధి కల్పిస్తే ఈ పని చేయరని భావించాము. వారి జీవనోపాధి కోసం ప్రత్యేక విధానాన్ని రూపొందించి జీ.ఓ విడుదల చేశాము. గుడుంబా పై ఆధారపడి జీవించే వారి కుటుంబాలను గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. వారు చేయదగ్గ పనిని ఎంచుకునే స్వేచ్ఛ కూడా వారికి ఇవ్వడం జరిగింది. కిరాణ దుకాణాలు, బర్రెలు, గొర్రెలు, లేడీస్ ఎంపోరియం, బట్టల దుకాణాలు, గాజుల దుకాణాలు, ఆటోలు, హోటల్స్, టెంట్‌హౌజ్ పనులకు గాను రూ. రెండు లక్షల వరకు బ్యాంకులతో సంబంధం లేకుండా ఆర్థిక సహాయం చేయడం

జరిగింది. పునరావాస పథకం అమలు తీరుని, మళ్లీ గుడుంబా తయారు చేస్తున్నారనే తీరుని ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరుగుతోంది. గుడుంబాను 98 శాతం నిర్మూలించడం జరిగింది. గతంలో ఏ ప్రభుత్వం, ఎన్నడూ చేయని విధంగా కేసీఆర్ గారి నాయకత్వాన నడుస్తున్న ప్రభుత్వం మాత్రమే ఈపని చేయగల్గిందని ఖచ్చితంగా ధృడసంకల్పంతో చెబుతున్నాను.

మన రాష్ట్రంలోని 10,482 రెవెన్యూ గ్రామాలకు గాను 10,263 గ్రామాల్లో అనగా 97.9 శాతం గ్రామాల్లో గుడుంబాను నిర్మూలించడం జరిగింది. 1,769 అర్బన్ బాడీలకు గాను, 1,049 అర్బన్ బాడీలో అనగా 98.8 శాతం గుడుంబాను నిర్మూలించడం జరిగింది. 158 కోట్ల రూపాయలతో 5,638 గుడుంబా తయారీదారులకు పునరావాసం కల్పించడం జరిగింది. 2,203 ఎస్టీ లబ్దిదారులు, 1,033 ఎస్సీ లబ్దిదారులు, 2,305 బిసి లబ్దిదారులు, ఇతరులు 97 మంది లబ్దిదారులు ఉన్నారు. గుడుంబాపై ఉక్కుపాదం మోపాలని ముఖ్యమంత్రి గారు వరంగల్‌లో తీసుకున్న నిర్ణయానికి ఆనాడే బీజం పడింది. దీనిపై ఇప్పుడు మరియు ఇక ముందు కూడా ఉక్కు పాదం మోపుతాము. ఖచ్చితంగా దానిని కంట్రోల్ చేస్తాము.

హైదరాబాదు నగరంలో గుడుంబానే కాకుండా కల్లు కాంపౌండ్, వైన్ షాపులని, డ్రగ్స్‌ని బంద్ చేయాలని ఎంఐఎమ్ పార్టీకి చెందిన గౌరవ సభ్యుడు కౌసర్ మొయినుద్దీన్ గారు కోరారు. టెంపుల్స్, పాఠశాలల దగ్గర ఉన్న వైన్ షాపులని ఎత్తివేయాలని కోరారు. గుడుంబాని సంపూర్ణంగా నియంత్రించడం జరుగుతుంది. గుడి, బడి దగ్గర ఉన్న వైన్ షాపులను రూల్ ప్రకారం తప్ప ఇతరత్ర అనుమతించరు. ఎక్కడైన డివైడర్ ఉంటే దాని చుట్టూ తిప్పాలని ఎక్సైజ్ యాక్టులో ఉంది. చట్టాన్ని మార్చుకోవాలే తప్పా ఎక్సైజ్ శాఖపై, శాఖ మంత్రిపై అధికారులపై నిందలు మోపకూడదు. మీరంతా కలిసి రండి తప్పకుండా చట్టాలు మార్చుకుందాము, వద్దని చెప్పడం లేదు. డివైడర్ ఉన్న చోట నుంచి మనం పోతే చుట్టూ తిరిగి వెళ్తాము. వైన్ షాపుకు మాత్రం ఫ్లైఓవర్ మీదుగా పోవాలని సోదరులు చెబుతారు ఇదేమి పద్ధతి. ఇది కేవలం ప్రభుత్వానికో, ముఖ్యమంత్రి గారికో, ఎక్సైజ్ శాఖ మినిస్టర్ గారికో, కేవలం ఏ ఒక్కరికో సంబంధించింది కాదు.

గుడుంబాను నిర్మూలన చేయడానికి ప్రభుత్వం మీతో కచ్చితంగా కలిసి పని చేస్తుంది. సామాజికంగా మనందరం కలిసి దీనిని నిర్మూలిద్దాము. మీరు కూడా సూచనలు ఇవ్వండి. ఖచ్చితంగా గుడుంబాను తగ్గించే ప్రయత్నం చేద్దాము. 60-70 సంవత్సరాల వయస్సు ఉన్న వారు గుడుంబా తయారీని మానివేసినప్పటికీ వారికి పునరావాసం సరిగా కల్పించలేదని రాజాసింగ్ ఎమ్మెల్యే గారు తెలియజేశారు. వయస్సుకు సంబంధం లేదు. అలాంటి విషయాలను ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకురండి. ఖచ్చితంగా వారికి పునరావాసం ఏర్పాటు చేస్తాము. వాళ్లని ఎట్టిపరిస్థితుల్లో వీధుల పాలు కానివ్వము. ధూల్‌పేటలో 5 ఎకరాల ఖాళీ స్థలం ఉందని తెలియజేయగా మేము కూడా కమిటెడ్‌గా ఉన్నామని ఎమ్మెల్యే గారికి తెలియజేయడం జరిగింది. ఆ ఖాళీ స్థలంలో ప్రభుత్వం తరఫున ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోంది. అక్కడ చేతి వృత్తుల లేదా మరో ఇండస్ట్రీని ఏర్పాటు చేస్తే వారికి శాశ్వత ఉపాధి లభిస్తుందని చెప్పడం జరిగింది. ఈ సమావేశాల తరువాత ఒకసారి .....

(సభ్యులు కిషన్ రెడ్డి గారు సమావేశ తేదీని తెలియజేయాలని కోరడం జరిగింది.)

**శ్రీ టి. పద్మారావుః-** తేదీని ఎలా చెప్పగల్గుతాను. ఖచ్చితంగా మేలు చేసే ఉద్దేశం ఉంది. త్వరలోనే చేసే ప్రయత్నం చేస్తాము. మా సోదరి సునీత గారు కూడా ఒక ప్రశ్న వేశారు. గుడుంబా నిర్మూలించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపినందుకు సంతోషిస్తున్నాను. ప్రభుత్వం చేసిన దానికి ఆడకూతురుగా నువ్వు ధన్యవాదములు తెలియజేశావు.

(అంతరాయం)

గౌరవ శాసనసభ్యులు చెప్పిన విధంగా గుడుంబా నిర్మూలనను తప్పకుండా పర్యవేక్షించడం జరిగింది. 89 మందిపై పిడి యాక్టు క్రింద అరెస్ట్ చేయడం జరిగింది. గుడుంబాను నిర్మూలించడం జరుగుతుంది. పునరావాసం కల్పించడం చిత్తశుద్ధితో చేయడం జరుగుతోంది. కేసులు లేని వారికి కూడా పునరావాసం కల్పించడానికి తప్పకుండా పరిగణనలోకి తీసుకుంటాము. తండాల్లో గుడంబాను వృత్తిగా చేపట్టడం జరిగిందని, గుడుంబా తయారికి సంబంధించిన నల్ల బెల్లాన్ని నియంత్రించాలని, తెల్ల బెల్లంను మాత్రం నియంత్రించ వద్దని సున్నం రాజయ్య గారు తెలియజేశారు. తెల్ల బెల్లాన్ని మేము ఎక్కడ నియంత్రించలేదు. నల్లబెల్లంతో గుడుంబా తయారు చేయద్దొని చెప్పినప్పుడు నల్లబెల్లం ఆపివేసిన సందర్భంలో తెల్ల బెల్లంతో కూడా గుడుంబా తయారు చేస్తారు. ఆ విషయం సోదరునికి తెలుసో తెలియదో నాకు మాత్రం తెలియదు. సంప్రదాయాల్లోనే మన పుట్టుక ఉంది. పండుగల సందర్భంలో తెల్ల బెల్లాన్ని మనందరం వాడుతాము. ఆ తెల్లబెల్లం ఎక్కడైతే మిస్‌యూజ్ జరిగిందో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందే తప్పా దుకాణంలోపల తెల్లబెల్లం అమ్మితేనో, అక్రమంగా తెల్ల బెల్లం అమ్మారని వారిపై కేసులు పెట్టి వాళ్లను రిమాండ్‌కు పంపడం జరగలేదు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకున్నాము. తప్పు చేయని వారిపై ఎటువంటి కేసులు పెట్టలేదు.

**1.40 మ.** ఎనభై శాతం గిరిజన ప్రజలు గుడుంబాపైనే ఆధారపడి ఉన్నారు. కాబట్టి, గుడుంబా కేసుల్లో ఉన్న వారికి కూడా పునరావాసం కల్పించాల్సిందిగా గౌరవ శాసన సభ్యులు శంకర్ నాయక్ గారు అడిగారు. వారు చెప్పిన విధంగా కేసులు లేని వారికి కూడా

పునరావాసం కల్పించడం జరుగుతుంది. బైండోవర్ అయిన వారిని ఫస్ట్ ఫేజ్‌లోను, బైండోవర్ కాని వారిని సెకెండ్ ఫేజ్‌లోనూ, ఇంకా ఆ వృత్తిపై ఆధారపడి జీవించే వారిని థర్డ్ ఫేజ్‌లోను తీసుకుందామని ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చింది. మొట్టమొదటగా బైండోవర్ అయిన వారిని, ఇతరత్రా వ్యాపారస్థులను, ఒక పర్సెంటేజ్ ప్రకారం ఫస్ట్ ఫేజ్‌లో తీసుకుని డబ్బులు అందజేయడం జరుగుతుంది. మీరు చెప్పిన విధంగా ప్రభుత్వం వారికి కూడా జీవనోపాధి కలుగజేస్తుందని తెలియజేస్తున్నాను.

జంట నగరాల్లో ఒకటైన హైదరాబాదులో ఉన్న ధూళ్‌పేట ప్రాంతం తెలియని ప్రజలు ఉండరు. అక్కడి పరిస్థితులు క్షుణ్ణంగా నాకు బాగా తెలుసును. అక్కడి ప్రొడక్షన్ ఏమిటి, ట్రాన్స్‌పోర్టర్స్ ఏమిటి, సేల్స్ ఎక్కడ జరుగుతాయి అనే విషయాలన్నీ నాకు తెలుసు. 30 సంవత్సరాల క్రితం ధూళ్‌పేటలో జరిగిన ప్రొడక్షన్‌కి సంబంధించి సికింద్రాబాదులో ఒక ప్రాజెక్టే నడిచేది. ధూళ్‌పేట్ వాళ్లకు స్పెషల్ ప్యాకేజి ఇవ్వడం జరుగుతుంది. ఈరోజు మీరు అడిగిన ప్రశ్నకు జవాబు చెప్పి, బయటకు పోయిన తరువాత చేతులు దులుపుకునే ప్రభుత్వం కాదు మాది. ఈ ప్యాకేజ్ విషయమై మిమ్మల్ని కూడా ముఖ్యమంత్రి గారి వద్దకు తీసుకు వెళ్లి, చర్చించి, ముఖ్యమంత్రి సూచన మేరకు వారికి స్పెషల్ ప్యాకేజి కచ్చితంగా ఇవ్వడం జరుగుతుంది.

**డా. కె.లక్ష్మణ్ :-** అధ్యక్షా, గుడుంబా నియంత్రణ విషయంలో మంత్రి గారు చాలా సుదీర్ఘంగా సమాధానం చెప్పడం జరిగింది. ఈ ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే శాఖ అబ్కారీ శాఖ. .

**శ్రీ టి. హరీష్ రావు :-** లక్ష్మణ్ గారూ, ముగ్గురు సభ్యులకు బి.జె.పి. పార్టీ తరఫున మాట్లాడే అవకాశం ఇచ్చాము. అందుకు గాను మంత్రి గారు సమాధానం చెప్పారు. ఒకట్రెండు నిమిషాల్లో సూటిగా ఏదైనా క్లారిఫికేషన్ అడిగితే మంత్రి గారు సమాధానం చెప్తారు. మరల వారు మొదటి మెంబర్ మాట్లాడుతున్నట్లు ఉపన్యాసాలు ఇస్తే కష్టము కదా సర్.

**డా. కె.లక్ష్మణ్ :-** అధ్యక్షా, నేను ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఊరూరుకీ మద్యాన్ని సరఫరా చేసే ప్రభుత్వానికి ఆదాయాన్ని సమకూర్చే శాఖ ఏదైనా ఉంది అంటే అది అబ్కారీ శాఖ. మా సభ్యులు కిషన్ రెడ్డిగారు మద్యం నియంత్రణను గుడుంబాతో ఎందుకు పోల్చారంటే, గుడుంబా అరికట్టడంలో మీరు ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ మద్యాన్ని నియంత్రించకుండా ఊరూరా మద్యాన్ని సరఫరా చేయించి గుడుంబాను అరికడుతున్నామని అంటున్నారు. మద్యానికి అలవాటు పడిన వాడు ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ మద్యాన్ని కొనుగోలు చేసే పరిస్థితుల్లో లేక మరల గంజాయి, డ్రగ్స్, గుడుంబా వంటి వాటికి అలవాటు పడుతున్నారు. ఈ విధంగా ఒకదానికొకటి లింక్ ఉంటుందని మా సభ్యులు చెప్పదలచుకున్నారు. ఈ విషయాన్ని మీరు గుర్తించాలని కోరుతున్నాను. దాదాపు 5వేల పైచిలుకు కుటుంబాలకు పునరావాసం కల్పించామని చెప్పారు. పునరావాసం కోసం 2 లక్షల రూపాయలు ప్రకటించిన తరువాత ఆ కుటుంబాలకు శాశ్వత ఉపాధి కలుగుతున్నదా అని నేను అడుగుతున్నాను. వారికి శాశ్వత పరిష్కారం చూపించకుండా, నగదు రీత్యా రూ.2లక్షలు, రూ.5లక్షలు ఇస్తే వారి సమస్య పరిష్యారం కాదు. దీని వల్ల ఉన్న దుష్పరిణామాలను మనం గమనిస్తున్నాము. ఈ సమస్యను సామాజిక పరమైన సమస్యగా భావించి మనమందరం చర్చించాము కాబట్టి, ఊరూరా ప్రవేశ పెట్టిన బెల్ట్ షాపులను కనుక రద్దు చేయకపోతే ఇవి గుడుంబాకు దారి తీసే మార్గాలున్నాయి. కాబట్టి, బెల్ట్ షాపులు రద్దు చేస్తామని మంత్రి గారు స్పష్టంగా చెప్పాల్సిన అవసరం ఉంది. మీ ప్రభుత్వం వచ్చిన తరువాత వైన్ షాపులను రాత్రి పదకొండు గంటల వరకూ పొడిగించారు. మాల్స్‌లో అమ్మకాలను పెంచారు. హైదరాబాదులో పెరుగుతున్న క్లబ్ కల్చర్, పబ్ కల్చర్ వలన చిన్న వయస్సులోనే ఈ అలవాటుకు గురవడం వలన చాలా దుష్పరిణామాలు ఏర్పడుతున్నాయి. మద్యం నియంత్రణ అన్నప్పుడు, మద్యం నియంత్రించడానికి చర్యలు తీసుకోకుండా, ఆ దిశలో అడుగులు వేయకుండా, మేము గుడుంబాను అరికట్టామని అంతటితో సరిపెట్టుకుంటే భావ్యం కాదు. ఉపాధి కల్పించేందుకు తీసుకుంటున్న చర్యలేమిటి? గిరిజనులు, ఎస్సీలు, ఏస్టీలు, ధూళ్‌పేట్‌లో ఉన్నారు. మా సభ్యులు చెప్పినట్లుగా ధూళ్‌పేటలో రూ.2లక్షలు ఇవ్వడం వలన ఆ డబ్బులుతో మరల వారు గంజాయి, గుడుంబా వంటి వ్యాపారాలు చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. గంజాయి అమ్ముతున్న 20 సంవత్సరాల పిల్లవాడికి 10 సంవత్సరాల జైలు శిక్ష పడింది. శాశ్వత పరిష్కారానికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటూ, ఉద్యోగావకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి. దాదాపు రూపాయలు 35వేల కోట్లు పైచిలుకు టర్నోవర్‌తో మీరు ఒకవైపు ప్రజా సంక్షేమాల పేరు మీద పించన్లు ఇస్తున్నారు. ఇవాళ మద్యం మీద, తాగుడు మీద పేదలు ఖర్చు పెట్టే రూ.35వేల కోట్ల ఆదాయంతో రూ.30వేల కోట్ల పైచిలుకు పేదవాళ్లు వాళ్ల ఆరోగ్యాన్ని పణంగా పెట్టి ఖర్చు పెడుతున్నారు. డబ్బు ఉన్న వారు 5స్టార్ హోటల్స్‌లో ఖర్చు పెట్టింది

రూ.2 నుండి 3వేల కోట్ల రూపాయలకు మించి లేదు. వీటిని నియంత్రించే చర్యలేమి తీసుకుంటున్నారు. హ్యాపీ అవర్స్, గోల్డెన్ అవర్స్‌ను తగ్గించే విషయంలో చర్యలేమైనా తీసుకుంటున్నారా, ప్రజలు ఆరోగ్యంగా ఉండడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా. . . .

**శ్రీ సున్నం రాజయ్య :–** అధ్యక్షా, గుడుంబా నియంత్రణ కార్యక్రమం మంచిదే. లంబాడా, కోయ ఆచార సాంప్రదాయల ప్రకారం ఏ శుభ కార్యమైనా చావైనా 5లీటర్ల మద్యం లేకుండా జరగదు. ఈ విధంగా తరతరాలుగా వస్తున్న ఆచారాలకు ఏమైనా లిమిట్స్ పెడుతున్నారా అని మంత్రి గారిని అడుగుతున్నాను. అదే విధంగా బెల్లం నియంత్రణ తీసివేయాలి. బెల్లం పండించే రైతుకు ఎకరానికి రూ.50వేలు వస్తుంది. కనుక నిజామాబాదు, మెదక్, కామారెడ్డి ప్రాంతంలోని రైతులకు భరోసా ఇవ్వాలని కోరుతున్నాను.

**శ్రీ టి. పద్మారావు :–** అధ్యక్షా, గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు సూచించిన ప్రకారం గుడుంబా వాడకానికి సంబంధించి శాశ్వత పరిష్కారాలు తప్పకుండా చేపట్టడం జరుగుతుంది. గతంలో దూళ్‌పేట ప్రజలకు పోలీసు, ఆర్మీ వంటి వాటిలో ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. రాబోయే రోజుల్లో అటువంటి అవకాశాలు ఉంటే వారికి ఉద్యోగాలు కల్పించే దిశగా ఈ ప్రభుత్వం పని చేస్తుంది. ఇది అందరి బాధ్యత. కాబట్టి, వారందరినీ పరిగణనలోకి తీసుకుని ఉద్యోగావకాశాలు కల్పించే ప్రయత్నం చేద్దాము. తెల్ల బెల్లం విక్రయానికి ఎవరైనా అడ్డు పడితే మా వద్దకు తీసుకు రండి. అటువంటి అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. తెల్ల బెల్లంపై ఎటువంటి ఆంక్షలూ ప్రభుత్వం విధించలేదు. సున్నం రాజయ్య గారు చెప్పినట్లుగా గిరిజనుల విషయంలో గుడుంబా నియంత్రణ చేసే ఆలోచన లేదు. గుడుంబాకు ఎక్కడైనా పర్మిషన్ ఇస్తారా? గుడుంబాను నియంత్రణ విషయమై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుంది.

1.50 మ.

**మిస్టర్ స్పీకర్:–** మంత్రి గారు క్లారిఫికేషన్ ఇచ్చారు కదా.

**శ్రీ జి.కిషన్ రెడ్డి:–** అధ్యక్షా, బెల్టు షాపుల్ని రద్దు చేస్తారా, లేదా అని అడిగాను. దానికి మంత్రి గారు సమాధానం చెప్పలేదు.

**మిస్టర్ స్పీకర్:–** సబ్జెక్టు గుడుంబాకు సంబంధించినది.

**శ్రీ జి.కిషన్ రెడ్డి:–** అధ్యక్షా, గుడుంబా తయారు చేసే వారికి పునరావాసం అందించే ప్యాకేజీ గురించి ఒక స్పష్టత రావాల్సిన అవసరం వుంది. కాని స్పష్టత రాలేదు. బెల్టు షాపుల విషయంలో పర్మిట్ రూల్స్ గురించి అడిగాను. బెల్టు షాపులు ఆదాయం పెంచుకోవడం కోసం రాష్ట్రమంతా ఎక్కడపడితే అక్కడ ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ఇబ్బడిముబ్బడిగా షాపుల్ని ఇస్తున్నారని అడిగిన విషయంపై మంత్రి గారు సమాధానం చెప్పలేదు. ఈ ప్రభుత్వం మద్య నిషేధ శాఖను, మద్యపాన ప్రోత్సాహక శాఖగా మార్చినందుకు భారతీయ జనతా పార్టీ తరపు నుంచి వాకౌట్ చేస్తున్నాము.

(బి.జె.పి. పార్టీ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు.)

MR.SPEAKER: The House is adjourned to meet at 10.00 A.M. on Wednesday, the 1st November, 2017.

(The House then adjourned at 1.51 P.M. to meet again at 10.00 A.M. on Wednesday, the 1st November, 2017).

* * *

“Published under Rule 347 of the Rules of Procedure and Conduct of
Business in the Telangana Legislative Assembly and Printed
at Assembly Press, Public Gardens, Hyderabad.”